జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం 20 జనవరి 2025 | సంపుటి : 17 | సంచిక : 263 | పేజీలు : 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , పుష్య మాసము , దక్షిణాయనము , హేమంత ఋతువు , సూర్యోదయం : 06:42 AM , సూర్యాస్తమయం : 06:09 PM. దిన ఆనందాది యోగము : శుభ యోగము, ఫలితము: కార్య జయము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

### హైదరాబాద్-విజయవాడ హైవేపై వాహనాల రద్దీ
- సంక్రాంతి సెలవులు ముగియడంతో తిరిగి హైదరాబాద్‌కు ప్రయాణం
- రద్దీగా మారిన హైదరాబాద్-విజయవాడ హైవే

2

### కుంభమేళాలో భారీ అగ్నిప్రమాదం
- పరుగులు పెట్టిన భక్తులు!
- అత్యంత ప్రతిష్టాత్మకంగా కొనసాగుతున్న మహా కుంభమేళా
- గంగానది తీరం వెంట టెంట్ సిటీలో ప్రమాదం

2

# బ్లాక్‌బస్టర్ పొంగల్




## 'సంక్రాంతి'తో బ్లాక్‌బస్టర్ కొట్టిన తెలంగాణ

- రూ.100 కోట్లు దాటిన కలెక్షన్స్!
- టీజీఎస్ ఆర్టీసీకి కాసుల వర్షం కురిపించిన సంక్రాంతి పండుగ
- ఈసారి రూ.112.46 కోట్ల ఆదాయం సమకూరినట్లు అంచనా వేస్తున్న ఆర్టీసీ అధికారులు
- గత ఏడాదితో పోలిస్తే సుమారు రూ.14 కోట్లు అధికం

**హైదరాబాద్**

సంక్రాంతి పండుగ ఆర్టీసీకి భారీగా ఆదాయాన్ని సమకూర్చింది. ప్రత్యేక బస్సులను నడిపించడం ద్వారా టీజీఎస్ ఆర్టీసీ రూ.112.46 కోట్ల ఆదాయం ఆర్జించినట్లు తెలుస్తోంది. గతేడాదితో పోలిస్తే ఈ సంవత్సరం ఆర్టీసీ ప్రత్యేక బస్సులను భారీగా పెంచింది. దీంతో ఆదాయం కూడా భారీగానే సమకూరింది. 2024 సంక్రాంతి పండుగ సందర్భంగా 4,962 ప్రత్యేక బస్సులను నడపగా, రూ.98.49 కోట్ల ఆదాయం వచ్చింది. ఈ ఏడాది 5,806 ప్రత్యేక బస్సులను నడిపించగా, ఈసారి రూ.112.46 కోట్ల ఆదాయం వచ్చినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. - మిగతా 2లో



## ఆ రోజు నుంచే పథకాల జాతర

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- లబ్ధిదారుల జాబితా ఎక్కడో తయారు కాదు
- గ్రామసభలోనే లబ్ధిదారుల ఎంపిక జరుగుతుంది

**ఖమ్మం:**

తెలంగాణలో జనవరి 26 నుంచి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ మొదలవుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. వ్యవసాయ యోగ్యమైన భూములకు ఎలాంటి షరతులు లేకుండా ఎకరానికి రూ.12 వేలు ఇవ్వబోతున్నట్లు ఆయన వెల్లడించారు. రాష్ట్రంలో భూమిలేని నిరుపేద వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద ఏడాదికి రూ.12 వేలు ఇవ్వనున్నట్లు భట్టి చెప్పారు. ఖమ్మం జిల్లా బనిగండ్లపాడులో పలు - మిగతా 2లో

# పెట్టుబడుల పంట

## రూ.450 కోట్లతో విశ్వనగరంలో ఐటీ పార్క్ నిర్మాణం

- క్యాపిటల్ ల్యాండ్ గ్రూప్ ప్రతినిధులతో సీఎం రేవంత్ బృందం భేటీ
- హైదరాబాద్‌లో రూ.450 కోట్ల పెట్టుబడికి ముందుకొచ్చిన క్యాపిటల్ ల్యాండ్
- సీఎం రేవంత్ రెడ్డి సింగపూర్ పర్యటనలో మరో కీలక ముందడుగు
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సింగపూర్ పర్యటన విజయవంతంగా కొనసాగుతోంది.
- హైదరాబాద్‌లో రూ. 450 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ప్రపంచ అగ్రగామి సంస్థ క్యాపిటల్ ల్యాండ్ ముందుకొచ్చింది
- 1 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో అత్యాధునిక ఐటీ పార్క్ ఏర్పాటు



**హైదరాబాద్**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సింగపూర్ పర్యటనలో భాగంగా హైదరాబాద్‌లో రూ.450 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు క్యాపిటల్ ల్యాండ్ సంస్థ ముందుకొచ్చింది. సీఎం సారథ్యం లో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం సింగపూర్‌లో మూడో రోజు పర్యటిస్తోంది. అందులో భాగంగా క్యాపిటల్ ల్యాండ్ ప్రతినిధులతో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు సహా రాష్ట్ర బృందం సమావేశమైంది. అనంతరం పెట్టుబడులకు ముందుకొచ్చినట్లు క్యాపిటల్ ల్యాండ్ ప్రకటించింది. ఈ మేరకు సంస్థ హైదరాబాద్‌లో రూ.450 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. దాంతో నగరంలో లక్ష చదరపు అడుగల విస్తీర్ణంలో ఐటీ పార్క్‌ను క్యాపిటల్ ల్యాండ్ నిర్మించనుంది. గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లు, బ్లూ-చిప్ కంపెనీల డిమాండ్‌కు అనుగుణంగా ఈ కొత్త ప్రాజెక్టును చేపట్టనుంది. - మిగతా 2లో



### తెలంగాణ ప్రజల త్యాగానికి అర్థం లేకుండా పోతుంది

- గత కేసీఆర్ పాలనలో తప్పులు జరిగాయి
- ఎవరైనా తప్పులు చేసి అధికారం దుర్వినియోగం చేసినా చర్యలు తప్పవు
- పన్ను రూపంలో ప్రజలు కడుతోన్న సొత్తును జాగ్రత్తగా ఖర్చు చేయాలి
- ప్రజల సొమ్ము దుర్వినియోగం చేస్తే ప్రభుత్వాన్ని ప్రశ్నించకుండా ఎలా ఉంటారు
- ఎమ్మెల్సీ ప్రొ. కోదండరాం

2

## నామినేటెడ్ పోస్టుల భర్తీపై ఫోకస్!

- క్షేత్రస్థాయిలోని చాలా మంది ముఖ్య నేతలు నామినేటెడ్ పదవుల కోసం ఎదురుచూపు
- కొంతమందికే అవకాశాలు దక్కగా మరికొంత మంది నేతలు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.
- నామినేటెడ్ పదవులే కాదు.. పార్టీ కార్యవర్గంలోనూ మార్పులు

2లో

### కాంగ్రెస్ పార్టీకి అది వెన్నతో పెట్టిన విద్య



- ఢిల్లీలో ఆ పార్టీ అనుసరిస్తున్న వైఖరే సజీవసాక్ష్యం
- కేటీఆర్ సెటైర్లు

2లో

### రేషన్ కార్డులు పంపిణీ నిరంతర ప్రక్రియ

## రాష్ట్రంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డులు ఇస్తాం

- పాత రేషన్ కార్డులు తొలగిస్తామని జరుగుతోన్న ప్రచారంలో ఏ మాత్రం నిజం లేదు
- దరఖాస్తు పెట్టుకున్నట్లయితే పాత రేషన్ కార్డుల్లో కొత్తవారిని కూడా చేరుస్తాం
- ప్రస్తుతం ప్రకటిస్తున్న జాబితాల్లో పేర్లు లేకపోతే టెన్షన్ పడొద్దు
- గ్రామ సభల్లో మళ్లీ అప్లై చేసుకోవచ్చని సూచన
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**హైదరాబాద్**

తెలంగాణ ప్రజలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. జనవరి 26 నుంచి రాష్ట్రంలో 3 కొత్త పథకాలు షురూ అవ్వవనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన చేశారు. అన్నదాతలకు రైతు భరోసా పథకంతో పాటు రైతు కూలీలకు ఇందిరా ఆత్మీయ భరోసా పథకంతో ఇక ఎంతోమంది ఎదురుచూ స్తోన్న కొత్త రేషన్ కార్డుల పంపిణీకి కూడా అదే రోజు శ్రీకారం చుట్టనున్నారు. ఈ మేరకు.. గ్రామాల్లో సర్వేలు చివర స్టేజ్‌కు వచ్చాయి. ఆ ప్రక్రియలో భాగంలో.. పల్లెల్లో కొత్త రేషన్ కార్డులు పొందినవారి జాబితాలు పొందుపరుస్తున్నారు. అయితే.. ఈ లిస్టుల్లో పేర్లు లేకపోవటంతో.. చాలామంది ఆందోళన చెందుతున్నారు. ఇన్నాళ్లు ఎదురుచూసినా తమకు కొత్త రేషన్ కార్డులు రావేమో అని.. హైరానా పడుతున్నారు. ఈ సందర్భంగా.. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గుడ్ న్యూస్ చెప్పారు. రాష్ట్రంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డులు ఇస్తామని మంత్రి - మిగతా 2లో

## తెలంగాణ ప్రజల త్యాగానికి అర్థం లేకుండా పోతుంది

**సూర్యాపేట :** గత కేసీఆర్ పాలనలో తప్పులు జరిగాయని ఎమ్మెల్సీ ప్రొ. కోదండరాం విమర్శించారు. ఎవరూ ప్రశ్నించొద్దంటే కుదరని ఆయన స్పష్టం చేశారు. ఎవరైనా తప్పులు చేసి అధికారం దుర్వినియోగం చేసినా చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఆదివారం సూర్యాపేటలో ప్రొ. కోదండరాం మాట్లాడుతూ.. పన్ను రూపంలో ప్రజలు కడుతోన్న సొత్తును జాగ్రత్తగా ఖర్చు చేయాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు. ప్రజల సొమ్ము దుర్వినియోగం చేస్తే ప్రభుత్వాన్ని ప్రశ్నించకుండా ఎలా ఉంటారన్నారు. ప్రజలకు సంక్షేమం కావాలంటే ఆంక్షలు, పాలకులు అనుభవించాలంటే నిబంధనలు ఉండొద్దన్నట్లుగా ప్రస్తుత రాజకీయాలు నడుస్తున్నాయని ఎమ్మెల్సీ, ప్రొ. కోదండరామ్ ఆవేదన వ్యక్తం చేశారు. అడ్డగోలు సంపాదనలకు రాజ్యాంగం అడ్డొస్తుందని పాలకులు భావిస్తున్నారని.. అందుకే వాటిని మార్చాలని వారు అనుకోంటున్నారని ఆయన విమర్శించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం లేకుంటే ప్రజలకు జరిగే ఆ కాస్త న్యాయం కూడా జరిగేలా లేదని అభిప్రాయపడ్డారు. అంతేకాదు.. ప్రత్యేక తెలంగాణ కోసం.. ఆ రాష్ట్ర ప్రజల చేసిన త్యాగానికి సైతం అర్థం లేకుండా పోతుందని ఆయన ఆవేదన చెందారు. అమరుల త్యాగ ఫలం ఫలించాలంటే ప్రజలు ఆశించిన సంక్షేమం అందాల్సి ఉందన్నారు. తెలంగాణా అమర వీరుల ఆకాంక్షల మేరకే పాలన జరగాలని ఎమ్మెల్సీ ప్రొ. కోదండరాం పేర్కొన్నారు. 2014లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు అయింది. అదే సమయంలో జరిగిన ఎన్నికల్లో తెలంగాణ ఓటరు నాటి టీఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టాడు. ఇక 2019 ఎన్నికల్లో సైతం అదే పార్టీకి మరో సారి ఓటరు ఛాన్స్ ఇచ్చాడు. ఈ పదేళ్లలో కేసీఆర్ ప్రభుత్వంలో చోటు చేసుకున్న పరిణామాలు. అలాగే ఆయన పాలన, ఆయన కేబినెట్‌లోని మంత్రుల వ్యవహార శైలి, టీఆర్ఎస్ పార్టీ కాస్తా.. బీఆర్ఎస్ పార్టీగా రూపాంతరం చెందడడం.. ఆ క్రమంలో దేశంలో తృతీయ ఫ్రంట్ కోసం కేసీఆర్ చక్రం తిప్పేందుకు అడుగు వేయడం.. ఇక కేసీఆర్ పాలనలో ప్రజా రవాణా కోసం కేటాయించిన ఆర్టీసీ బస్సులకు తీవ్రంగా కోత పెట్టడం.. వాటిని కార్గో సేవలకు ఉపయోగించడం.. దీంతో హైదరాబాద్ మహా నగరంలోని పలు ప్రాంతాల్లో రాత్రి 9.30 గంటలు అనంతరం సిటీ బస్సులు సైతం లేకపోవడం.. అలాగే నాటి పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డిని అరెస్ట్ చేయడం.. కేసీఆర్ పాలనపై గళమెత్తిన వైఎస్ఆర్ టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలను అరెస్ట్ చేయడం.. ఇక ప్రజల్లో సైతం బీఆర్ఎస్ పార్టీపై తీవ్ర ప్రజా వ్యతిరేకత వ్యక్తమైనా.. దీనిని గత పాలకులు ఏ మాత్రం పట్టించుకోక పోవడం..అలాగే కోట్లాది రూపాయిల ప్రజాధనాన్ని వెచ్చించి.. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించడం.. పిల్లర్లలో పగుళ్లు ఏర్పడడం.. హైదరాబాద్ నడి బొడ్డున శుభ్రంగా ఉన్న సచివాలయాన్ని కూలగొట్టి.. కొత్తది నిర్మించడం తదితర అంశాలను కారు పార్టీ అధినేత కేసీఆర్‌ను పుట్టి ముంచేందుకు దోహదం చేశాయని ఇప్పటికే రాజకీయ విశ్లేషకులు తమదైన శైలిలో విశ్లేషించారు.

## హైదరాబాద్-విజయవాడ హైవేపై వాహనాల రద్దీ



హైదరాబాద్–విజయవాడ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ కొనసాగుతోంది. హైవేపై వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. సంక్రాంతి సెలవులు ముగియడంతో నగరవాసులు తిరుగుపయనమయ్యారు. స్వగ్రామాల నుంచి హైదరాబాద్‌కు ప్రజలు తిరిగి వస్తున్నారు. చౌటుప్పల్ పంతంగి టోల్‌ప్లాజా వద్ద వాహనాల రద్దీ పెరిగింది. చిట్యాల, పెద్దకాపర్తి, చౌటుప్పల్ కూడళ్లు, తూప్రాన్‌పేట, ఆందోల్ మైసమ్మ ఆలయం వద్ద వాహనాల రద్దీగా ఉంది. అబ్దుల్లాపూర్‌మెట్, పెద్ద అంబర్‌పేట ఓఆర్ఆర్ కూడలిలో వాహనాల రద్దీ కొనసాగుతోంది. దీంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు.

## కాంగ్రెస్ పార్టీకి అది వెన్నతో పెట్టిన విద్య

కాంగ్రెస్ ద్వంద్వ ప్రమాణాలకు ఢిల్లీలో ఆ పార్టీ అనుసరిస్తున్న వైఖరే సజీవసాక్ష్యమని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అవసరం ఉన్నప్పుడు ఒకలా, అవసరం తీరిపోయాక మరోలా వ్యవహరించడం కాంగ్రెస్ పార్టీకి వెన్నతో పెట్టిన విద్య అని విమర్శించారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆప్ అధినేత అర్వింద్ కేజ్రీవాల్ పట్ల ప్రదర్శిస్తున్న వైఖరికి, పార్లమెంటు ఎన్నికల సమయంలో ఇండియా కూటమిలో ఉన్న అదే కేజ్రీవాల్ పట్ల కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న వైఖరిని పరిశీలిస్తే అది తెలుస్తుందని తెలిపారు. నిన్నటిదాకా సత్యసంధుడు, వివేకవంతుడు, నీతిమంతుడిగా కనిపించిన కేజ్రీవాల్‌లో ఉన్నపళంగా నేడు అవినీతిపరుడిగా, చెత్తనాయకుడిగా కనిపిస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. రాజకీయాల్లో ద్వంద్వ ప్రమాణాలు పాటించే విషయంలో కాంగ్రెస్ పార్టీ ఒక పాఠ్యపుస్తకమని ఆయన ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ తమకు ఇచ్చిన హామీలు అమలు కోసం ఏడాది కాలంగా తెలంగాణలోని విద్యార్థులు, రైతులు, వృద్ధులు, మహిళలు ఏడాదికాలంగా నిరీక్షిస్తున్నారని తెలిపారు. ఇప్పుడు ఢిల్లీలో కూడా కాంగ్రెస్ పార్టీ అవే తరహాలో హామీలను ప్రజలకు ఇస్తుందని మండిపడ్డారు. ఢిల్లీ ఓటర్లను మోసం చేయడానికి ముందు తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలతో మాట్లాడి, వారి అనుభవాలను తెలుసుకోవాలని సూచించారు.

# పెట్టుబడుల పంట

-మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్‌లోని ప్రముఖ బిజినెస్ పార్కులైన ఇంటర్నేషనల్ టెక్ పార్క్ హైదరాబాద్, ఎవ్యాన్స్ హైదరాబాద్, సైబర్ పెరల్ వంటివి క్యాపిటల్ ల్యాండ్ నిర్మించినవే.

వ్యాపార వృద్ధిలో హైదరాబాద్ దూసుకెళ్తోంది

హైదరాబాద్‌లో ఈ ఏడాది అందుబాటులోకి తెచ్చే విధంగా 25 మెగా వాట్ల డేటా సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు ఇప్పటికే క్యాపిటల్ ల్యాండ్ ప్రకటించింది. ఇంటర్నేషనల్ టెక్ పార్క్ హైదరాబాద్ రెండో దశ నిర్మాణాన్ని ఈ ఏడాది ప్రారంభించి 2028కి పూర్తి చేసేలా ప్రణాళిక చేస్తోంది. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ ప్రగతి శీల విధానాలతో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వ్యాపార వృద్ధిలో హైదరాబాద్ దూసుకెళ్తోందని క్యాపిటల్ ల్యాండ్ ప్రతినిధులు తెలిపారు. బిజినెస్ హబ్‌గా హైదరాబాద్ స్థానాన్ని మరింత బలోపేతం చేయడంలో ఈ నిర్ణయం ఒక మైలురాయి కానుందని వివరించారు.

తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడుల ద్వారా తెలంగాణ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అడుగులు వేస్తోంది. మంచి ఫలితాలు రాబడుతోంది. మూడు రోజుల పర్యటనలో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి బృందం సింగపూర్ పారిశ్రామికవేత్తలతో సమావేశాలు, ఒప్పందాలు కుదుర్చుకుంటున్నారు. క్యాపిటల్ ల్యాండ్ ప్రధాన కార్యాలయం సింగపూర్‌లో ఉంది. ప్రపంచంలో ప్రముఖ రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీల్లో ఇది కూడా ఒకటి. వివిధ వ్యాపారాలు సైతం చేస్తోంది. రిటైల్ ఆఫీస్, లాజిస్టిక్స్, డేటా సెంటర్ల ద్వారా కార్యకలాపాలను విస్తరిస్తోంది. ఈ కంపెనీలో హైదరాబాద్‌లో మూడు రకాల వ్యాపారాలు చేస్తోంది.

కాగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సింగపూర్ తొలిరోజు పర్యటనలోనే కీలక ఒప్పందం జరిగింది. సింగపూర్ ఐటీఈ ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్‌తో తెలంగాణలో ఎంగ్ ఇండియా యూనివర్సిటీ ఒప్పందం చేసుకుంది. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో ఈ ఒప్పందం జరిగింది. ఐటీఈ పాఠ్యాంశాలను స్కిల్ వర్శిటీ ఉపయోగించుకోనుంది. ఈ మేరకు స్కిల్ యూనివర్సిటీ వీసీ, ఐటీఈ డిప్యూటీ డైరెక్టర్ మధ్య ఒప్పందం కుదిరింది.

సింగపూర్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఐటీఈ) క్యాంపస్‌ను సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు సందర్శించారు. అక్కడ నిర్వహిస్తున్న స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులు, అధునాతన సదుపాయాలను పరిశీలించారు. అక్కడ శిక్షణను అందిస్తున్న దాదాపు 20 రంగాలకు చెందిన నిపుణులు, కాలేజీ సిబ్బందిని కలిసి మాట్లాడారు. అనంతరం ఐటీఈ ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి బృందం చర్చలు జరిపింది. హైదరాబాదులోని ఫోర్త్ సిటీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసి యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. వివిధ రంగాల్లో యువతకు ఉపాధి కల్పించేందుకు మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా వివిధ కోర్సులు నిర్వహిస్తున్న తీరును ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వివరించారు.

నైపుణ్యాల అభివృద్ధి (స్కిల్ డెవెలప్మెంట్) శిక్షణలో భాగస్వామ్యం కోసం పరస్పర సహకారం అందించాలని కోరారు. దీనిపై ఐటీఈ ప్రతినిధి బృందం సానుకూలంగా స్పందించింది. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీతో కలిసి పని చేసేందుకు సంసిద్ధతను వ్యక్తం చేసింది. చర్చల అనంతరం నైపుణ్యాల అభివృద్ధిలో కలిసి పని చేసేందుకు ఐటీఈ, స్కిల్ యూనివర్సిటీ పరస్పర అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ ఒప్పందంపై యూనివర్సిటీ వీసీ సుబ్బారావు, సింగపూర్ ఐటీఈ ప్రతినిధి బృందం తరఫున అకడిమిక్ అండ్ అడ్మిన్ సర్వీసెస్ డిప్యూటీ డైరెక్టర్ పర్వేందర్ సింగ్, ఐటీ ఎడ్యుకేషన్ సర్వీసెస్ డిప్యూటీ డైరెక్టర్ ఫాబియన్ చియాంగ్ సంతకాలు చేశారు. త్వరలోనే ఐటీఈ ప్రతినిధి బృందం హైదరాబాద్‌ను సందర్శించనుంది.

# బ్లాక్‌బస్టర్ పొంగల్

-మొదటిపేజీ తరువాయి

గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది అదనంగా మరో 844 ప్రత్యేక బస్సులను నడిపించారు. దాంతో ఈ ఏడాది సంక్రాంతికి రూ.14 కోట్లు అదనంగా వచ్చినట్లు ఆర్టీసీ అధికారులు లెక్కలు వేస్తున్నారు.

గత ఏడాది సంక్రాంతి 15వ తేదీన రాగా, 10, 11, 12, 13, 14వ తేదీల్లో రద్దీ ఎక్కువగా ఉంది. ఈ ఏడాది పండుగ 14న రాగా 9, 10, 11, 12, 13 తేదీల్లో రద్దీ ఎక్కువగా ఉందని ఆర్టీసీ అధికారులు పేర్కొన్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది ప్రయాణికుల సంఖ్య కూడా భారీగానే పెరిగినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. సుమారు ఆరు లక్షల వరకు సంక్రాంతి పండుగ సందర్భంగా సొంతూళ్లకు వెళ్లినట్లు తెలుస్తుంది. సొంతూళ్లకు వెళ్లి తిరిగి వచ్చే ప్రయాణికుల సౌకర్యార్థం ఆర్టీసీ ఈ నెల 19, 20 తేదీల్లో ప్రత్యేక బస్సులను నడిపిస్తుంది. ఈ నెల 17, 18వ తేదీల్లో బస్సులు నడిపించినప్పటికీ అనుకున్నంత మంది ప్రయాణించలేదని అధికారులు భావిస్తున్నారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణకు టీజీఎస్ ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. కానీ తెలంగాణ కంటే ఏపీఎస్ ఆర్టీసీ ఎక్కువ బస్సులను కేటాయించడంతో అక్కడి ప్రజలు ఏపీఎస్ ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణిస్తున్నట్లు సమాచారం.

**ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు**

సంక్రాంతి పండుగ సందర్భంగా సొంతూళ్లకు వెళ్లే వారి కోసం టీజీఎస్ ఆర్టీసీ యాజమాన్యం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ప్రయాణికులకు సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చేందుకు 5,806 ప్రత్యేక బస్సులను నడిపించింది. మహాలక్ష్మి పథకంలో భాగంగా సంక్రాంతికి నడిపే పల్లె వెలుగు, ఎక్స్?ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్?ప్రెస్ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యం కల్పించింది. పండుగ సందర్భంగా నడిపించే ప్రత్యేక బస్సులకు 50 శాతం అదనపు ఛార్జీలను వసూలు చేశారు. జనవరి 7వ తేదీ నుంచి 14వ తేదీ వరకు ప్రత్యేక బస్సులను నడిపించారు. అయితే రద్దీ మాత్రం ఈ నెల 9వ తేదీ నుంచే ప్రారంభం అయినట్లు అధికారులు తెలిపారు. 9, 10, 11, 12, 13 తేదీల్లో రద్దీ ఎక్కువగా ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.

# కుంభమేళాలో భారీ అగ్నిప్రమాదం



ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక అయిన మహా కుంభమేళాలో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగరాజ్ లో గంగానది తీరం వెంట ఏర్పాటు చేసిన టెంట్ సిటీలో ఈ ఘటన జరిగింది. గుడారాల్లో వంట కోసం తెచ్చుకున్న గ్యాస్ సిలిండర్లు పేలడంతోనే ఈ అగ్ని ప్రమాదం జరిగినట్టు గుర్తించారు.

సమీపంలోని గుడారాలకు ఈ మంటలు వ్యాపించాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే గుడారాల వద్దకు చేరుకుని మంటలను ఆర్పివేశారు.

ప్రయాగ్‌రాజ్‌లోని మహాకుంభమేళాలో సెక్టార్ 5లో మంటలు చెలరేగాయి. వారణాసిలోని వివేకానంద సేవా సమితి టెంట్‌లో భోజనం వండుతుండగా మంటలు చెలరేగినట్లు సమాచారం. ఇది అధికారికంగా ధృవీకరించలేదు. గ్యాస్ సిలిండర్లలో పేలుళ్లు సంభవించడంతో టెంట్లను మంటలు చుట్టుముట్టి పెద్ద ఎత్తున నల్లటి పొగ ఎగసిపడుతోంది. 20 నుంచి 25 టెంట్లు కాలి బూడిదైనట్లు తెలుస్తోంది. మంటలను అదుపు చేసేందుకు ఆరు అగ్నిమాపక యంత్రాలు రంగంలోకి దిగాయి. అయినా మంటలు అన్ని వైపులా విస్తరిస్తున్నందున పోలీసులు, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు పరిసర ప్రాంతాలను ఖాళీ చేయిస్తున్నారు. మహాకుంభమేళా పరిధిలోకి వచ్చే శాస్త్రి బ్రిడ్జి, రైల్వే బ్రిడ్జి మధ్య ప్రాంతంలో మంటలు చెలరేగాయని అనధికారిక సమాచారం. సెక్టార్ 5లో చెలరేగిన మంటలు క్రమంగా సెక్టార్ 19, 20కి కూడా వ్యాపించాయి. బలమైన గాలి కారణంగా మంటలు వేగంగా వ్యాపిస్తున్నాయి. సమీపంలోని టెంట్‌లను కూడా చుట్టుముట్టడంతో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. అగ్నిప్రమాదం తర్వాత జాతర ప్రాంతమంతా గందరగోళ పరిస్థితి నెలకొంది. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరిగినట్లు ఇంకా సమాచారం అందలేదు. ప్రస్తుతం మంటలు అదుపులోకి వచ్చాయని, భక్తులు ఆందోళన చెందాల్సిన పనిలేదని అధికార యంత్రాంగం ప్రకటించింది. పుకార్లను పట్టించుకోవద్దని భక్తులను విజ్ఞప్తి చేసింది. ప్రమాదం తీవ్రత, వాటిల్లిన నష్టంపై సమాచారం వెల్లడించలేదు.

**అగ్ని ప్రమాదం ఎలా సంభవించిందంటే..**

భక్తులు బస చేసేందుకు జాతర ప్రాంతంలో గుడారాల ఏర్పాట్లు చేశారు. టెంట్‌లో బస, భోజనానికి సంబంధించిన పూర్తి ఏర్పాట్లు ఉంటాయి. ఇక్కడ ఏదొక టెంట్‌లో ఉంచిన సిలిండర్ పేలడంతో మంటలు చెలరేగినట్లు భావిస్తున్నారు. గుడారాలు ఒక వరుసలో ఏర్పాటు చేయడంతో ప్రమాదం తర్వాత మంటలు ఒకదాని తర్వాత మరొకదానిని చుట్టుముట్టాయి.

**పరుగులు తీసిన భక్తులు**

అత్యంత ప్రతిష్ఠాత్మకంగా జరుగుతున్న మహా కుంభమేళాలోని టెంట్ సిటీ 19వ సెక్టార్ లో ఆదివారం సాయంత్రం 4.30 గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగింది. రెండు గ్యాస్ సిలిండర్లు పేలడం, ఒక్కసారిగా మంటలు, నల్లటి పొగ కమ్ముకోవడంతో భక్తులు భయంతో పరుగులు పెట్టారు. సుమారు 15 నుంచి 18 గుడారాలు పూర్తిగా దగ్ధమైనట్టు భావిస్తున్నారు.

**భక్తులను తరలించిన పోలీసులు**

పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని రక్షణ చర్యలు చేపట్టారు. ఆ చుట్టుపక్కల గుడారాల నుంచి భక్తులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. తొలుత గీతాప్రెస్ కు చెందిన టెంట్లలో మంటలు చెలరేగాయని... ప్రాణనష్టం జరిగినట్లు సమాచారమేదీ లేదని మహా కుంభమేళా డీఐజీ వైభవ్ కృష్ణ తెలిపారు. అగ్ని ప్రమాదానికి పూర్తి కారణాలు, నష్టం వివరాలను తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నట్టు వెల్లడించారు.

## నామినేటెడ్ పోస్టుల భర్తీపై ఫోకస్!

తెలంగాణలో కాంగ్రెస్ పాలన ఏడాది పూర్తి చేసుకుంది. అయితే క్షేత్రస్థాయిలోని చాలా మంది ముఖ్య నేతలు నామినేటెడ్ పదవుల కోసం ఎదురుచూస్తున్నారు. కొంతమందికే అవకాశాలు దక్కగా మరికొంత మంది నేతలు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. వీలైనంత త్వరగా భర్తీ చేయాలని కోరుతున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ ఏర్పడి ఏడాది పూర్తైపోయింది. ఓవైపు సంక్షేమ పథకాలను పట్టాలెక్కించే పనిలో ఉంటూనే.. మరోవైపు రాజకీయంగానూ బలపడే అవకాశాలపై ఫోకస్ పెడుతూ వస్తోంది. బీఆర్ఎస్ నుంచి పది మంది ఎమ్మెల్యేలను కూడా చేర్చుకుంది. కట్ చేస్తే.. త్వరలోనే స్థానిక ఎన్నికల నగారా మోగనుంది. ఈ ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో పాగా వేసి గ్రౌండ్ లో మరింత బలపడాలని భావిస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పట్నుంచి? పార్టీలోని చాలా మంది నేతలు పదవులపై ఆశలు పెంచుకున్నారు. రేపు మాపు అంటూ భర్తీ ప్రకటనలు వస్తున్నప్పటికీ? ముహుర్తం మాత్రం ఖరారు కావటం లేదు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత? కొన్ని పదవులను భర్తీ చేశారు. అయితే ఇంకా చాలా కార్పొరేషన్లతో పాటు జిల్లా, నియోజకవర్గస్థాయిలో నామినేటెడ్ పదవులు ఉన్నాయి. అయితే పార్టీ కోసం పని చేసిన నేతలను గుర్తించి? పదవులను ఇవ్వాలని నేతలు కోరుతున్నారు. ఇదే విషయాన్ని పదే పదే అధినాయకత్వం దృష్టికి కూడా తీసుకెళ్తున్నారు. ఎవరికి వారుగా ప్రయత్నాలు చేస్తున్నారు.గతేడాది చివరల్లోనే పీసీసీ అధ్యక్షుడిగావ మహేశ్ కుమార్ గౌడ్ ను నియమించారు. ఆయన జిల్లాల్లో పర్యటనలు చేస్తున్నారు. పార్టీ బలోపేతం కోసం కీలక నిర్ణయాలు ఉంటాయని చెబుతున్నారు. అయితే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయం కోసం ప్రతి ఒక్కరూ పని చేయాలని పదే పదే స్పష్టం చేస్తున్నారు. కొత్త, పాత అనే తేడా లేకుండా? అందరూ కలిసి పని చేయాలని దిశానిర్దేశం చేస్తున్నారు. పని చేసిన వారికే గుర్తింపు ఉంటుందని చెప్పుకొస్తున్నారు.నామినేటెడ్ పదవులే కాదు? పార్టీ కార్యవర్గంలోనూ మార్పులు చేయనున్నారు. పార్టీని పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేసి? కొత్త నియామకాలను చేపట్టాలని టీపీసీసీ భావిస్తోంది. అయితే నామినేటెడ్ పదవులతో పాటే కార్యవర్గంలో కూడా మార్పులు చేసే విషయంపై అధినాయకత్వం ఆలోచిస్తున్నట్లు తెలిస్తోంది.

## నిరంతరంగా రేషన్ కార్డులు పంపిణీ

-మొదటిపేజీ తరువాయి

ఉత్తమ్ కుమార్ రెడ్డి శనివారం స్పష్టత ఇచ్చారు. పాత రేషన్ కార్డులు తొలగిస్తామని జరుగుతోన్న ప్రచారంలో ఏ మాత్రం నిజం లేదన్నారు. పాత రేషన్ కార్డులు అలాగే ఉంటాయని క్లియర్ కట్‌గా చెప్పేశారు. దరఖాస్తు పెట్టుకున్నట్లయితే పాత రేషన్ కార్డుల్లో కొత్తవారిని కూడా చేరుస్తామని కూడా వివరణ ఇచ్చారు. ఇటవల చేసిన క్యాస్ట్ సెన్సస్ రిపోర్ట్ ఆధారంగానే రేషన్ కార్డుల ప్రక్రియ ఉంటుందని క్లారిటీ ఇచ్చారు. అయితే.. ప్రస్తుతం ప్రకటిస్తున్న జాబితాల్లో పేర్లు లేకపోతే టెన్షన్ పడొద్దని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. గ్రామ సభల్లో మళ్లీ అప్లై చేసుకోవచ్చని సూచించారు. అంతేకాకుండా రేషన్ కార్డులు పంపిణీ అనేది నిరంతరంగా కొనసాగుతుందని చెప్పారు. మంత్రి ప్రకటనతో.. ప్రస్తుతం జాబితాల్లో పేర్లు లేనివారికి ఊరట లభించింది. కాగా రేషన్ కార్డు అర్హత ఉండి కూడా రాకుంటే.. సంబంధిత అధికారికి, స్థానిక ఎమ్మెల్యే, ఎంపీలకు విజ్ఞాపన పత్రాలు ఇవ్వొచ్చు.

## ఆ రోజు నుంచే ప్రభుత్వ పథకాల జాతర

-మొదటిపేజీ తరువాయి

అభివృద్ధి కార్యక్రమాలకు ఉప ముఖ్యమంత్రి శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. గ్రామంలో రూ.1.56 కోట్లతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అలాగే అగ్రికల్చర్ కోఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్మించిన గోదాములను డిప్యూటీ సీఎం ప్రారంభించారు. పలు సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవా నికి వచ్చిన డిప్యూటీ సీఎం భట్టికి ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పూలు చల్లుతూ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ..”తెలంగాణ రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి కుటుంబానికీ ప్రజా ప్రభుత్వం రేషన్ కార్డు ఇస్తుంది. ఈనెల 26 నుంచి మొదలుకానున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను గ్రామసభల్లో నిష్పక్షపాతంగా, పారదర్శకంగా ఎంపిక చేస్తారు. లబ్ధిదారుల జాబితా ఎక్కడో తయారు కాదు. ఇందులో అపోహలు, అనుమానాలు పెట్టుకోకండి. గ్రామసభలోనే లబ్ధిదారుల ఎంపిక జరుగుతుంది. ప్రజా పాలనలో ప్రజలందరి సమక్షంలోనే నిర్ణయాలు తీసుకుంటాం. గ్రామ సభలు నిర్వహించి సంక్షేమ పథకాల లబ్ధిదారులను ఎంపిక చేసి జాబితాను తయారు చేస్తారు. ఎర్రుపాలెంలో 50 పడకల ఆస్పత్రి ఏర్పాటు చేస్తాం. అలాగే చెరువులు, అడవులను రక్షించుకుంటూ ఎకో టూరిజాన్ని అభివృద్ధి చేస్తాం. టూరిజం అభివృద్ధితో ఎర్రుపాలెం మండల ప్రజల ఆదాయ వనరులు, జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ప్రజా ప్రభుత్వం ప్రణాళికబద్ధంగా ముందుకెళ్తోంది. ఎకో టూరిజం అభివృద్ధిలో భాగంగా జమలాపురం వేంకటేశ్వరస్వామి ఆలయ సమీపంలో అర్బన్ పార్క్ డెవలప్మెంట్ కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి పనులు మొదలుపెట్టాం. త్వరలోనే ఇనీధ్రంపేట చెరువులను ఆహ్లాదకరమైన పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేస్తాం. ఈ ప్రాంతాల విశిష్టతను అంతర్జాలంలో పొందుపరిచి వీకెండ్‌లో అత్యధిక సంఖ్యలో పర్యాటకులు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నాం. బనిగండ్లపాడులో శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలను పునర్నిర్మించి పూర్వ వైభవం తీసుకువస్తాం. బనిగండ్లపాడుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జూనియర్ కాలేజీ తీసుకువచ్చి మాజీ మంత్రివర్యులు శీలం సిద్ధారెడ్డి గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తెచ్చారు.

# ప్రజా సేవే ఆయన లక్ష్యం దివ్య శ్రీ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు



**నార్నూర్ జనవరి 19(ప్రజా జ్యోతి) :** ధారవత్ ప్రవీణ్ నాయక్ తన కుతూరు పేరుతో దివ్య శ్రీ ఫౌండేషన్ ఏర్పాటు చేశారు ఎనిమిది సంవత్సరాల దివ్య శ్రీ ఫౌండేషన్ సామాజిక సేవలో గిరిజన ప్రాంతాల్లో కొనసాగిస్తోంది ఏజెన్సీ ప్రాంతాలైన జైనూర్ సిర్పూర్ (యు)లింగాపూర్ కెరామెరి నార్నూర్ గాదిగూడ రెబ్బెన వాంకడి మండలాల్లో పేదలకు దుస్తులతో పాటు తాగునీటి ఎద్దడి ఉన్న గ్రామాలలో ఇప్పటివరకు 23 నూతన త్రాగు నీటి బోర్లు వెల్స్ వేసి త్రాగు నీటిని అందించారు లక్షలాది రూపాయలు వెచ్చించారు ఇవే కాకుండా గ్రామాల్లో నిరుపేదలకు దుస్తులు పంపిణీ వైద్య సేవలు సహాయం క్రీడాకారులు కిట్లు ప్రతి గ్రామాల్లో మండలంలో జిల్లాలో వాలీబాల్ కబడ్డీ క్రికెట్ క్రీడా పోటీలు రక్తదాన శిబిరాలు ఉచిత మెగా వైద్య శిబిరాలు మందిరాలకు విరాళాలు అన్నదానాలు గ్రామానికి మట్టి రోడ్డు ఆడపిల్లల పెండ్లిలకు పెండ్లి ఖర్చులకు ఆర్థికసాయం మరెన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ దివ్య శ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిలుస్తూ నిరుపేద గిరిజన నేత్రములు మన్ననలను పొందుతుంది లింగాపూర్ మండలంలోని మెతిపటార్ గ్రామంలో బంజారా గిరిజన సంస్కృతిని సాంప్రదాయబద్ధంగా హెలీ లెంగీ కార్యక్రమము నిర్వహించి బంజారా నాయకులు మన్ననలను పొందుతుంది సిర్పూర్ (యు) మండలంలో కాకరబొడ్డి గ్రామంలో కొలం గిరిజనులకు సామాజిక వివాహాలు నిర్వహిస్తూ కొలం గిరిజనుల నాయకులు మన్ననలను పొందుతుంది ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో దివ్య శ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాలు శ్రీ సరస్వతి శిశు మందిరము నిర్మించారు గత ఎనిమిది ఏళ్ళుగా దివ్య శ్రీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ధారవత్ ప్రవీణ్ నాయక్ అన్ని మండలాలలోతన కూతురుపేరైన దివ్య శ్రీ ఫౌండేషన్ ఏర్పాటు చేసి సొంత ఖర్చులతో సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు సామూహిక వివాహ కార్యక్రమంలో కొలం గిరిజనులకు అన్ని సౌకర్యాలతో పాటు భోజన వసతి కల్పించి వివాహాలు ఆడబిడ్డలకు పెళ్లిళ్లకు ఆర్థిక సహాయము అంత్యక్రియ పెద్దకర్మ కార్యక్రమాలకు చేయూత నిరుపేద విద్యార్థులు ఉన్నత చదువులు ఆర్థిక సహాయం అందిస్తూ నిరుపేద కుటుంబానికి అధర్మంగా నిలిచిన మానవత్వాన్ని చాటుకుంటున్నారు పేద మధ్యతరగతి ప్రజలకు అదుకోనెందుకు దివ్య శ్రీ ఫౌండేషన్ ఎపుడు అండగా ఉంటుంది అని అన్నారు ప్రవీణ్ నాయక్ రాజకీయ ప్రస్థానం ప్రజాసేవ అంటే ఆయనకు ప్రాణం స్వతహాగా కష్టపడే తత్వం నలుగురికి సాయం చేసే అభినవ దానకర్ణుడు నలుగురి పై నిందలు వేయకుండా సాయం చేసే ధీరత్వం నిరంతరం ప్రజాసేవకు పరితపించే వ్యక్తి ధారవత్ ప్రవీణ్ నాయక్ ఆసిఫాబాద్ నియోజవర్గ అభివృద్ధికై తన ప్రాంతం ప్రజల కష్టాలను కన్నీళ్లను తూడ్చుటకై ఉమ్మడి అదిలాబాద్ అసిపాబాద్ రాజకీయ కదనరంగంలో దూసుకెళ్తుతుండంతో నియోజకవర్గ ప్రజలు యువకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగం పొంది ఎంతో లక్సరీ లైఫ్ గడిపేవారు ఎందరో ఉంటారు కానీ దానికి భిన్నంగా ఎల్లపుడూ ప్రజాసేవకై పరితపించే వ్యక్తి ధారవత్ ప్రవీణ్ నాయక్ తన నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడం కోసం ఎపుడూ ముందుండే వ్యక్తి ప్రవీణ్ నాయక్ తాను పడిన కష్టాలు తన ఉమ్మడి అదిలాబాద్ ఆసిఫాబాద్ నియోజకవర్గ ప్రజలు పడకూడదనే ఉద్దేశంతో సేవ కార్యక్రమాలు చేస్తూ ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేస్తూ ఆసిఫాబాద్ రాజకీయ కదనరంగంలో ప్రవీణ్ నాయక్ దూసుకుపోతున్నారు

**ప్రవీణ్ నాయక్ అంటే యువతలో పెరుగుతున్న క్రేజ్**

తాను చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఎందరో యువకులు ఆకర్షితులై తన వేంట నిలుస్తున్నాయి ప్రజా సేవకుడు ప్రజల మనిషి అంటున్నారు మీలాంటి నాయకులే అధికారంలో రావాలని అంటున్నారు నియోజకవర్గంలో మండలం స్థాయి ఏ ఊరికి వెళ్ళిన యువత ఆయనకు బ్రహ్మరథం పడుతున్నారు అందరికీ అప్యాయంగా పలకరించి మనస్తత్వం నిస్వార్థంగా సేవ చేసే గుణం ఉన్న వ్యక్తి ప్రతి ఒక్కరినీ ఆపదలో ఆదుకునే దయాగుణం గల వ్యక్తి ధారవత్ ప్రవీణ్ నాయక్ అధికారం లో కావాలని కోరుకుంటున్నాను

**నిరుపేదలకు అండగా నిలుస్తున్న ప్రవీణ్ నాయక్** ..ఎందరో నిరుపేదలకు ప్రవీణ్ నాయక్ అండగా నిలుస్తూ మానవత్వాన్ని చాటుకుంటున్నారు ఉమ్మడి అదిలాబాద్ అసిపాబాద్ నియోజకవర్గంలో ఎందరో నాయకులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం వచ్చారు కాని ప్రవీణ్ నాయక్ మాత్రం ప్రజల అవసరాలను తీర్చడానికి వచ్చాడని పల్లెలో పట్నంలోని ఏ గల్లీనడిగినా చెప్తాయి ఆశావాహులు ఎంతమంది ఉన్న తాము అభివృద్ధి చెందడం కోసం పదవులు ఆశించారు ప్రవీణ్ నాయక్ మాత్రం ఎన్నడూ ఆ అవకాశాల కోసం ఎదురుచూడ లేదు ప్రజా సేవ కోసం చేయడమే తన కర్తవ్యంగా భావిస్తూ ప్రజా సేవ చేస్తున్నారు నాయకుడంటే ప్రజల్లోంచి పుడతాడు అని అనడానికి నిదర్శనం ప్రవీణ్ నాయక్ ఇప్పటివరకు ఆసిఫాబాద్ చరిత్ర లో6 ఏ నాయకుడు అలా పుట్టలేదు పదవులు వచ్చాకే సేవ చేసారు కానీ పదవి కన్న ముందు ప్రజలను పట్టించుకున్నపాపాన పోలేదు కానీ ప్రవీణ్ నాయక్ కరోనా మొదలైనప్పుడు అంటే మూడు సంవత్సరాల క్రితం ఆ మహమ్మారి విజ్నంబిస్తున్న సమయంలో కూడా తన ప్రాణాలు లెక్క చేయకుండా తన ప్రాణాలు పణంగా పెట్టి ప్రజలను అందుకున్నారు ఇది కాబోయే నాయకుడి లక్షణం నాయకుడు అంటే ఇలా ఉండాలి నియోజకవర్గంలోని ప్రజలు యువకులు కోరుకుంటూ ఇలాంటి వారినే జడ్పి చైర్మన్ జెడ్పిటిసి లో గెలిపిస్తామని అంటున్నారు

**రాజకీయ సేవలు చేయాలని ఉంది దివ్య శ్రీ ఫౌండేషన్ చైర్మన్ ధారావత్ ప్రవీణ్** ..తనకు సామాజిక సేవలతో పాటు రాజకీయాల్లోకి వచ్చి ప్రజలకు మరిన్ని సేవలు చేయాలని ఆలోచన ఉందని తెలిపారు రాబోయే రోజుల్లో రాజకీయాల్లోకి రావడానికి దివ్య శ్రీ ఫౌండేషన్ సభ్యులు కోరిక మేరకు నిర్ణయం తీసుకునే ఆలోచన ఉందని ఏపార్టీ అని ఇంకా నిర్ణయం తీసుకోలేదన్నారు ప్రజల కొరకు మేరకు నిర్ణయం తీసుకొని పార్టీలో చేరుతానని తెలిపారు

# బిఆర్ఎస్ పార్టీ టౌన్ యూత్ వైస్ ప్రెసిడెంట్ గా గోడిసెల మనోహర్ (మణి) నియామకం



**బెల్లంపల్లి, జనవరి 18(ప్రజాజ్యోతి) :** బెల్లంపల్లి టౌన్ యూత్ వైస్ ప్రెసిడెంట్ గా గోడిసెల మనోహర్ (మణి) ని నియమించి, బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య చేతుల మీదుగా పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత రాజకీయంలో ముందుకు రావాలని, ఇంకా ముందు ముందు మీకు మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. వారితోపాటు బెల్లంపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్ ,టౌన్ యూత్ అధ్యక్షులు సబ్బని అరుణ్ ,మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ అలిభాయ్ , టౌన్ యూత్ నాయకులు లడ్డు,శ్రీధర్,నవీన్,శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ పదవ వార్డు ఎన్నికలు



**- మండల ఇన్చార్జి సుంచు శంకర్ వర్మ**

**నస్పూర్, జనవరి 19 (ప్రజాజ్యోతి):** ఎమ్మార్పీఎస్ నస్పూర్ మున్సిపాలిటీ లోని 10వ వార్డ్ శనివారం రాత్రి ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని వేయడమైనది. ఈ యొక్క ఎమ్మార్పీఎస్ నస్పూర్ మండల ఇంచార్జ్ లు సుంచు శంకర్ వర్మ, గద్దల బాలయ్య, నక్క అంజయ్య, స్థానికులైనటువంటి ఇరికిల్ల పురుషోత్తం, కొప్పర్తి రాజం, కొయ్యల కొమురయ్య, పెరికిల్లా రాయలింగు, టీచర్ బచ్చల శ్రీనివాస్, లాయర్ వీరి సమక్షంలో నూతన కమిటీని వేయడమైనది. ఈ సందర్భంగా ఇంచార్జ్ సుంచు శంకర్ వర్మ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు వెయ్యి గొంతుకలు లక్షతప్పుల సనహ సమావేశం నిర్వహించడమే కాకుండా నియోజకవర్గం లోని లక్షలాదిమంది తరలిరావాలని ఏదైతే ఏబిసిడి వర్గీకరణ సాధించుకోవడం కొరకు అందరము కుటుంబానికి ఒక తప్పు అందరూ తరలిరావాలని ఇది దేశమే కనిగిరి ఎరుగని రీతిలో లక్షలాది మందితో ఫిబ్రవరి 7న జరగబోయే గొంతుకలు లక్ష డబ్బులు చలో హైదరాబాద్ హాలో మాదిగ నూతన కమిటీ కార్యవర్గ సభ్యులందరూ పాల్గొనడం జరిగింది. అధ్యక్షులు బచ్చల రమేష్, ఉపాధ్యక్షులు కొయ్యల శేఖర్, ప్రధాన కార్యదర్శి కొయ్యల జీవన్, జిలకర వెంకటి, ఇరికిల్ల శివ, సహాయ కార్యదర్శి గుడిసెల ప్రవీణ్, కుమార్ అధికార ప్రతినిధి, లవ కుమార్ కార్యవర్గ సభ్యులు, ఈదునూరి శరత్, సకల్ మాదుగుల, అడుగుల రాజ్యం, ఇరికిల్ల పురుషోత్తం, బచ్చల శ్రీనివాస్, బచ్చల రవి, రొయ్యల రాజేష్, కొయ్యల రమేష్, కప్పరం రాయమల్లు, సాగర్ మాదుగుల, సతీష్ మాదుగుల, సాగర్ కోయ్యల, అనిల్ పెరికిల్ల, రక్షిత్ ఉప్పర్తి, నితీష్ కొప్పర్తి, కిట్టు వెలగటూరు, నితీష్ జిలకర, వంశీ, బచ్చల బానయ్య, భూమయ్య బచ్చల, కిట్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు మంజూరు చేయాలి

**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి శ్రీకృష్ణదేవరాయలు**



**బెల్లంపల్లి, జనవరి 18(ప్రజాజ్యోతి) :** అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు మంజూరు చేయాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి చిలుముల శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. ఈ సందర్భంగా తాండూర్ మండలం లోని బోయపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత పాలకుల నిర్లక్ష్యం వలన కొన్ని సంవత్సరాల పాటు నిరీక్షణ తర్వాత రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ ప్రారంభమైతే దానిలో ప్రజా పాలన ద్వారా దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారిని గుర్తించి వారందరికీ నూతన రేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. మీ సేవ ద్వారా ప్రజా పాలన ద్వారా ఈ రాష్ట్రంలో సుమారు 11 లక్షల మందికి పైగా రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల వారీగా ప్రకటించిన జాబితాలో చాలామంది అర్హుల పేర్లు లేవని వారందరినీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సర్వేలతో కాలయాపన చేస్తూ ప్రజల్ని ఇబ్బందులకు గురిచేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని నిబంధనలు పెట్టి అర్హులకు అన్యాయం చేయవద్దని అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మిగతా కులాలకు సంబంధించిన అర్హులైన పేద ప్రజల పేర్లు రేషన్ కార్డుల జాబితాలో రాక పోవడంలో అంతర్యం ఏమిటని అన్నారు. కులగనన పే రిట ప్రభుత్వం పేద ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తుందని ఈ ప్రయత్నాన్ని తిప్పికొడతామని తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో లబ్ధి పొందడం కొరకు ఇందిరమ్మ ఇళ్ల సర్వే, రేషన్ కార్డుల సర్వే ప్రక్రియ చేపడుతున్నారని వీటి పై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వకపోవడం దారుణమని అన్నారు. గ్రామపం చాయతీ, మున్సిపాలిటీలలో దరఖాస్తులు ఇవ్వాలని చెప్తున్నారని ఈ దరఖాస్తులను ఏమి చేస్తారని గతంలో ఇచ్చిన దరఖాస్తులు ఏమయ్యాని ప్రశ్నించారు. ప్రభుత్వ ఉన్నత అధికారులు జిల్లా కలెక్టర్ స్పందించి ఈ జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరి పేరు రేషన్ కార్డు జాబితాలో చేర్చాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని కోరారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**మంచిర్యాల నియోజకవర్గం, జనవరి 19 (ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం మంచిర్యాల మున్సిపాలిటీని కార్పొరేషన్ గా ఏర్పాటు చేస్తూ గెజిట్ విడుదల చేసిన సందర్భంగా ఆదివారం మంచిర్యాల ఎమ్మెల్యే నివాసం వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన మంచిర్యాల శాసనసభ్యులు శ్రీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, నస్పూర్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, మంచిర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్, లక్షెటీపేట్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సామాజిక కార్యకర్తకు ఘన సన్మానం



**-చట్ల ఉమేష్ సేవలు భేష్**

**-బోథ్ టీచర్స్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో ఘన సన్మానం**

**-నిస్వార్థ సేవ నిండు మనసుకు నీరాజనాలు**

**-సమాజ సమస్యల పట్ల సామాజిక బాధ్యతతో ముందుకు**

**-సామాజిక సేవ దృక్పథం అభినందనీయం**

**-కాలనీలలో ఏ సమస్యలున్న టక్కున గుర్తుకొచ్చే పేరు ఉమేష్**

**-గత 15 ఏళ్లుగా ఆయన చేస్తున్న సామాజిక సేవ అభినందనీయం**

**-సామాజికంగా పలు రకాలుగా ఆయన సేవలు**

**-బోథ్ ప్రాంత ప్రభుత్వ ఉపాధ్యాయులు**

**బోథ్, జనవరి 19 (ప్రజా జ్యోతి) :** బోథ్ మండల కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త, చట్ల ఉమేష్ సేవలు భేష్ అంటూ ఆదివారం ఉపాధ్యాయులు ఆయన చేస్తున్న సామాజిక సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన చేస్తున్న సేవలకు గాను బోథ్ ప్రభుత్వ ఉపాధ్యాయుల వెల్ఫేర్ ఆధ్వర్యంలో స్థానిక జడ్పీహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో ఉమేష్ ని ఘనంగా సన్మానం చేశారు. అనంతరం ప్రభుత్వ ఉపాధ్యాయులు మాట్లాడుతూ స్థానిక ఎమ్ఆర్సీ భవనం ముందు ఆవరణ పూర్తిగా గుంతల మయంగా మారి బురదతో నడవడానికి ఇబ్బందిగా నిండడంతో నిత్యం కార్యాలయానికి వచ్చే ఉపాధ్యాయులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీంతో ఈ సమస్యను పలువురు ఉపాధ్యాయులు ఉమేష్ దృష్టికి తీసుకెళ్ళాడంతో వెంటనే స్పందించిన ఆయన ఎర్ర మట్టి మొరం పోయించి చదును చేయించి సమస్యను పరిష్కరించారు. అలాగే మండల కేంద్రంలోని పలు కాలనీలలో గల అనేక పరంగా సమస్యలను పరిష్కరించి పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ముఖ్యంగా యువత సామాజిక సేవల్లో ముందుడడం అభినందనియమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కుమ్మరి పోశెట్టి, ఉపాధ్యాయులు ఆర్టీవీ ప్రసాద్, అప్పాల శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణ, అమరేందర్, హన్మాండ్లు, శంకర్, గంగారాం, పడిగెల విజయకుమార్, లక్ష్మణ్, గంగయ్య, సాగర్, రమేష్,, బ్రహ్మానందం, రఘుపతి, విశ్రాంత ఉపాధ్యాయులు సురేష్ వైద్య, మురళీధర్, జి.శంకర్, గణపతి, రాజేశ్వర్ రెడ్డి, సదానందం, దివాకర్ రెడ్డి, మోహినొద్దీన్, నరేందర్, శంకర్, శివయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల సొంతింటి పథకం అమలు చేయాలి



**ఎన్నికల్లో ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి**

**బెల్లంపల్లి, జనవరి 18(ప్రజాజ్యోతి) :** సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో మంచిర్యాల నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా. తుమ్మల రాజారెడ్డి సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ )రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ..సింగరేణిలో పనిచేస్తున్న కార్మికులు సొంత ఇల్లు లేక దిగిపోయిన తరువాత అనేక ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్- సిఐటియు గా గత రెండు సంవత్సరాలుగా అనేక ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాము, కార్మికుల యొక్క ఈ ప్రధానమైన సమస్యపై ఏడోదఫా జరిగిన సింగరేణి ఎన్నికల ముందు సొంతింటి పథకం ప్రాధాన్యతను గుర్తించిన అన్ని కార్మిక సంఘాలు ప్రధాన ఏజెండాగా కార్మికులకు వాగ్దానం చేశాయి. అంతేకాకుండా అనేక పార్టీలు ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ కూడా సింగరేణి కార్మికులకు సొంత ఇంటి పథకాన్ని అమలు చేస్తామని వాగ్దానం చేసిన విషయం విధితమే. ఈ పథకాన్ని అమలు చేయడం వల్ల కార్మికునికి సొంతింటి కల నెరవేర్చడంతో పాటు పెర్క్స్ ఇన్కం టాక్స్ సమస్య కూడా కంపెనీకి ఎలాంటి భారం పడకుండా పరిష్కారం అవుతుంది. అలాగే కంపెనీకి కార్మికులకు మరియు రాష్ట్ర ప్రభుత్వానికి అనేక విధాలుగా ప్రయోజనం చేకూరుతుంది. వాటిని ఈ క్రింద తెలియజేస్తున్నాము. కావున ఈ విషయాలన్ని పరిశీలించి కార్మికునికి సొంతింటి పథకాన్ని అమలు చేయాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో దుంపల రంజిత్ కుమార్ సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎస్ సి ఈ యు శ్రీరాంపూర్ డివిజన్ అధ్యక్షుడు గూళ్ల బాలాజీ,ఆర్గనైజేషన్ సెక్రటరీ వెంగళ శ్రీనివాస్,బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ కస్తూరి చంద్రశేఖర్, వైస్ ప్రెసిడెంట్ మేడిపల్లి శ్రీను, మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ రాజేందర్ కాసిపేట ఫిట్ సెక్రెటరీ సురేష్ .ఆర్ జీవన్ బ్రాంచ్ అధ్యక్షుడు రాజమౌళి ఆర్కే సీక్ ఫిట్ సెక్రటరీ శైల శ్రీనివాస్ ఆర్కే సెవెన్ ఫిట్ సెక్రటరీ శ్రీధర్ నరేష్ లక్ష్మణ్ తిరుపతి సుధాకర్ నరహరి. రాజగోపాల్. ఆర్కే సెవెన్ ఏ ఫిట్ సెక్రటరీ సదానందం, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.



# మల్దకల్ జడ్పీ హైస్కూల్లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



గద్వాల జనవరి 19(ప్రజా జ్యోతి ప్రతినిధి):మండల కేంద్రంలోని1975 –76 లో 10వ,తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం మల్దకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు.1975 76లో చదివిన పూర్వ విద్యార్థులు సమావేశం ఏర్పాటు చేసి వారికి బోధించిన గురువులను ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా వారు గురువులు ప్రభావతి,జానకిరాములు, రామిరెడ్డి,కృష్ణారెడ్డి,సవరన్న, లక్ష్మన్నలు మాట్లాడుతూ,తమ శిష్యులు ఉన్నత స్థానంలో ఉండి,పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఏర్పాటు చేయడం పట్ల అభినందించారు.ఈ సందర్భంగా పలువురు శిష్యులు మాట్లాడి తమ అనుభవాలు తెలిపారు. అనంతరం జడ్పీ హైస్కూల్ సైన్స్ ల్యాబ్ కు రూ.1.50 లక్ష విలువచేసే సామాగ్రి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ సురేష్ పూర్వ విద్యార్థులు నాగరాజు, జనార్దన్ రెడ్డి,బుచ్చిరెడ్డి, తిమ్మప్ప సురేందర్ రాజశేఖర్, గోపాల్,కాంతారెడ్డి,గిరిజా కుమారి,సంధ్యారాణి,శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు చెందాలి:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్



**గద్వాల జనవరి 19 (ప్రజాజ్యోతి ప్రతినిధి):** జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందిస్తామని,ఇదొక నిరంతర ప్రక్రియ అని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం జారీ చేసిన ప్రకటనలో కలెక్టర్ నూతన రేషన్ కార్డులు జారీ, ఇందిరమ్మ ఇండ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాలపై ప్రజలు ఆందోళన చెందకుండా ఉండేందుకు కలెక్టర్ స్పష్టంగా తెలియజేశారు.జిల్లాలో ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఈ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని,అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పథకం అమలు జరిగే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుంది అన్నారు. ప్రస్తుత జాబితాలో పేర్లు లేని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో, మున్సిపాలిటీలు,జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిరంతరంగ ప్రజా పాలన కేంద్రాలను నిర్వహించి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతీ ఒక్కరికీ రేషన్ కార్డులు,రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అందే వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు.ప్రస్తుత జాబితాలో పేర్లు లేని వారు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకొని వారు కూడా ఈనెల 21 నుండి 24 వరకు జరిగే గ్రామసభలలో దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి పథకాలను అమలు పరచడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.

# మందకృష్ణ మాదిగపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తి ని వెంటనే అరెస్టు చేయాలి



**ఎం ఆర్ పి ఎస్ కేటి దొడ్డి మండల ఇంచార్జి గువ్వలదిన్నె జంబయ్య**

**గద్వాల జనవరి 19(ప్రజా జ్యోతి ప్రతినిధి):**ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తిని అరెస్టు చేసి,శిక్షించాలని ఎమ్మారీ ్పఎస్ కె టి దొడ్డి మండల ఇంచార్జి గువ్వలదిన్నె జంబయ్య మాదిగ కే టి దొడ్డి మండలం పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ రఘునాథం కు పిర్యాదు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఎస్సీ కుల వర్గీకరణ పోరాటం జరుగుతున్న నేపథ్యంలో హక్కులు సాధించుకునే దిశగా ఉవ్వెవ్వుత్తున ఉద్యమం కొనసాగుతున్న సమయంలో జీర్ణించుకోలేని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తి తేది18 జనవరి 2025 న పత్రిక ముఖంగా మాట్లాడుతూ, ఎస్సీ కుల వర్గీకరణ కొరకు మందకృష్ణ మాదిగ మాట్లాడితే కొట్టి చంపుతామని,మందకృష్ణ మాదిగపై కుట్రపూర్తిగానే బహిరంగ ప్రకటన చేసిన పసుల రామ్మూర్తి అరెస్టు చేసే దాకా ఉద్యమం కొనసాగిస్తామని అన్నారు.ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు గువ్వలదిన్నె అధ్యక్షులు కె మాశప్ప,సీనియర్ నాయకులు మసీదు తాయప్ప, గోపి,తదితరులు పాల్గొన్నారు.

# పత్రికలు సామాన్యుల గొంతుగా నిలవాలి

- కల్వకుర్తిఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి
- నిజాన్ని నిర్భయంగా చూపించే దినపత్రిక ప్రజా జ్యోతి
- ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి
- నైతిక విలువల పెంపుదల లో మీడియా పాత్ర కీలకం
- పొల్యూషన్ బోర్డ్ మెంబర్ ఠాగూర్ బాలాజీ సింగ్
- ప్రజాజ్యోతి దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ



**కల్వకుర్తి, జనవరి 19 (ప్రజా జ్యోతి):** పత్రికలు సామాన్యుల గొంతుగా నిలవాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.ప్రజాజ్యోతి దినపత్రిక 2025నూతన సంవత్సర క్యాలెండరును హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాసంలో ఆదివారం ప్రజా జ్యోతి కల్వకుర్తి ఆర్సి ఇంచార్జ్ నరేష్ గౌడ్ కల్వకుర్తి ప్రింట్ మీడియా పాత్రికేయుల సమక్షంలో పలువురు ప్రజా ప్రతినిధులు చే ప్రజా జ్యోతి క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగాఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో పత్రికలు చాలా కీలకమని,పత్రికల ద్వారానే ప్రజలకుసమాచారం.చేరుతుందన్నారు.సమజాభివృద్ధకి మీడియా తమ వంతు బాధ్యతా రహితంగాపనిచేయాలని సూచించారు.స్వీయనియంత్రణ ద్వారా ప్రజల్లో విశ్వసనీయతను పెంచుకోవడానికి పత్రికలు ప్రయత్నిం చాలనీ తెలిపారు.ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నిజాన్ని నిర్భయంగా చూపించే దమ్మున్న పత్రిక ప్రజా జ్యోతి నే అని అన్నారు. పాత్రికేయులు నిజాన్ని నిర్భయంగా రాసినప్పుడే పాత్రికేయ విలువలు పెరిగి ప్రజల ఆధార అభిమానాలు పొందుతారని పత్రిక రంగం బయట సమాజంలో జరుగుతున్న అవినీతిని బహిర్గతం చేయడంలో ప్రముఖ పాత్ర పోషించాలన్నారు ప్రభుత్వం అధికారుల దృష్టికి తీసుకువెళ్లడంలో ప్రజా జ్యోతి దినపత్రిక ఎల్లప్పుడూ ముందు ముందుంటుందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ మెంబర్ ఠాగూర్ బాలాజీ సింగ్ మాట్లాడుతూ నేటి సమాజంలో నైతిక విలువల పెంపుదల లో మీడియా పాత్ర కీలకమని కాలానికి అనుకూలంగా పత్రిక రంగాన్ని పెంపొందించాలి అన్నారు,పాత్రికేయులు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా వార్తలు అందించలేకపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ప్రజాస్వామ్యం వ్యవస్థలు మీడియా సంచలన సమాచారం వినోదానికి పరిమితం కాకుండా ప్రజలు ఆశిస్తున్న విజ్ఞానాన్ని ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో మాడుగుల మాజీ జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి, గౌడ సంఘం జనరల్ సెక్రెటరీ నిరంజన్ గౌడ్, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తలసాని కృష్ణారెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ శ్యామ్, కౌన్సిలర్లు చిగుళ్లపల్లి విజయలక్ష్మి, నీరు కంటి మంజుల రాఘవేందర్ గౌడ్, పాతలావత్ ఉమా, హనుమనాయక్, బిజెపి జిల్లా



నాయకులు రాంభూపాల్ రెడ్డి, బీజేవైఎం జిల్లా కార్యదర్శి ధనోజు నరేష్ చారి, పాత్రికేయ మిత్రులుశేఖర్, బాల జంగయ్య,ఉన్నారు.





# మైనర్ డ్రైవింగ్ చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు





**ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి**

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జనవరి 19 (ప్రజా జ్యోతి):** రోడ్డు భద్రత మసోత్సవాల సందర్భంగా ఆదివారం నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. వాహనదారులు హెల్మెట్ వినియోగించుకున్న, మైనర్ డ్రైవింగ్ చేసిన, నెంబర్ ప్లేట్ లేకున్నా, వాహనాలకు సరైన పత్రాలు లేని 18 వాహనాలు సీజ్ చేయడం జరిగింది అని ఎస్సై తెలిపారు. వాహనదారులు రోడ్డు ప్రమాదాలు నివారించడానికి

1)ప్రతీ వాహనదారులు విధిగా డ్రైవింగ్ లైసెన్స్, ఆర్ సి, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలి.. 2)నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడుపరాదు.. 3) మైనర్ లకు వాహనాలు ఇవ్వరాదు ఇచ్చినచో రైడర్ మరియు ఓనర్ మీద కేసులు నమోదుచేస్తాం... 4) రాంగ్ రూట్ లో డ్రైవింగ్, స్పీడ్ డ్రైవింగ్, ట్రిపుల్ డ్రైవింగ్ చేసినచో కేసులు తప్పవు 5) వాహనాలపై ఉన్న పాత పెండింగ్ చలాన్స్ లు విధిగా క్లియర్ చేసుకోగలరు లేనిచో వాహనాలు సీజ్ చేయబడుతాయని తెలిపారు.

6) ఆటోలలో పరిమితికి మించి ప్యాసింజర్స్ ని ఎక్కించినచో కేసులు నమోదుచేసి ఆటో సీజ్ చేయడం జరుగుతుందని చెప్పారు.

7) మద్యపానం సేవించి వాహనాలను నడపరాదని, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని పై సూచనలు తప్పకుండా పాటించాలని ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు. ఇట్టి వాహనాల తనిఖీలలో హెడ్ కానిస్టేబుల్ తిరుపతయ్య, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న ఉమామహేశ్వర బ్రహ్మోత్సవాలు



**శివనామ స్మరణతో మారు మ్రోగిన ఉమామహేశ్వర క్షేత్ర ప్రాంగణం**

**స్వామి వారి శేష వాహన పల్లకిలో పాల్గొన్న చైర్మన్ బీరం మాధవరెడ్డి, ఏ జలంధర్ రెడ్డి దంపతులు**

**ఐదో రోజు కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు**

**నాగర్ కర్నూల్ జనవరి 19 (ప్రజా జ్యోతి ప్రతినిధి) :** నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండల రంగాపూర్ గ్రామ సమీపంలో శ్రీశైలం ఉత్తర ద్వారకంగా బాసిల్లుతున్న ఉమామహేశ్వర క్షేత్రం బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం చైర్మన్ మాధవరెడ్డి దంపతులు, మాచారం గ్రామ శ్రీమంతుడు జలంధర్ రెడ్డి దంపతులు హాజరై, ప్రత్యేక పూజలు గావించారు. మంత్రోచ్ఛారణతో భక్తజన సందోహం నడుము స్వామివారికి శేష వాహనంపై పల్లకి సేవ త్రిశూలా స్నానం, ఆచరించి, స్వామివారి ప్రత్యేక పూజలు చైర్మన్ బీరం మాధవరెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ బీరం మాధవరెడ్డి మాట్లాడుతూ ఉమామహేశ్వర బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నారని తద్వారా వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేశామని చైర్మన్ పేర్కొన్నారు. అదేవిధంగా ఎండోమెంట్ మంత్రి కొండా సురేఖ స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ దాతల సహకారంతో తమ హాయంలో ఆలయ అభివృద్ధి అభివృద్ధి కొరకు నిష్పక్షపాతంగా సహాయ సహకారాలు అందిస్తానని శ్రీ ఉమామహేశ్వరుడు కృపతో చైర్మన్ పదవి దక్కిందని ఈ ఆలయ అభివృద్ధికి అన్ని విధాలుగా అభివృద్ధి చేసే విధంగా తమ వంతుగా కృషి చేస్తూ, ఈ ఉమామహేశ్వర చైర్మన్ పదవికి వెన్నె తెస్తానని ఆలయ చైర్మన్ బీరంమాధవరెడ్డి వ్యాఖ్యానించారు.

**ఉమామహేశ్వర క్షేత్రంలో ప్రత్యేక పూజలు చేసిన ఎండి జలంధర్ రెడ్డి...**అచ్చంపేట నియోజకవర్గంలోని అమ్రాబాద్ మండలం మాచారం గ్రామానికి చెందిన అనూష ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత ఎండి మాచారం శ్రీమంతుడు జలంధర్ రెడ్డి దంపతులు ఉమామహేశ్వర బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ఉమామహేశ్వర క్షేత్రంలో సందర్శించి, స్వామివారి శేష వాహన పల్లకి సేవలో పాల్గొని, అనంతరం ప్రత్యేక పూజలు మాచారం శ్రీమంతుడు ఎండి జలంధర్ రెడ్డి దంపతులు గావించారు. ఈ దంపతులకు ఆలయ ఈవో శ్రీనివాసరావు ఉమామహేశ్వర క్షేత్ర చైర్మన్ బీరం మాధవరెడ్డి ఆధ్వర్యంలో జలంధర్ రెడ్డి దంపతులకు ఆలయం ప్రాంగణంలో స్వాగతం పలుకుతూ, ఘనంగా శాలువలతో ఆలయ చైర్మన్ ఈవో శ్రీనివాసరావు సత్కరించారు. 5వ రోజు శేషవాహని స్వామి పల్లకి కార్యక్రమంలో చైర్మన్ మాధవరెడ్డి, ఈవో శ్రీనివాసరావు, ఆలయ అర్చకులు, భజన మండలి కమిటీ సభ్యులు భక్తులు పాలక మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తాం.



◆తాసిల్దార్ శ్రీనివాస్.

**రాయపర్తి, జనవరి 19, ప్రజాజ్యోతి. :** అర్హులైన గ్రామప్రజలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడానికి కృషి చేస్తామని రాయపర్తి మండల తాసిల్దార్ ఎం శ్రీనివాస్ అన్నారు. ఆదివారం రాయపర్తి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 16 నుండి 20 పథకాల లబ్ధిదారుల ఎంపికకు క్షేత్ర పరిశీలన కార్యక్రమం చేపట్టిందని, ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లాంటి పథకాలను దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులను గుర్తించడం జరుగుతుంది అన్నారు. ఎవరు కూడా దీనిపైన ఎలాంటి అపోహలకు తావివ్వ వద్దని అర్హులు అయితే నేరుగా పతకాలను వర్తింప జేయడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా గ్రామ సభలో భారీగా ప్రజలు పాల్గొన్నారు. వారు అడిగిన ప్రశ్నలకు తాసిల్దార్ చక్కని సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్ ఏ.పీ.వో కుమార్, పంచాయతీ కార్యదర్శి వల్లపు వినోద్ అధికారులు గ్రామపంచాయతీ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ను కలిసిన కర్నూరి రత్నాకర్ రెడ్డి.



**రాయపర్తి, జనవరి 19, ప్రజా జ్యోతి. :** రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు నుహైదరాబాద్ లోని తన నివాసంలో ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపినరాయపర్తి మండల బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు కార్డురి రత్నా కర్ రెడ్డి పార్టీ నాయకులు ప్రభాకర్ రెడ్డి, రామ్ రెడ్డి, అనిల్ రెడ్డి పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ జడ్పీటీసీ పులి తిరుపతి రెడ్డి



**టేకుమట్ల జనవరి 19 ప్రజాజ్యోతి న్యూస్ :** మండలంలోని దుబ్యాల గామనికి చెందిన బీఎస్పీ పార్టీ రాష్ట్ర ఈసీ మెంబర్ సంగి రవి తండ్రి సంగి యేసు రత్నం,అలాగే బిళ్ళ కంటి రాజేశ్వరరావు తల్లి రమణమ్మ ఇటీవల మరణించినారు. వారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాలను పరామర్శించి, మనోధైర్యం కల్పించిన మాజీ జడ్పీటీసీ పులి తిరుపతి రెడ్డి, వారి వెంట మాజీ వైస్ ఎంపీపీ సట్ల కొమురయ్య,మండల ప్రధాన కార్యదర్శి దాసారపు సదానందం, మాజీ ఎంపీటీసీలు బిక్కినేని అనిత సంపత్ రావు,పోల్ దాసరి రాజేశం, బిక్కినేని సరోత్తం రావు,బిళ్ళకంటి జగపతిరావు,రామ్ చందర్రావు,సంఘీ కుమార్,ప్రవీణ్ రావు తదితర పాల్గొన్నారు.

# ఓసి త్రీ లో మృతి చెందిన ట్రక్ డ్రైవర్ అన్వర్ పాషా కు ఆర్థిక సహాయం



**గణపురం ప్రజాజ్యోతి జనవరి 19 :** గణపురం మండలంలోని ఓ సి త్రీ లో ఇటీవల వాల్వో ట్రక్ యాక్సిడెంట్లో మృతి చెందిన ట్రక్ డ్రైవర్ అన్వర్ పాషా కు ఓసి త్రీ లో పనిచేసే మూడు షిఫ్ట్ ట్రక్ డ్రైవర్లు అందరు కలిసి 86000/- వేల రూపాయలు ఓ సి త్రీ యూనియన్ నాయకులు ట్రక్ డ్రైవర్స్ అందరూ కలిసి అన్వర్ పాషా స్వగృహం గణపురంలో వారి ఇంటివద్దకు వెళ్లి భార్య యాకుభి కుమారులు అసిన్ అరిన్ లకు 86000/-వేల ఆర్థిక సహాయం అందజేశారు ఓసి త్రీ యూనియన్ నాయకులు అధ్యక్షులు మాచర్ల కనకయ్య రవి దేవేందర్ బాలకృష్ణ సురేందర్ అశోక్ శశి కుమార్ సతీష్ సందీప్ సురేష్ కుమార్ రెడ్డి యాకుబ్ ఉపేందర్ దీపక్ పటేల్ తదితరులు పాల్గున్నారు

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**గార్ల,జనవరి 19 (ప్రజా జ్యోతి) :** గార్ల మండలంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 1997-98లో పదో తరగతి చదివిన పూర్వవిద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఒకచోట చేరి గత అనుభవాలు గుర్తు చేసుకున్నారు. 28 సంవత్సరాల తర్వాత కలుసుకున్న వారంతా ఒకరికొకరు పలకరించుకొని వారి జీవన స్థితిగతులు పంచుకుని రోజంతా ఆనందంగా గడిపారు. అనంతరం ఆనాటి ఉపాధ్యాయులను పూర్వవిద్యార్థులు సన్మానించారు. గార్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు. 1997-98 పదోతరగతి విద్యార్థులు అందరూ ఈరోజు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు



ఈ కార్యక్రమంలో గురువులుజ్యోతి,శారద, రామన్న, వేంకటేశ్వర్లు,అప్పయ్య,వజ్రం నాగేశ్వరావు,పూర్వ ఉపాధ్యాయ సిబ్బంది అందరూ పాల్గొని కార్యక్రమం ను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు



కట్టా రమేష్,వధూద్,కోండల్ రెడ్డి,వెంకట ప్రసాద్, హేమవతి,అరుణ కుమారి,శైలజ ,అనిత, భారతి,కవిత, హరిబాబు, ఉపెందర్, షబ్బీర్, రవి, నరసింహారావు,సంపత్ మరియు ప్రవీణ్ అందరూ విద్యార్థులు పాల్గొన్నారు.

# అన్నం పరబ్రహ్మ స్వరూపం అన్నిదాలకంటే-అన్నదానం గొప్పది





**బెల్లంపల్లి, జనవరి 18(ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా, బెల్లంపల్లి పట్టణం ఆదివారం రోజున అమ్మ ఒడి ఎన్ జి ఒ అన్నదాత ప్రాజెక్ట్ మరియు టెక్నో డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో అన్నమో రామచంద్ర అని అలమటించే ఎందరో...ఆకలి తీరుస్తూ పేరు చెప్పుకోని గుప్తా దాత సహకారంతో అన్నదాన కార్యక్రమము యాచకులకు, నిరుపేదలకు, దినసరి అడ్డ కూలీలకు,బాటసారులకు, సుమారు 200 మందికి అన్న దానం చేయడం జరిగింది. అమ్మ ఒడి అన్నదాత ప్రాజెక్ట్ వ్యవస్థాపకులు అజ్మీరా మోహన్ మంచిర్యాల జిల్లా బ్రాంచ్ మేనేజర్, టెక్నో డాన్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ హనుమాండ్ల మధుకర్ మాట్లాడుతూ అమ్మఒడి అన్నదాత ప్రాజెక్టులో భాగంగా%స్త్ర% 309వ వారల సందర్భంగా అన్నదాన కార్యక్రమం విజయవంతంగా సాగింది ఆకలితో ఉన్న వారికి ఆకలి తీర్చడం సంతోషాన్నిచ్చిందన్నారు దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు. దాతల కుటుంబ సభ్యులు అమ్మ ఒడి సభ్యులు హను మాండ్ల సువర్ణ,అమూల్య, యండి యుసుఫ్, లింగమూర్తి, రఘు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

# రాజ్యాంగం ప్రజలకు కల్పించిన హక్కుల పై అవగాహన సదస్సు

## జన సేన జిల్లా నాయకులు ఆకుల శ్రీకాంత్

**టేకుమట్ల జనవరి 19 ప్రజాజ్యోతి న్యూస్ :** భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కేంద్రంలో జనసేన పార్టీ రాజకీయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు ఆకుల శ్రీకాంత్ మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా ప్రజలకి కల్పించిన పంచాయతీరాజ్ విధుల గురించి అలాగే ప్రాథమిక హక్కుల గురించి జనసైనికులకి వివరించడం జరిగింది, అలాగే వార్డ్ మెంబర్,సర్పంచ్, ఎంపీపీ,జడ్పీటీసీ అధికారాలు,పోటీ చేయడానికి కావాల్సిన అర్హతల గురించి తెలియచేసారు. ఈ కార్యక్రమంలో సుమారు యాభై మంది జన సేన సైనికులు పాల్గొన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు ఎప్పుడైతే నాయకుడికి తెలుస్తాయో అప్పుడే ప్రజల తరుపున ప్రజల హక్కుల కొరకు పోరాడగలడని తెలిపారు,రాజ్యాంగం కల్పించిన హక్కులు జనసైనికులకి తెలియజేశారు. రాబోయే రోజులలో ప్రతి జనసేన సైనికుడు ఒక నాయకుడై ప్రజల తరుపున ప్రజల హక్కుల కోసం,ప్రజా సమస్యలపై పోరాడుతారని తెలియచేసారు. పల్లెలు దేశానికి పట్టుగోమ్మలు అని, పల్లెలు అభివృద్ధి సాధిస్తేనే దేశాభివృద్ధి జరుగుతుందని తెలియచేస్తూ పంచాయతీరాజ్ విధులు గురించి తెలియచేసారు, వాటిలో ముఖ్యంగా వ్యవసాయం,వైద్యం, ఆరోగ్యం,విద్య,రోడ్ల



నిర్మాణం,తాగునిటీ సరఫరా,చిన్న తరహా గ్రామీణ పరిశ్రమలు, పేదరిక నిర్మూలన గురించి,మహిళా,శిశు సంక్షేమం,బలహీన వర్గాల సంక్షేమం, షెడ్యూల్ కులాల సంక్షేమం గురించి తెలియజేశారు.వీటిని ప్రజలకి అందేలా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందిఅని,వీటిలో ఏ ఒక్కటి అందకున్నా ప్రజాప్రతినిధులని అడిగే హక్కు ప్రజలకి ఉంది అని తెలియచేసారు. ప్రజలకి వారి హక్కులు తెలియచేస్తూ, ప్రజలకి ప్రశ్నించే గుణం అలవాటు చేస్తూ ప్రజా సమస్యలపై,ప్రజల హక్కుల కొరకు జనసేన పోరాటం చేస్తుందని,అధికారం కంటే అవినీతి రహిత పాలనా కోసమే జనసేన పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన సైనికులు నిమ్మల ప్రవీణ్,చారీ, మహిపాల్,దుడం రాజు,సాధిక్,రాజేష్, మనోజ్,రమేష్,పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎక్కడ పనిచేసినా కోటగుళ్ల తో ప్రత్యేక అనుబంధం

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 19 :** ఆలయ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలి తెలంగాణ నార్కోటిక్ బ్యూరో ఎస్పీ పోతరాజు సాయి చైతన్య ఐపీఎస్ కోట గుళ్ళ లో సాయి చైతన్య, కీర్తి దంపతుల ప్రత్యేక పూజలు వృత్తిరీత్యా ఎక్కడ పనిచేసినా కోటగుళ్లతో ప్రత్యేక అనుబంధం ఉంటుందని ఆలయ అభివృద్ధిలో ఎల్లవేళలా పాలుపంచుకుంటామని ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని తెలంగాణ నార్కోటిక్ బ్యూరో ఎస్పీ పోతరాజు సాయి చైతన్య ఐపీఎస్ అన్నారు. ఆదివారం గణపురం మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో సాయి చైతన్య, కీర్తి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు, వేద పాఠశాల విద్యార్థి అఖిల్ సాయి లు, కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ సభ్యులు వారికి ఘన స్వాగతం పలికారు. గత సంవత్సరం ఆలయ ప్రాంగణంలో నందీశ్వరుని సాయి చైతన్య, కీర్తి దంపతులు తమ సొంత ఖర్చులతో ప్రతిష్టించారు, అనంతరం మొదటిసారి దంపతులు



ఆలయాన్ని సందర్శించి మొదట గణపతి పూజ నిర్వహించిన అనంతరం నందీశ్వరునికి, గణపేశ్వరునికి రుద్రాభిషేకం నిర్వహించి శ్రీ భవానీ మాతకు పట్టు వస్త్రాలు చీరే సారె సమర్పించారు. అనంతరం పూజ కార్యక్రమాల అనంతరం అర్చకులు కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలు పూలమాలలతో సాయి చైతన్య, కీర్తి దంపతులను ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

# తాళ్ళపెల్లి అర్జున్ గౌడ్ కు ఘన సన్మానం

**వరంగల్ సిటీ, జనవరి 19 (ప్రజాజ్యోతి):**వరంగల్ తూర్పు నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ సంస్థాగత ఎన్నికల సంఘటన పర్వ్- 2024 లలో ఖిలా వరంగల్ మండల అధ్యక్షునిగా నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేటకు చెందిన తాళ్లపల్లి అర్జున్ గౌడ్ ఎన్నికయ్యాడు. ఈ సందర్భంగా ఆదివారం 42 వ డివిజన్ కు చెందిన బిజెపి శ్రేణులు తాళ్లపల్లి అర్జున్ గౌడ్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన వారికి తప్పక సముచిత స్థానం లభిస్తుందని అన్నారు. విలువలు, సిద్ధాంతాలకు కట్టుబడి, సాధారణ కార్యకర్తను కూడా సమున్నత స్థానానికి చేర్చే పార్టీ బిజెపి అని, దేశాభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని అన్నారు. తెలంగాణలో బీజేపీ 45లక్షల సభ్యత్వలతో, నియోజకవర్గంలో 50వేల సభ్యత్వాలతో అనూహ్య స్పందన వచ్చిందని, వారంతా బీజేపీ సిద్ధాంతానికి జేజేలు పలికే సైనికులు అని కొనియాడారు. రాబోయే రోజుల్లో పార్టీని ముందుండి నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు మోహనాచారి, బక్కి రంజిత్, అరే కార్తీక్, చాపల నాగరాజు, దారబోయిన అనిల్, ముత్తినేని విజయ్, చందర్, దుబ్యాల అశోక్, క్యాతం రంజిత్, బోయిని రంజిత్, ఇమ్మడిశెట్టి కిషన్, గాదె రాకేష్, గుండు రాజు, చందు, మునుపటి రాజు, నాకేర్తి తిరుపతి, బోరిశెట్టి రాజేష్, రంజిత్, ఆకుతోట రాజేష్, అజయ్, గరిగె రాజేష్, కన్నె రంజిత్, చాపల సుదీర్, వినీత్, ఇంద్రసేనా తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో హిందూ ముస్లింలు అందరూ సామానులే



## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**టేకుమట్ల జనవరి 19 ప్రజాజ్యోతి న్యూస్ :** టేకుమట్ల మండలంలోని వెలిశాల గ్రామంలో మజీద్ - ఈ - తవక్కల్ కమిటీ నిర్వాహకులు ఏర్పాటు చేసిన విజిట్ అవర్ మజీద్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. సమాజంలో ఐక్యత, శాంతి,సామరస్యం సోదరభావం పెంపొందించడానికి ఇట్టి కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. ముఖ్యంగా ఈ కార్యక్రమ ఉద్దేశం ఇస్లాం ముస్లింల పట్ల ఉన్నటువంటి అపోహలు తొలగి, సమాజ శ్రేయస్సుకు అందరినీ ఒకేతాటిపైకి తీసుకురావాలి అన్నారు. హిందువులు ముస్లింలు అనే భేదాభిప్రాయం లేకుండా అందరూ కలిసి ఉండాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సదర్ ఎండి ఖంరోద్దిన్, తాజుద్దీన్,అఫ్జల్, బియాబానీ,గౌస్, కమ్రుద్దీన్,రఫిక్, గఫూర్,రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్,టేకుమట్ల కాంగ్రెస్ పార్టీమండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్,మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి,తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, కత్తి సంపత్,దాసరపు సదానందం,శాస్త్రాల కిరణ్,ఆడెపు సంపత్, మాతృశ్రీ ఫౌండేషన్ చైర్మన్ దొంతుల శ్రీనివాస్,కొయ్యల చిరంజీవి,బొల్లికొండ రాజయ్య,నాంపల్లి వీరేశం, వ్యాసనవేణి సతీష్ రావు, పెరుమాండ్ల క్రాంతి, పున్నమనేని ప్రవీణ్ రావు తదితరులు పాల్గొన్నారు

# నూతన ఎస్సై సుధాకర్ ను సన్మానించిన బిజెపి నాయకులు

**టేకుమట్ల జనవరి 19 ప్రజాజ్యోతి న్యూస్ :** టేకుమట్ల మండల స్థానిక పోలీస్ స్టేషన్ లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై దాసరి సుధాకర్ ను ఆదివారం బిజెపి మండల అధ్యక్షుడు దేశెట్టి గోపాల్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గుర్రపు నాగరాజు గౌడ్,సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ దుగ్యాల రామచంద్రరావు,జిల్లా నాయకులు కూర సురేందర్ రెడ్డి,ఎడ్ల రాజు,శ్రీపతి రవి,బొడ్డు రాజేందర్,సాద సుదర్శన్,కరాట్లపెల్లి సాయికిరణ్,స్వామి, సునీతరెడ్డి,ప్రభాకర్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించాలి

## లబ్ధిదారుల అర్హత జాబితాను గ్రామ సభల్లోనే నిర్ణయించాలి

## దేశ బోయిన హరీష్ యాదవ్

**తుంగతుర్తి, జనవరి 19, (ప్రజాజ్యోతి):**



ఎలాంటి రాజకీయ ఒత్తిడులకు లోను కాకుండా నిజమైన అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు జారీ చేయాలని బిఆర్ఎస్ మండల యువజన నాయకులు, వెంపటి గ్రామ శాఖ అధ్యక్షుడు దేశబోయిన హరీష్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం అయన విలేకరులతో మాట్లాడుతూ...అధికారంలోకి వచ్చేందుకు అలవికాని హామీలన్నీ ఇచ్చి అవి నెరవేర్చలేక బూటకపు గణాంకాలతో గ్యారంటీలు నెరవేర్చినట్టు చూపించి కాంగ్రెస్ ప్రభుత్వం.. ప్రజలందరినీ మోసగిస్తున్నదని విమర్శించారు. కాంగ్రెస్ పథకాలు అందించేందుకు చేస్తున్న సర్వేలు సరిగా జరగలేదని ఆరోపించారు. ప్రజా పాలనలో ఇచ్చిన దరఖాస్తులు ఏమయ్యాయని, కులగణలో చేసిన సర్వే ఏమైందని, మళ్లీ గ్రామసభల పేరుతో దరఖాస్తులు చేసుకోవాలని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ సంవత్సరం కాలం మొత్తం దరఖాస్తులు పేరుతో ప్రజలు విసిగిపోయారని, ప్రభుత్వం హామీల అమలు తీరును ప్రశ్నించారు.

# బిఆర్ఎస్ మహాధర్నాను విజయవంతం చేయండి

## బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య



**తుంగతుర్తి, జనవరి 19, (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 21న నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగే రైతు మహా ధర్నాను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య ఆదివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...రైతులకు ఇచ్చిన హామీల ప్రకారంగా రుణమాఫీ, రైతు భరోసా లాంటి పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 21 న నల్లగొండ జిల్లా కేంద్రంలో రైతు మహాధర్న కార్యక్రమానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో పాటు జిల్లా మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్ రెడ్డి, జిల్లా మాజీ ఎంపీలు, ఎమ్మెల్యేలు రాష్ట్ర నాయకులు తదితరులు హాజరవుతున్నారని మండలంలోని అన్ని గ్రామాల నుండి రైతులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, గుండగాని దుర్గయ్య, మల్లెపాక రాములు,గుడిపాటి వీరయ్య, ఉప్పుల నాగమల్లు, బొజ్జ సాయికిరణ్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# పన్నాల రాఘవరెడ్డికి పరామర్శ

**నకిరేకల్ జనవరి 19 (ప్రజాజ్యోతి)**



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పన్నాల రాఘవరెడ్డి ఇటీవల గుండె ఆపరేషన్ కావడంతో ఆదివారం పెన్షర్లు యూనిట్ సభ్యులు కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ ఇచ్చిన సలహాలు పాటిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వారు సూచించారు. పరామర్శించిన వారిలోఏవీఎం విద్యాసంస్థల అధినేత కందల పాపిరెడ్డి, రిటైర్డ్ ఉద్యోగులు కందుల సోమయ్య, వీరమల్ల రవీందర్, పోతుల వెంకట్ నారాయణ తదితరులు ఉన్నారు.

# సైనిక గ్రూప్ ద్వారా ఉచిత పుస్తకాల పంపిణీ



## విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ అందజేస్తున్న ఆలేరు ఎస్సై

**ఆలేరు జనవరి19(ప్రజా జ్యోతి)**

:పేద, మధ్యతరగతి కుటుంబాల నుండి స్టేట్, సెంట్రల్(ఆర్మీ,సీఆర్పీఎఫ్,సిఐఎస్ఎఫ్, ఐటీబీపీ,బీఎస్ఎఫ్) వంటి తదితర పోలీస్ ఉద్యోగాల కోసం చదివే నిరుపేద కుటుంబాల విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ ని సైనిక్ గ్రూప్ సంస్థ అందించిన స్టడీ మెటీరియల్ ను ఆలేరు ఎస్సై రజనీకర్ చేతులమీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై రజనీకర్ మాట్లాడుతూ విద్యార్థులకు పలు సలహాలు, సూచనలు తెలియజేశారు. అందరూ కష్టపడి చదివి భవిష్యత్తులో మంచి ఉద్యోగం సాధించి ఆదర్శపాయంగా నిలవాలని, ఇప్పుడు సహాయం తీసుకుంటున్న మీరు ఉద్యోగం సాదించాక నలుగురి సహాయం చేసేలా ఉండాలని కోరారు. ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్న సైనిక గ్రూప్ దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సైనిక గ్రూప్ ఫౌండర్, కానిస్టేబుల్ బండారి ప్రసాద్ ముదిరాజ్, ఎస్సై ఫైజల్, ఎస్సై విజయ, ఏఎస్సై ఆంజనేయులు, హెడ్ కానిస్టేబుల్ జహంగీర్, అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సారెస్పీ జలాలతో రుద్రమ చెరువును నింపి రైతులను ఆదుకోవాలి

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన

**తుంగతుర్తి, జనవరి 19, (ప్రజాజ్యోతి):**



ఎస్సారెస్పీ జలాలతో మండలంలోని అన్ని చెరువులతోపాటు రుద్రమ చెరువును నింపి ఆయకట్టు రైతులను ఆదుకోవాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య డిమాండ్ ప్రభుత్వాన్ని చేశారు. ఆదివారం మండల పరిధిలోని రుద్రమ చెరువు వద్ద పార్టీ శ్రేణులతో కలిసి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సీతయ్య మాట్లాడుతూ..తుంగతుర్తి మండల కేంద్రానికి కూత వేటు దూరంలో ఉన్న రుద్రమ చెరువు నాడు కెసిఆర్ పాలనలో నిండుగా జలసవ్వడి తో దాదాపు వేలాది ఎకరాల్లో పంటలు పండేవని,నేడు కాంగ్రెస్ పాలనలో నీళ్లు లేక ఎడారి లాగా మారి వెల వెల బోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎండిన చెరువును చూసిన ఆయకట్టు రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంతో చెరువులు నీరు లేక తిరోగమనంలోకి వెళ్లే పరిస్థితులు కనిపిస్తున్నాయని అన్నారు. అర్హులైన రైతులందరికీ రైతుబంధు జమ చేయాలని, రెండు లక్షల పంటలను మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగానీ రాములు గౌడ్, వీరు నాయక్, గోపి నాయక్, జానీ, మీరా సాబ్, బడే సాబ్ తో పాటు కాశీ తండా, జొన్నలగడ్డ తండా కు చెందిన రైతులు రైతులు పాల్గొన్నారు.

# ఈనెల 21 నుంచి 24 వరకు గ్రామసభలు

## ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పై నాలుగు పథకాలపై గ్రామ సభలు

## నాంపల్లి పట్టణంలో ఈనెల 21న గ్రామసభ

**నాంపల్లి, జనవరి,19(ప్రజా జ్యోతి):**




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాల మేరకు నాంపల్లి మండల కేంద్రంలోనీ 32 గ్రామ పంచాయతీలలో ఈనెల 21నుంచి 24వరకు ప్రభుత్వ నిర్దేశించిన నాలుగు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా(వ్యవసాయ ,వ్యవసాయేతర భూములు) ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అంశాల పైన గ్రామ సభలు నిర్వహించనున్నట్లు నాంపల్లి ఎంపీడీవో మేరీ స్వర్ణకుమారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్లు ,కొత్త రేషన్ కార్డుల ఎంపిక నిరంతర ప్రక్రియ అన్నారు. నాంపల్లి పట్టణ కేంద్రంలో ఈనెల 21న మంగళవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో మండల తహశీల్దార్ గుగులోత్ దేవాసింగ్ అధ్యక్షతన గ్రామ సభ జరుగుతుందన్నారు. గ్రామ సభలలో ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులు స్వీకరించబడతాయని తెలిపారు. ఇట్టి గ్రామ సభలో ప్రత్యేక అధికారులుగా మండల అధికారులు ఎంపీడీవో, తహశీల్దార్, ఎంఈఓ, ఏఈ ఆర్డబ్ల్యూఎస్, ఆర్ఐ, ఏఈఈ, పిఆర్ అధికారుల అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించబడతాయి. ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని కోరారు.

# పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ సతీమణి అంత్యక్రియల్లో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి

**భువనగిరి,జనవరి 19సామాజిక తెలంగాణ జిల్లా ప్రతినిధి**



పీసీసీ ప్రధాన కార్యదర్శి భువనగిరి పట్టణ మున్సిపాలిటీ,ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ సతీమణి పోత్నక్ రోజా అనారోగ్యం తో మృతి చెందడం తో వారి భౌతికా యానికి పూల మాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి ప్రకటించి మనోధైర్యం,కల్పించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంత్రి వెంట,యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఇల్యాస్ మొహమ్మద్,కుంభం కీర్తి రెడ్డి మున్సిపాలిటీ చైర్మన్ పోతం శెట్టి వెంకటేష్,పీసీసీ డెలిగేట్ తంగెళ్ల పల్లి రవికుమార్ కౌన్సిలర్ ఈరపాక నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా భూ సర్వే ను పరిశీలించిన ఎమ్మార్వో



**తుంగతుర్తి, జనవరి 19, (ప్రజాజ్యోతి):**

రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26 నుండి అమలు చేయబోయే రైతు భరోసా పథకంపై మండలంలో వ్యవసాయ అధికారులు చేపడుతున్న రైతు భరోసా భూ సర్వే కార్యక్రమాన్ని తహసిల్దార్ పి. దయానంద్ ఆదివారం మండల పరిధిలోని గొట్టిపర్తి, వెంపటి గ్రామాలలో చేస్తున్న భూ సర్వేలో ఏడిఏ బాలకృష్ణ తో కలిసి పాల్గొని మాట్లాడారు. వ్యవసాయానికి అనుకూలమైన, భూములు వ్యవసాయానికి అనుకూలం కాని భూములను పకడ్బందీగా సర్వే చేయాలని వ్యవసాయ మరియు రెవెన్యూ సిబ్బందికి సూచించారు. గతంలో వ్యవసాయం చేసి ప్రస్తుతం వెంచర్లు ఇతర కమర్షియల్ అవసరాలకు ఉపయోగిస్తున్న భూములను గుర్తించాలని తెలిపారు. త్వరితగతిన రైతు భరోసా సర్వే పూర్తి చేసి పూర్తి నివేదిక సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ కంట్లమయ్య, రెవిన్యూ ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి, ఏఈఓ మహిత, సీనియర్ అసిస్టెంట్ కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు ఐక్యమత్యాన్ని చాటిచెప్పుతాయి





## నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**నకిరేకల్ జనవరి 19 (ప్రజాజ్యోతి)**

గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులల్లో ఐక్యమత్యాన్ని యువత ఆత్మస్థైర్యం నింపటానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. ఆదివారం స్థానిక మినీ స్టేడియంలో స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే నోముల నర్సింహ్మయ్య స్మారక ఉమ్మడి నల్గొండ జిల్లాస్థాయి షటిల్ డబుల్స్, క్రికెట్ క్రీడలను ఆయన ప్రారంభించి మాట్లాడారు విద్యార్థులు,యువత మాదక ద్రావ్యాలు చెడు అలవాట్లకు బానిసలు కాకుండా చదువుతోపాటు క్రీడలపై శ్రద్ధ పెట్టాలని ఆయన కోరారు. కొంతమంది యువత చెడు వ్యసనాలకు బానిసలై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. క్రీడలు ఆడటం వల్ల మానసిక ఉల్లాసాన్ని సేవా భావాన్ని పెంపొందిస్తాయని ఆయన తెలిపారు. బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్లశంబయ్య, నకిరేకల్ మున్సి పల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ నాగు లవంచ వెంకటేశ్వంరావు, బచ్చుపల్లి గంగాధర్ రావు కౌన్సి లర్లు గాజుల సుకన్య, గర్షకోటి సైదులు, నాయకులు కొండ వెంకన్న, లింగాల వెంకన్న యాసారపు వెంకన్న, మట్టిపల్లి వీ రు, మీనీ స్టేడియం అధ్యక్షులు కొండ యాదగిరి గౌడ్, ఆర్గనైజి ంగ్ కమిటీ సభ్యులు నోముల గోవిందరాజులు,బొజ్జ సుందర్ పాల్గొన్నారు.

# జిహెచ్ఎం శ్రీనివాసరావు ఉద్యోగ జీవితం సమాజానికి ఆదర్శం

**నాంపల్లి, జనవరి,19(ప్రజా జ్యోతి):**

ఒక వ్యక్తి ఉద్యోగం పొందడం అంటే ఎన్నో కలల సహకారం. కృషి, పట్టుదల, అదృష్టం కలయికల సమ్మేళనం ఉద్యోగం. కొందరికి ఉద్యోగం వన్నె తెస్తే మరికొందరు ఉద్యోగానికి వన్నె తెస్తారు రెండవ కోవకు చెందిన వ్యక్తి మునగాల శ్రీనివాస రావు జిహెచ్ఎం. ఓడ ఎక్కినదాకా ఓడ మల్లయ్య ఓడ దిగినంక బోడ మల్లయ్య అనే సామెత విన్నాం. నేడు సమాజంలో ఉద్యోగం పొందే వరకు కష్టపడి చదివి, ఉద్యోగం వచ్చాక నిర్లక్ష్యంతో ప్రైవేటు వ్యాపకాలతో ఇతర పనులలో నిమగ్నమై ఉన్న వారిని ఎంతోమందిని చూస్తాం. కొద్దిమంది ఉద్యోగం దేవుడిచ్చిన వరంగా భావిస్తూ అంకితభావంతో పనిచేసే వారిని చూస్తాం, ఎవరైతే అంకితభావంతో పని చేస్తారో వారికి సమాజంలో మంచి ఆదరణ కూడా ఉంటుంది. మరిన్ని వివరాల్లోకి వెళితే ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాకు చెందిన శ్రీ మునగాల శ్రీనివాసరావు 1989లో స్పెషల్ టీచర్ గా నియామకమై, 2001లో స్కూల్ అసిస్టెంట్ గా పదోన్నతి పొంది రంగారెడ్డి జిల్లాలో వివిధ ఉన్నత పాఠశాలలో పని చేస్తూ, సుమారు 8 సంవత్సరాలు ఎఫ్ ఎ సి హెడ్మాస్టర్ గా విధులు నిర్వహించి, పదోన్నతి పై గెజిటెడ్ ప్రధానోపా ధ్యాయులుగా నాంపల్లి మండలంలోని ముష్టిపల్లి హైస్కూల్ కు 2024 జూన్ 13న వచ్చారు. మౌలిక వసతుల లేమితో కొట్టుమిట్టాడుతున్న ముష్టి పెల్లి హైస్కూల్లో తనదైన శైలిలో తాను మరియు తన మిత్రుల సహకారంతో పాఠశాలలను విద్యార్థులకు మరియు ఉపాధ్యాయులకు కాంన్యాలయ ఫర్నిచర్ ను పూర్తిస్థాయిలో సమకూర్చారు. అంతేకాక విద్యార్థుల పట్ల , చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఉపాధ్యాయ బృందంతో కలిసి రాష్ట్రంలోనే మొదటి సారిగా"పాఠశాల నిద్ర"అనే కార్యక్రమాన్ని చేపట్టి గ్రామంలో పాఠశాలలో చదివే విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి వారి పిల్లల చదువు మరియు క్రమశిక్షణ తదితర అంశాలను చర్చించి అదేవిధంగా ప్రతి నెల నిర్వహించే పేరెంటు టీచర్ మీటింగ్కు హాజరుకావాలని వివరిస్తూ పిల్లల చదువుకు తాము భరోసా కల్పిస్తామని చెప్పుతూ గ్రామంలో రాత్రి 9 గంటల వరకు విద్యార్థుల ఇండ్లలకు తిరిగి తల్లిదండ్రులను కలుస్తూ రాత్రి పాఠశాలలో నిద్రించడం, గ్రామ ప్రజలతో మమేకమై పాంశాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరుతూ ఒక వినూత్న వరవడిని సృష్టించారు. దీంతో పాఠశాల పట్ల ఉపా ధ్యాయుల బోధన పట్ల విద్యార్థుల తల్లిదండ్రులకు విశ్వాసం కలిగించడంతో గైరాజర్ శాతం పూర్తిగా తగ్గించారు. పాధ్యాయులతో మమేకమై విద్యార్థుల పట్ల చదువు పట్ల ప్రత్యేక సూచనలు చేస్తూ చక్కటి నిర్వహణ కావిస్తున్న నేపథ్యంలో 2024 సెప్టెంబర్ 5న ఉపా ధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా మంత్రివర్యులు కోమ టిరెడ్డి వెంకటరెడ్డి చేతుల మీదుగా కలెక్టర్ మరియు డీఈవో సమక్షంలో జిల్లా ఉత్తమ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా అవార్డును స్వీకరించారు.

# అర్హులందరికి సంక్షేమ ఫలాలు అందాలి

- ఉమ్మడి జిల్లా సమన్వయ సమావేశంలో ఇంచార్జ్ మంత్రి జూపల్లి
- పాత పథకాలను యధాతథంగా కొనసాగిస్తామని స్పష్టీకరణ
- పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు
- ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని వెల్లడి



**ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో:** నిజామాబాద్, జనవరి 19 : పేద, బడుగు, బలహీనవర్గాలకు బాసటగా నిలువాలనే సంకల్పంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ది చేకూరేలా అంకిత భావంతో కృషి చేయాలని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులకు సూచించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఆహార భద్రత రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలపై జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి ఆదివారం నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఉమ్మడి జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్సీ కవిత, శాసన సభ్యులు సుదర్శన్ రెడ్డి, డాక్టర్ భూపతి రెడ్డి, లక్ష్మీకాంత్ రావు, వేముల ప్రశాంత్ రెడ్డి, ధన్పాల్ సూర్యనారాయణ, పైడి రాకేష్ రెడ్డి, వెంకటరమణా రెడ్డి, రాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ, నగర మేయర్ దండు నీతూ కిరణ్, కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ ఇందుప్రియ తదితులు పాల్గొన్నారు. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలలో పై నాలుగు పథకాలను అమలు చేయడానికి జిల్లా యంత్రాంగాల ఆధ్వర్యంలో చేపడుతున్న చర్యల గురించి కలెక్టర్లు రాజీవ్ గాంధీ హనుమంతు, ఆశిష్ సంగ్వాన్ లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ లక్ష్యాలు, ప్రాధామ్యాలను ఇంచార్జ్ మంత్రి జూపల్లి ప్రస్తావిస్తూ, ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా అర్హులందరికీ సంక్షేమ పథకాల ద్వారా మేలు చేకూరేలా చూడాలని అధికారులకు హితవు పలికారు. అర్హత కలిగిన ఏ ఒక్కరు కూడా మినహాయించబడకూడదని, అదే సమయంలో అనర్హులకు లబ్ధిదారుల జాబితాలో చోటు దక్కకుండా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఎలాంటి విమర్శలు, తప్పిదాలకు తావులేకుండా ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరగాలన్నారు. ఎక్కడైనా చిన్నచిన్న లోపాలు, సాంకేతికపరమైన ఇబ్బందులు ఉంటే వాటిని సవరించుకోవాలని సూచించారు. ఇప్పటికే అమలులో ఉన్న పాత సంక్షేమ పథకాలను యధాతద ᧐ంగా కొనసాగిస్తామని, ఏ ఒక్క పథకాన్ని కూడా ప్రభుత్వం ఎత్తివేయబోదని మంత్రి స్పష్టం చేశారు. పాత పథకాలకు అదనంగా మరో నాలుగు కొత్త పథకాలను ఈ నెల 26 నుండి అమలు చేయనుందని వెల్లడించారు. తమకు సంక్షేమ పథకాలు రాలేదని ఏ ఒక్కరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అర్హులైన ప్రతి ఒక్కరికి, ప్రతి కుటుంబానికి తప్పనిసరిగా ప్రయోజనం చేకూరేలా చూస్తామని, ఎవరికీ అన్యాయం జరగనివ్వబోమని భరోసా కల్పించారు. రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇల్లు తదితర పథకాలు నిరంతర ప్రక్రియగా అమలు చేస్తామని అన్నారు. ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలలో అర్హులైన వారు ఆయా పథకాల కోసం దరఖాస్తులు అందించవచ్చని సూచించారు. గత ప్రభుత్వ హయాంలో రైతుబంధు పథకం కింద సాగులో లేని భూములకు కూడా ఆర్థిక సాయం అందించడం వల్ల సుమారు 24 వేల కోట్ల రూపాయల ప్రజాధనం వృధా అయ్యిందనే విమర్శలు ఉన్నాయన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రజల కష్టార్జితంతో కూడిన ప్రతి పైసా సద్వినియోగం కావాలనే ఉద్దేశ్యంతో తమ ప్రభుత్వం సాగుకు యోగ్యం కానీ భూములను రైతు భరోసా నుండి మినహాయిస్తూ, సాగులో ఉన్న భూములకు సంబంధించిన ప్రతి రైతుకు ఎకరాకు 12 వేల రూపాయల చొప్పున పెట్టుబడి సాయం అందించాలని సంకల్పించిందన్నారు. అంతేకాకుండా సాగు భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు సైతం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రెండు విడతలలో 12 వేల చొప్పున ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. అప్పులపై ప్రతీ నెల 6500 కోట్ల రూపాయల వడ్డీ చెల్లించాల్సి రావడం వల్ల ప్రభుత్వ ఖజానా తీవ్ర ఆర్థిక సంక్షోభం కూరుకుపోయి ఉన్నప్పటికీ, పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని అన్నారు. రెండు లక్షల లోపు పంట రుణాల మాఫీ కింద రైతులకు 21 వేల కోట్ల రూపాయల మాఫీని వర్తింపజేశామని మంత్రి వివరించారు. ఇంకనూ సాంకేతిక సమస్యలు, చిన్న చిన్న కారణాల వల్ల ఎవరికైనా మాఫీ జరగకపోతే, అలాంటి వారికి కూడా మాఫీ అమలయ్యేలా చూస్తామన్నారు. కాగా, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా అవసరమైతే ఆయా పథకాల నిబంధనలు సడలించాలని ఎమ్మెల్సీ కవితతో పాటు ఎమ్మెల్యేలు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సమన్వయ సమావేశంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, ఐడిసిఎంఎస్ చైర్మన్ తారాచంద్, నుడా చైర్మన్ కేశ వేణు, నిజామాబాద్ జిల్లా అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, కామారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ తో పాటు ఉమ్మడి జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





# తాగునీరు, పారిశుధ్య సమస్యలకు శాశ్వత పరిష్కారం

**మంత్రి జూపల్లి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ**

**నగరంలో అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు**



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:నిజామాబాద్, జనవరి 19 :** నిజామాబాద్ నగరంలో తాగునీరు, పారిశుధ్య సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించేలా సుమారు 400 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతోందని రాష్ట్ర ఎక్సయిజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ వెల్లడించారు. నగరంలో పలు అభివృద్ధి పనులకు ఆదివారం అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ లో నూతనంగా ఏర్పాటు చేసిన భరోసా కేంద్రాన్ని రాష్ట్ర డీజీపీ జితేందర్, కలెక్టర్ రాజీవ్ గాంధీతో కలిసి ప్రారంభోత్సవం చేశారు. బాలికలు, మహిళలకు రక్షణ కల్పించేందుకు ఉద్దేశించిన ఈ కేంద్రం గురించి విరివిగా ప్రచారం నిర్వహిస్తూ, మెరుగైన సేవలు అందించాలని, బాధితులకు అండగా నిలుస్తూ వారిలో ఆత్మస్థైర్యం పెంపొందించాలని హితవు పలికారు. అనంతరం నిజామాబాద్ నగరంలో మంచినీటి సరఫరా వ్యవస్థను మెరుగుపర్చేందుకు అమృత్ 2.0 పథకంలో భాగంగా రూ. 380 కోట్ల వ్యయంతో చేపడుతున్న పనులకు, వరద జలాలు నిలువకుండా చేపడుతున్న స్టామ్ వాటర్ డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. గోల్ హనుమాన్ వద్ద నిర్మించిన నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జోనల్ ఆఫీస్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి జూపల్లి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాట్లాడుతూ, నగర ప్రజలకు ఇది పండుగ వాతావరణం అని హర్షం వెలిబుచ్చారు. వచ్చే యాభై సంవత్సరాల వరకు కూడా పెరిగే జనాభా అవసరాలను దృష్టిలో పెట్టుకుని తాగునీరు, పారిశుధ్య సమస్య తలెత్తకుండా సుమారు 400 కోట్ల రూపాయల నిధులతో మంచి నీటి సరఫరా వ్యవస్థను మెరుగుపర్చే పనులతో పాటు శానిటేషన్ దుస్థితిని దూరం చేసేలా భూగర్భ డ్రైనేజీ పనులను చేపట్టడం జరుగుతోందన్నారు. ఏడాదిన్నర కాలంలో ఈ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను, కాంట్రాక్టు ఏజెన్సీలను ఆదేశించారు. తాగునీటి వ్యవస్థను మెరుగుపర్చేందుకే రూ. 217 కోట్లు మంజూరు చేయించామని తెలిపారు. ఇందులో కేంద్రం వాటా 33 శాతం కాగా, రాష్ట్ర ప్రభుత్వం 59.23 శాతం నిధులను వెచ్చిస్తోందని, 14వ ఆర్థిక సంఘం ద్వారా 14.97 శాతం నిధులు మంజూరవగా, స్థానిక నగర పాలక సంస్థ 10 శాతం నిధులు భరిస్తుందని వివరించారు. ఈ నిధులతో అలీసాగర్ వద్ద 25 ఎం.ఎల్.డీ సామర్థ్యంతో కూడిన స్టోరేజ్ ట్యాంకులు నిర్మిస్తున్నారని, ప్రతి రోజు 2.5 కోట్ల లీటర్ల నీటిని శుద్ధి చేసి నగర ప్రజలకు రక్షిత జలాలు సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం ఉన్న మంచినీటి ట్యాంకులకు అదనంగా ఆయా ప్రాంతాలలో అదనంగా మరో 18 ట్యాంకులను నిర్మిస్తున్నారని అన్నారు. అదేవిధంగా అసంపూర్తిగా ఉన్న భూగర్భ డ్రైనేజ్ పనులను పూర్తి చేసేందుకు మరో 162 కోట్ల రూపాయలను మంజూరు చేయించామని తెలిపారు. గడిచిన పదేళ్లలో స్తంభించిపోయిన అభివృద్ధి పనులను తమ ప్రభుత్వం శరవేగంగా చేపడుతూ, ప్రజలకు మౌలిక వసతులను మెరుగుపర్చే పనులను చేపడుతోందని తెలిపారు. తెలంగాణ ప్రజల ఆత్మబలిదానాలు, త్యాగాలను చూసి చలించిన నాటి యూ.పీ.ఏ చైర్ పర్సన్ సోనియాగాంధీ ప్రత్యేక రాష్ట్రం కలను సాకారం చేశారని గుర్తు చేస్తూ, స్వరాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి సంక్షేమ ఫలాలను అందించడమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పాలన సాగిస్తోందని అన్నారు. గత ప్రభుత్వం తెలంగాణను అప్పుల ఊబిలోకి నెట్టిన ఫలితంగా ప్రతీ నెల వడ్డీ రూపంలోనే 6500 కోట్ల రూపాయలను తమ ప్రభుత్వం చెల్లించాల్సి వస్తోందని ఆక్షేపించారు. అయినప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రాజీవ్ ఆరోగ్యశ్రీ వంటి పథకాలను అమలు చేస్తోందని గుర్తు చేశారు. రైతులకు లబ్ది చేకూర్చేందుకు 21 వేల కోట్ల రూపాయల పంట రుణాలను మాఫీ చేశామని, మరో 21 వేల కోట్ల రూపాయలతో రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో మొదటి విడతగా 3500 చొప్పున ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నామని వివరించారు. ఒక్క నిజామాబాద్ అర్బన్ సెగ్మెంట్లోనే ఇందిరమ్మ ఇళ్ల కోసం 175 కోట్ల రూపాయలను వెచ్చించనున్నామని తెలిపారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి పథకాలకు కూడా ప్రభుతం ఈ నెల 26 నుండి శ్రీకారం చుడుతోందని అన్నారు. కేవలం ఏడాది కాలంలోనే ఇన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసిన తమ ప్రభుత్వం, రానున్న నాలుగేళ్లలో మరింత విస్తృత స్థాయిలో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టనుందని తెలిపారు. ప్రజలు వాస్తవాలను గమనించాలని, ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు పలువురు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని కోరారు. కాగా, ప్రతి ఒక్కరు తమ దైనందిన జీవన శైలిలో మార్పులు చేసుకోవాలని, యోగా, వ్యాయామానికి తప్పనిసరిగా కొంత సమయాన్ని కేటాయిస్తూ ఆరోగ్యాలను పరిరక్షించుకోవాలని మంత్రి జూపల్లి హితవు పలికారు. అనవసర ఆడంబరాలకు పోయి వేడుకల పేరుతో కష్టార్జితాన్ని వృధా చేసుకోకూడని, నిష్ణాతులైన ఉపాధ్యాయులు, నాణ్యమైన బోధన అందిస్తున్న ప్రభుత్వ బడులలో పిల్లలను చదివిస్తూ డబ్బులను ఆదా చేసుకోవాలని జాగ్రత్తలు సూచించారు. ఈ కార్యక్రమాల్లో శాసన సభ్యులు సుదర్శన్ రెడ్డి, డాక్టర్ భూపతి రెడ్డి, ధన్పాల్ సూర్యనారాయణ, రాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ, జోన్ ఐ.జీ చంద్రశేఖర్ రెడ్డి, ఇంచార్జ్ పోలీస్ కమిషనర్ సింధు శర్మ, నగర మేయర్ దండు నీతూ కిరణ్, నుడా చైర్మన్ కేశ వేణు, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, ఐడిసిఎంఎస్ చైర్మన్ తారాచంద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, అదనపు డీసీపీ బస్వారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బోధన్ బార్ అసోసియేషన్ క్రికెట్ జట్టుపై నిజామాబాద్ విజయం.



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** ఆదివారం నిజామాబాద్ పాలిటెక్నిక్ గ్రౌండ్లో గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని నిజామాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పో టిలో బోధన్ బార్ అసోసియేషన్ క్రికెట్ జట్టుపై నిజామాబాద్ బార్ అసోసియేషన్ క్రికెట్ జట్టు విజయం సాధించింది. బోధన్ జట్టు సమ్మయ్య నాయకత్వంలో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన బోధన్ ఇరవై ఓవర్లలో మూడు వికెట్లు నష్టపోయి మొత్తం128 పరుగులు చేసింది.ఆ తరువాత బ్యాటింగ్ చేసిన నిజామాబాద్ 11.2 ఓవర్లలోనే 129 పరుగులు చేసి విజయాన్ని మూటగట్టుకుంది.న్యాయవాది సుజిత్ 64 పరుగులు చేసి అల్ రౌండర్ ప్రతిభ కనపరిచారు.నిజామాబాద్ బార్ క్రికెట్ జట్టు కెప్టెన్ జగన్మోహన్ గౌడ్ స్ఫూర్తి దాయకమైన ఆటను ప్రదర్శించిన వారికి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా బార్ ఉపాధ్యక్షుడు పెండెం రాజు ,ప్రధాన కార్యదర్శి వసంత్ రావు మాట్లాడుతూ నేటితో క్రికెట్ పోటీలు ముగిశాయని,క్యారమ్స్,షెటిల్,చెస్,టెబుల్ టెన్నిస్ పోటీలు కొనసాగుతున్నాయని పోటీలలోని విజేతలకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిలాకోర్టు ప్రాంగణంలో జరుగనున్న కార్యక్రమంలో జిల్లాజడ్జి సునీత కుంచాల,బార్ అధ్యక్షుడు జగన్మోహన్ గౌడ్,బార్ కౌన్సిల్ సభ్యులు రాజేందర్ రెడ్డి అతిథులుగా పాల్గొని బహుమతులు అందజేయనున్నారని వారు తెలిపారు. నిజామాబాద్ బార్ అసోసియేషన్ క్రికెట్ జట్టు జగన్ మోహన్ గౌడ్ కెప్టెన్ గా విహరించి గా జట్టులో యెర్రం విఘ్నేష్ డాన్పల్ సురేష్ సుజీత్ ఉదయ్ కృష్ణ ఏ దీపక్ ఎన్ ఎస్ చౌదరి హామీమ్ ప్రమోద్ వెంకటేశ్వర్ అయ్యూబ్ ప్రకాష్ కె ఎస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# అనుమానాస్పద స్థితిలో వ్యక్తి హత్య



**రామారెడ్డి జనవరి 19 (ప్రజా జ్యోతి):** అనుమానాస్పద స్థితిలో వ్యక్తిని హత్య చేసిన ఘటన రామారెడ్డి మండలంలోని అన్నారం గ్రామంలో ఆదివారం ఉదయం వెలుగులోకి వచ్చింది. గ్రామానికి చెందిన పొక్కిలి రవి % పొక్కిలి బాలయ్య, మృతుని వయసు (41) ఇంటిలో మంచం పై పండుకొని ఉండగా గుర్తు తెలియని దుండగులు పదునైన ఆయుధంతో పొడిచి హత్య చేసి నట్లు సమాచారం అందుకొని సంఘటన స్థలాన్ని పరిశీలించగా రక్తమడుగుల్లో పొక్కిలి రవి మృతి చెంది ఉన్నాడు. భార్య పొక్కిలి రంజిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై నరేష్ తెలిపారు.

# కురుమ చైతన్య సమితి క్యాలెండర్ ఆవిష్కరణ



**రామారెడ్డి జనవరి 19 (ప్రజాజ్యోతి) :** జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్ రెడ్డి చేతుల మీదుగా నూతన క్యాలెండర్ ఆవిష్కరణ జిల్లా కేంద్రంలో కురుమ యువ చైతన్య సమితి కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన క్యాలెండర్'ను రామారెడ్డి మాజీ జడ్పీటీసీ నారెడ్డి మోహన్ రెడ్డి చేతుల మీదుగా జిల్లా అధ్యక్షులు మామిడి సంజీవ్ కురుమ అధ్యక్షతన ఆవిష్కరించడం జరిగింది. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చెలిమేటి గంగాధర్ కురుమ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల స్వామికురుమ, మాచారెడ్డి మండల అధ్యక్షులు కురుమ సంతోష్, భిక్కనూర్ మండల సలహాదారులు కడబోయిన సాగర్ కురుమ దోమకొండ కార్యదర్శి ముత్తి బుచ్చిరాజ్ కురుమ, మాచారెడ్డి మండల నాయకులు దర్ని ప్రేమ్ కుమార్ కురుమ, ముత్యంపేట్ గ్రామ అధ్యక్షులు మల్లేష్ కురుమ, భిక్కనూరు మండల నాయకులు తుప్పతి స్వామి కురుమ, టేక్రియాల్ కామల్ల మనోహర్ కురుమ, పెద్దమల్లారెడ్డి గ్రామ ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల మహిపాల్ కురుమ, కొమురయ్య కురుమ చిన్న భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుల పల్లె నిద్ర



**నాగిరెడ్డిపేట్,జనవరి19(ప్రజాజ్యోతి) :** ఎల్లారెడ్డి నియోజకవర్గ శాసనసభ్యులు మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు నాగిరెడ్డిపేట్ మండలంలోని నాగిరెడ్డిపేట గ్రామంలో శనివారం రాత్రి పల్లె నిద్ర చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తున్నామని, ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పథకాలను,అభివృద్ధి పనులను ప్రతి గడపగడపకు తీసుకెళుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి పేట్ మాజీ సర్పంచ్ విఠల్ రెడ్డి,కోఆర్డినేటర్ సభ్యులు నర్సింహారెడ్డి, సీనియర్ నాయకులు ఫరూక్ సాబ్,నాగిరెడ్డి పేట్ గ్రామ అధ్యక్షులు బాయమమొల్ల సాయగౌడ్,మండల ఉపాధ్యక్షులు లక్ష్మణ్ ఠాగూర్ మండలమైనారిటీ అధ్యక్షులు ఇమామ్,ఏయంసి డైరెక్టర్ నగేష్, ఎల్లారెడ్డినియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షులు గులాం హుస్సేన్,గ్రామ నాయకులు మన్నే వెంకట్, బోయిని హన్మాండ్లు, మన్నే యాదగిరి, శ్రీనివాస్ గౌడ్ కుమ్మరి విఠల్ మల్లేశం, నర్సింలు పాల్గొన్నారు.

# అర్హులైన అందరికీ రైతు భరోసా ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు తప్పనిసరి వస్తాయి...

- తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి
- రేషన్ కార్డులో తల్లితండ్రుల పేరు ఉండి పిల్లల పేర్లు నమోదు కాని రేషన్ కార్డులు 1243 రేషన్ కార్డుల దరఖాస్తులు వచ్చాయి
- మండల వ్యాప్తంగా కొత్త రేషన్ కార్డులు 342 దరఖాస్తులు వచ్చాయి
- త్వరలో మండల వ్యాప్తంగా గ్రామాలలో గ్రామసభలు నిర్వహిస్తాం
- ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికి రైతు భరోసా ఇందిరమ్మ



ఇల్లు రేషన్ కార్డులు తప్పనిసరి అందిస్తాం

**మనోహరాబాద్, జనవరి 19 ( ప్రజా జ్యోతి )** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల వ్యాప్తంగా సర్వే నిర్వహించగా అందులో కొంతమంది 10 సంవత్సరాలుగా మీ సేవల ద్వారా రేషన్ కార్డులో తల్లిదండ్రుల పేర్లు ఉండి పిల్లల పేర్లు లేకపోవడంతో నమోదు చేసుకున్న రేషన్ కార్డులు 1243 దరఖాస్తులు వచ్చాయి. నూతనంగా నమోదు చేసుకున్న రేషన్ కార్డులు 342 దరఖాస్తులు అందాయని తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రైతు భరోసా ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందిస్తుందని ఆదివారం విలేకరుల సమావేశంలో తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. రైతులు అధైర్య పడొద్దు పంట పండిస్తున్న ప్రతి రైతుకు రైతు భరోసా పంట పండించేందుకు భూమి ఉన్న పండించలేకపోతున్న రైతుకు కూడా రైతు భరోసా వస్తుందని ఆయన తెలిపారు. మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలో గ్రామసభలు ఏర్పాటు చేసి ఎవరైనా ఉంటే వారికి గ్రామ సభ ద్వారా అందేలా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.

# 21 నుంచి గ్రామసభలు ప్రారంభం

- అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డులు....
- జారీ నిరంతర ప్రక్రియ
- దరఖాస్తులు చేసుకోని వారు అర్జీలు పెట్టుకోవచ్చు
- గ్రామ సభలకు విస్తృత ఏర్పాట్లు చేయాలి
- నిరంతర ప్రక్రియగా సంక్షేమ పథకాల అమలు
- క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ (ప్రజాజ్యోతి )** ఆదివారం మెదక్ మండలం పాతూర్ గ్రామంలో న్యూ రేషన్ కార్డ్ వెరిఫికేషన్ క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ పరిశీలించారు నూతన రేషన్ కార్డులు జారీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాలపై ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు రేషన్ కార్డుల జారీ ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతర ప్రక్రియని చివరి లబ్ధిదారుల వరకు అందిస్తామని పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందొద్దని తెలిపారు. ఇంతకుముందు జరిగిన సర్వేలలో ఎప్పుడు దరఖాస్తు ఇవ్వకపోయినా గ్రామ సభలో వాళ్ళ చేత కొత్త దరఖాస్తులు తీసుకోబడుతాయి. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యంగా వివరించారు. ఈ నెల 21 నుంచి 24వ తేదీ వరకు నిర్వహించనున్న గ్రామసభలలో వచ్చిన దరఖాస్తులను స్వీకరించడంతో పాటు ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలించాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారిచేసినట్లు ఆయన వివరించారు. ప్రస్తుతం రేషన్ కార్డ్ ల లబ్ధిదారుల జాబితా సామాజిక, ఆర్థిక, కుల, రాజకీయ సర్వే ఆదారంగా తయారు చేసిందని, ఇది తుది జాబితా కాదని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి 4 ప్రతిష్టాత్మక పథకాలను రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26వ తేదీ నుంచి అమలుకు శ్రీకారం చుట్టబోతుందని తెలిపారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలలో దరఖాస్తులను స్వీకరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా కూడా కొత్త రేషన్ కార్డులకు లేదా కొత్త సభ్యుల చేర్పులకై దరఖాస్తులు స్వీకరించాలని ఆయన స్పష్టం చేశారు. గతంలో స్వీకరించిన ప్రజాపాలన దరఖాస్తుల జాబితాలో అర్హులైన వారిని గుర్తించే ప్రక్రియ పురోగతిలో ఉన్నట్లు తెలిపారు. ఈనెల 26 ప్రారంభించనున్న నాలుగు పథకాలపై 21వ తేదీ నుండి ప్రారంభమయ్యే గ్రామసభల్లో ప్రజా అభిప్రాయలు, ఫీడ్ బ్యాక్ తీసుకోవడంతో పాటు గ్రామ సభలు, ప్రజా పాలన సేవా కేంద్రాలలో కొత్తగా తీసుకున్న దరఖాస్తులు, ఎంపిడిఓ కార్యాలయాల్లో ఇప్పటికే ఉన్న దరఖాస్తులను పరిశీలించిన తర్వాత మాత్రమే అర్హులైన లబ్ధిదారుల తుది జాబితాను ప్రకటించడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఇంటి స్థలం ఉన్నవారు, ఇంటిస్థలం లేని వారి రెండు జాబితాలను గ్రామ సభలలో ప్రదర్శించాలని, అలాగే కొత్తగా గ్రామ సభలలో వచ్చే దరఖాస్తులను కూడా పరిశీలించాలని ఆయన సూచించారు. జిల్లాలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ రేషన్ కార్డులను ఇవ్వడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. రేషన్ కార్డులు జారీకి అర్హుల నుండి దరఖాస్తులు స్వీకరించు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని ఆయన తెలిపారు. వ్యవసాయ యోగ్యమైన భూములకు రైతు భరోసా అందించడం జరుగుతుందని అన్నారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతి భూమికి రైతు భరోసా పథకం కింద ప్రతి సీజన్కు 6000/- రూపాయలు చొప్పున సంవత్సరానికి 12,000/- రూపాయలు ప్రతి ఎకరానికి ఇవ్వబడుతుందని చెప్పారు. ప్రతి నిరుపేద భూమిలేని కుటుంబము 2023 - 24 సంవత్సరానికి 20 రోజుల ఉపాధి హామీ పని చేసి ఉంటే ఆ కుటుంబానికి ప్రతి సీజన్కు 6000/- రూపాయలు చొప్పున సంవత్సరానికి 12,000/- రూపాయలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం క్రింద ఇవ్వబడుతుంది. గతంలో వివిధ ప్రాజెక్టులకు, రహదారులకు, ఇతర ప్రభుత్వ అవసరాలకు ప్రభుత్వం సేకరించిన భూములు, రియల్ ఎస్టేట్ భూములు, తదితర వ్యవసాయానికి పనికిరాని భూముల వివరాలను క్షేత్రస్థాయిలో విచారణ టీములు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ, రెవిన్యూ అధికారులు సంయుక్తంగా రైతు భరోసాకు అర్హులైన లబ్దిదారులను గుర్తించాలన్నారు. ఈ నెల 21 వ తేదీ నుండి 24 వ తేదీ వరకు నిర్వహించనున్న గ్రామ సభలకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ కార్యక్రమాన్ని ఎలాంటి పొరపాటు లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. సమస్యాత్మక ప్రాంతాలలో ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని ఆయన స్పష్టం చేశారు.

# బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం



**అందోల్, జనవరి19 (ప్రజా జ్యోతి):**బజరంగ్దళ్ మరియు విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఈ ఆదివారం మాసాన్ పల్లి గ్రామంలో సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ హిందూ సమాజంలో నెలకొని ఉన్న స్తబ్దతను తొలగించే దిశగా బజరంగ్దళ్, విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. అందులో భాగంగా అందోలు లోని ప్రతి గ్రామంలో వారంలో ఒకరోజు హనుమాన్ చాలీసా సామూహిక పారాయణం అనే కార్యక్రమంలో భాగంగా ఈరోజు మాసాన్ పల్లిలో హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించగా కార్యక్రమంలో గ్రామంలోని యువత, పెద్దలు, పిల్లలు భారీ ఎత్తున పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారన్నారు. వారంలో ఏదో ఒక రోజు కచ్చితంగా హనుమాన్ చాలీసా సామూహిక పారాయణం చేయడం ద్వారా హిందూ సమాజం సంగటితం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేసారు. హిందువుల ఐక్యతను చాటే దిశగా తమ కృషి ఉంటుందని అందుకు అనుగుణంగా ఆ కార్యచరణ రూపొందించి అమలుపరుస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బజరంగ్ దళ్ జిల్లా సంయోజక్ ప్రభు కుమార్ గౌడ్, జోగిపేట ప్రఖండ ప్రముఖ్ సున్నపు శ్రీకాంత్, మండల్ సురక్ష ప్రముఖ్ రాకేష్, ప్రవీణ్ రెడ్డి, దత్తు, పాండు, మండల బజరంగ్ దళ్ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, విశ్వహిందూ పరిషత్ మరియు బజరంగ్దళ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**అందోలు, జనవరి19 (ప్రజాజ్యోతి):** అందోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2000-01 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం స్థానిక ప్రభుత్వ పాఠశాల ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులందరూ పాల్గొని ఒకరిని ఒకరు కలుసుకుని చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన పూర్వ గురువులు హెచ్ఎం చంద్రమౌళి, ఉపాధ్యాయులు శేఖర్, మల్లారెడ్డి, మచ్చేందర్, జ్ఞానుబా, పాపయ్య, హరి శ్రీకృష్ణ, మల్లయ్య, గోదాదేవి, వెంకటేశం, సూర్య ప్రకాష్, రమేష్ లను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సుధాకర్, విజయ్, భాగయ్య, లక్ష్మీ ప్రసన్న, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే క్రాంతి

**అందోలు, జనవరి19 (ప్రజాజ్యోతి):**2025 సంవత్సర నూతన క్యాలెండర్ ను అందోలు నియోజకవర్గ మాజీ ఎంఎల్ఎ చంటి క్రాంతి కిరణ్ ఈ ఆదివారం ఆవిష్కరించారు. బిఆర్ఎస్ నాయకులు జహంగీర్ ఖాన్, ఇమ్రాన్ ఖాన్ తయారు చేయించిన క్యాలెండర్ ను జోగిపేటలోని పార్టీ కార్యాలయం వద్ద మాజీ ఎంఎల్ఎ ఆవిష్కరించారు. పార్టీ క్యాలండర్ వేయించిన జహంగీర్ ఖాన్, ఇమ్రాన్ ఖాన్ లను క్రాంతి ప్రత్యేకంగా అభినందించారు. పార్టీని ప్రజలకు చేరువ చేయడంలో ఏ చిన్న అవకాశం అయినా సద్వినియోగం చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేస్నరు. కార్యక్రమం లో డిసిసిబి మాజీ వైస్ చైర్మన్ శ్రీ పి. జైపాల్ రెడ్డి, మాజీ ఎఎంసీ చైర్మన్ డి బి నాగభూషణం, బిఆర్ఎస్ నాయకులు చాపల వెంకటేశం, సార శ్రీధర్, ఖాజా పాషా, బీర్ల శంకర్, ఖలీల్, సాయి కుమార్, చంటి అనీల్ పాల్గొన్నారు.

# నేడు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరు కావాలి

దాడులకు పాల్పడ్డ వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్

జిల్లా అధ్యక్షులు సుంకరి కృష్ణ



**మెదక్ (ప్రజాజ్యోతి )** జిల్లా లోని ఉపాధ్యాయులందరూ సోమవారం నాడు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై నిరసన తెలిపాలని మెదక్ జిల్లా పి ఆర్ టి యు అధ్యక్షులు సుంకరి కృష్ణ ఆదివారం నాడు ప్రకటనలో తెలిపారు. పిఆర్ టియు రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు జిల్లాలోని ఉపాధ్యాయులందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరు కావాలన్నారు. మెదక్ జిల్లా కేంద్రంలో ఆయన మాట్లాడుతూరంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కంబాలపల్లి రాములు పై డిసెంబర్ 23 న కొందరు వ్యక్తులు పాఠశాలలోకి చొరబడి విచక్షణ రహితంగా మూకదాడికి పాల్పడ్డారు. ఈ దాడులకు పాల్పడ్డ వారి పైన చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నిరసనగా జనవరి 20 న పాఠశాల లకు నల్ల బ్యాడ్జీలు ధరించి హాజరుకావాలని రాష్ట్ర శాఖ నిర్ణయించినదని ఆయన తెలిపారు. వివిధ సందర్భాల్లో పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులపై జరుగుతున్న దాడులను ముక్తకంఠంతో ఖండించారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులకు రక్షణ చర్యలు చేపట్టాలని, పాఠశాలలను కుల మత, వర్గ రహిత కేంద్రాలుగా ఉండేట్లు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని అన్ని రకాల పాఠశాలల్లో పని చేస్తున్న టీచర్లు ఈనెల 20న నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరుకావాలని ఆయన కోరారు.

# నూతన రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకోవాలి

మేధాపల్లి తాజా మాజీ సర్పంచ్ పరమేశ్వర్ పాటిల్



**జహీరాబాద్, జనవరి 19( ప్రజా జ్యోతి న్యూస్ ) :** సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం మేధాపల్లి తాజా మాజీ సర్పంచ్ పరమేష్ పటేల్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ మేధపల్లి గ్రామంలో 23.01.2025 నా గ్రామ సభ నిర్వ హించడం జరుగుతుంది. ఇట్టి సభలో నూతన రేషన్ కార్డు జారీ ప్రక్రియ మరియూ ఇదివరకు దారకస్తూ చేసుకొని రాని వారు అసలే దరఖాస్తు సైతం చేసుకొని వారు కుడా ఈ సభలో చేసుకోవచ్చు. అని మండల అదికారుల ఆదేశాల మేరకు ప్రజపాలనలో దరకాస్తు చేసుకొని ఇతర పథకాలకు కుడా చేసుకునే అవకాశం ఉన్నది కావున గ్రామ ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# రేషన్ కార్డ్స్ దరఖాస్తు స్వీకరణ




**జహీరాబాద్, జనవరి 19( ప్రజా జ్యోతి న్యూస్ )** జిల్లా కలెక్టర్ సంగారెడ్డి ఆదేశముల మేరకు ఝరాసంగం మండలములోని వివిద గ్రామాల ప్రజలకు తెలియ జేయునదెమనగా రేషన్ కార్డ్స్ లేని ప్రతి ఒక్క కుటుంబము నకు రేషన్ కార్డ్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం ఇచ్చిన లిస్టుతో పాటుగా గతంలో మీ-సేవ ద్వారా ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న 2,626 మంది దరఖాస్తులను జిల్లా కలెక్టర్ (పౌరసరఫరా) సంగారెడ్డి పంపడము జరిగినది. వాటిని క్షేత్ర స్తాయి బృందాలు పరిశీలిస్తున్నాయి. పరిశీలన చేసి అర్హతలు ఉన్నవారి పేర్లను గుర్తిస్తాము. ఇట్టి పేర్లను గ్రామ సభలో చదవడము జరుగుతుంది. ఇట్టి ప్రక్రియ ద్వారా ఇంకా ఎవ్వరైన లబ్ది దారులు మిగిలిపోయి వున్నచో వారి దరఖాస్తులను కూడా గ్రామ సభలో తీసుకోవడము జరుగుతుంది. ఒక రిజిస్టర్ లో నమోదు చేయడము జరుగుతుంది. ఆర్హులైన ప్రతి ఒక్క కుటుంబమునకు రేషన్ కార్డ్ ఇవ్వడము జరుగుతుంది. అట్లాగే ప్రమా ఎరేస్ అయిక వారు, దరాకాస్తులు చేసుకోవచ్చు.

# రైతులను దగా చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

మాజీ తాజా సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి



**జహీరాబాద్, జనవరి 19( ప్రజా జ్యోతి న్యూస్ ) :** ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఝరాసంగం మండల నర్సాపూర్ గ్రామానికి చెందిన మాజీ తాజా సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... గత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రైతుబంధును రైతు భరోసాగా మార్చి ఎకరాకు సంవత్సరానికి రూ.15000 ఇస్తామని హామీ ఇచ్చి నేడు రూ.12000 ఇస్తామని ప్రకటించి ఒక పంట రైతు బంధును ఎగ్గొట్టి 6000 ఇస్తామని ప్రకటించడం రైతులను దగా చేయడం కాదా అంతే కాకుండా ఒకే విడతలో రుణమాఫీ చేస్తామని నాలుగు విడత లుగా సగం రుణమాఫీ చేయడం రైతులను దగా చేయడం కాదా నాలుగో విడత డబ్బులు ఇప్పటికీ వరకు బ్యాంకు లో జమ కాకపోవడం రైతులను దగా చేయడం కాదా ఇలా ప్రతి విషయంలో రైతులను దగా చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం దగా చేస్తుందన్నారు.

## శ్రీ చిత్తారమ్మ దేవస్థానంలో మూల మంత్రజపము, దేవతాహెూమాలు,పూర్ణాహుతిలో కుటుంబ సమేతంగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్ జనవరి 19(ప్రజా జ్యోతి )

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారంలో శ్రీ శ్రీ చిత్తారమ్మ తల్లిని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ వారి కుటుంబ సభ్యులతో కలిసి మూలమంత్ర జపము, దేవతహెూమాలు, పూర్ణాహుతి పూజలో పాల్గొన్నారు..
అనంతరం వారు వేద పండితుల అర్చనల మధ్య శ్రీ చిత్తారమ్మ తల్లి ఆశీస్సులు తీసుకున్నారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ... చిత్తారమ్మ దేవి 50వ స్వర్ణోత్సవాల జాతరలో భక్తులు అధిక సంఖ్యలో రావడం చాలా సంతోషంగా ఉందన్నారు... రానున్న రోజుల్లో చిత్తారమ్మ దేవి జాతర రాష్ట్రం నలుమూలల తెలిసేలా ప్రయత్నం చేస్తానన్నారు..

## ప్రజా స్ఫూర్తి తెలుగు దినపత్రిక వారి నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



కుత్బుల్లాపూర్ జనవరి 19(ప్రజా జ్యోతి )

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో ప్రజాస్ఫూర్తి తెలుగు దినపత్రిక వారు రూపొందించిన నూతన సంవత్సరం 2025 క్యాలెండర్ ను ఆవిష్కరించిన మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, కోలుకుల జగన్, కౌన్సిలర్ సాయి యాదవ్, టి యూ డబల్యూ జ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు, ఎడిటర్ గడ్డమీది బాలరాజు, కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి సాయిబాబా, నిజాంపేట కో-ఆప్షన్ సలీం, నాయకులు చంద్రగిరి సతీష్, జగన్ నాయక్, టి యూ డబల్యూ జ్ సభ్యులు రిపోర్టర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జున ఆశీస్సులు అందరికీ ఉండాలి కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తుంది



కుత్బుల్లాపూర్ జనవరి 19(ప్రజా జ్యోతి )

జగదిరిగుట్ట పోలాల బస్తి శ్రీ మల్లికార్జున కళ్యాణం కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కళ్యాణ ఉత్సవంలో కాంగ్రెస్ నాయకులు ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్ మాట్లాడుతూ పొలాల బస్తి మల్లికార్జున్ దేవాలయం కమిటీ ఐక్యంగా ఉండి చక్కటి దేవాలయం నిర్మించి భగవంతుని ప్రజలకు అందించినందుకు అభినందనలు తెలియజేశారు శ్రీ మల్లికార్జున ఆశీస్సులు అందరిపై ఉండాలని కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రజాపాలన అన్ని వర్గాలకు అందుబాటులో ఉంటుందని ప్రజలందరూ దేవుని దయవలన సుఖశాంతులతో ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో ఇవ్వలే కమిటీ మెంబర్స్ సుజిత్ దినేష్ రాకేష్ కృష్ణ మధు కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం-



శంకర్పల్లి డిసెంబర్ 19( ప్రజా జ్యోతి )

19 సంవత్సరాల తర్వాత జీవితంలో స్థిరపడి ఒకే వేదికపై అందరూ చిన్ననాటి తరగతిగది చిలిపి చేష్టలను నెమరు వేసుకున్నారు.రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలం దోబీపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005-06 సంవత్సరంలో పదవ తరగతి చదివి తదనంతరం వారి వారి వృత్తి ఉద్యోగాలలో స్థిరపడిపోయారు. వారంతా ప్రస్తుతం ఒకే వేదికపై కలుసుకొని తమ చిన్ననాటి అనుభవాలను వేదికపై పంచుకున్నారు. పాఠశాలలోని తరగతి గదిలో జరిగిన సంఘటనలను పూర్వ ఉపాధ్యాయులు,పూర్వ విద్యార్థుల సమక్షంలో వారి వారి అభిప్రాయాలను పంచుకున్నారు. ఆనందంగా గడిపారు.19 సంవత్సరాల అనంతరం ఇలా అందరూ ఒకే వేదికపై కలుసుకోవడం సంతోషంగా ఉందని వారి వారి అభిప్రాయాలలో వెలి బుచ్చారు. అప్పట్లో ఉపాధ్యాయులుగా పనిచేసిన కొందరు మాట్లాడుతూ19 సంవత్సరాల తర్వాత ఒకే వేదికపై కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు.

# నిరంతర ప్రక్రియగా సంక్షేమ పథకాల అమలు

**అర్హులందరికీ రేషన్ కార్డులు, ఇతర పథకాలు వర్తింపు**

**కలెక్టర్లతో వీ.సీలో మంత్రులు, సీ.ఎస్ వెల్లడి**

**ఇప్పటివరకు దరఖాస్తులు చేసుకోని వారు గ్రామ సభలలో అర్జీలు సమర్పించవచ్చని స్పష్టీకరణ**







సంగారెడ్డి, జనవరి 19, ప్రజాజ్యోతి న్యూస్ ప్రతినిధి : గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 26 నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాలను రాష్ట్రంలోని అర్హులైన ప్రతి కుటుంబానికి వర్తింపజేస్తామని మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి స్పష్టం చేశారు. శనివారం రాత్రి రాష్ట్ర సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. ఆహార భద్రత (రేషన్) కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు నిరంతర ప్రక్రియగా అమలు చేయడం జరుగుతుందని మంత్రులు స్పష్టం చేశారు. ఇప్పటికే ప్రజాపాలన కార్యక్రమం ద్వారా ఆయా పథకాల కోసం ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని గుర్తు చేశారు. వాటికి సంబంధించి ప్రతి రెవెన్యూ గ్రామంలో అధికార బృందాలు క్షేత్రస్థాయి పరిశీలన జరుపుతున్నాయని అన్నారు. ఇంకనూ ఎవరైనా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు తదితర పథకాల కోసం దరఖాస్తు చేసుకోనట్లయితే, అలాంటి వారు కూడా ప్రస్తుతం దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించనున్న గ్రామ సభలలో కూడా అర్జీలు సమర్పించవచ్చని తెలిపారు. ప్రజాపాలన సేవా కేంద్రాలలోనూ, మీసేవ కేంద్రాలల్లో ను, గ్రామ సభలోనూ సంక్షేమ పథకాల కోసం దరఖాస్తులు అందించవచ్చని సూచించారు. ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా పరిశీలిస్తూ, అర్హత కలిగిన వారందరికీ ప్రభుత్వం ఆయా సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరుస్తుందని మంత్రులు స్పష్టం చేశారు. ఈ విషయంలో ప్రజలు ఎలాంటి అనుమానాలకు లోను కావాల్సిన అవసరం లేదని భరోసా కల్పించారు. ప్రజాపాలన కార్యక్రమం సందర్భంగా రేషన్ కార్డులు, ఇతర పథకాల కోసం తెల్ల కాగితాలపై వచ్చిన దరఖాస్తును సైతం పరిశీలించి, అర్హులకు ప్రయోజనం చేకూరుస్తామని వెల్ల డించారు. అర్హులైన చిట్ట చివరి వ్యక్తికి కూడా సంక్షేమ పథకాలు వర్తింపజేసే కార్యక్రమం నిరంతరంగా కొనసా గుతూనే వుంటుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఇటీవల జరిపించిన సామాజిక, ఆర్థిక సర్వేలోనూ రేషన్ కార్డులు అవసరం ఉన్న కుటుంబాలను గుర్తించడం జరిగిందని తె లిపారు. తమకు ఆహార భద్రత కార్డు రాలేదని ప్రజలు ఎ వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రాష్ట్రంలో అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు, ఇతర పథకాలు అ ందజేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, అసత్య ప్ర చారాలను ప్రజలు నమ్మొద్దని మంత్రులు వివరించారు. ఆయా సంక్షేమ పథకాల కింద దరఖాస్తులు చేసుకునే వారి నుండి అర్జీలు స్వీకరించేలా అవసరమైన చర్యలు తీసుకో వాలని కలెక్టర్లకు మంత్రులు, సీ.ఎస్ సూచించారు. ఎలాంటి గందరగోళం, తప్పిదాలకు తావు లేకుండా గ్రామ సభలు సజ ావుగా జరిగేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రైతు భరోసా పథకానికి వ్యవసాయ యోగ్యం కానీ భూములను గుర్తించడానికి నియమించిన విచారణ టీములు వ్యవసాయ యోగ్యం కానీ భూముల వివరాలు పక్కాగా నమో దు చేయాలని వీసీలో మంత్రులు ఆదేశించారు. వ్యవసాయ అధికారులు, తహసీల్దార్లు సమన్వయంతో పని చేసి నివేదిక ఇవ్వాలని సూచించారు.వ్యవసాయ శాఖ అధికారుల వద్ద పంట సాగు వివరాలు, తహసీల్దార్ల వద్ద నాల భూముల కన్వర్షన్ వివరాలు పరిశీలన చేయాలని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్క రైతుకు రైతు భరోసా అమలవుతుందని తెలిపారు.పేదలకు ఇందిరమ్మ ఇండ్లు పంపిణీలో ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరిస్తుందని అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు. దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థుల వివరాలను గ్రామసభలు నిర్వహించి గ్రామ సభలో చర్చిస్తామని, దరఖాస్తు చేసుకోని వారికి కొత్తగా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందని, పేదవాని సొంతింటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రులు స్పష్టం చేశారు. గ్రామసభల వద్ద నీడ కోసం టెంట్, మంచి నీరు, కుర్చీలు వంటి సదుపాయాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతి గ్రామంలో తప్పకుండా గ్రామ సభ నిర్వహించి ప్రతి రోజు మంత్రులకు, పై అధికారులకు సమాచారం అందించాలని కలెక్టర్లకు సూచించారు.ఈ వీడియో సమీక్షలో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, జిల్లా అదనపు కలెక్టర్ లు చంద్రశేఖర్, మాధురి, జెడ్పి సీఈఓ జానకి రెడ్డి, డి ఏ ఓ శివప్రసాద్, డిపిఓ సాయి బాబా, హౌసింగ్ పీడీ చలపతిరావు, డి సి యస్ ఓ శ్రీనివాస్ రెడ్డి, సంగారెడ్డి ఆర్డీఓ రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## లక్ష డప్పులు, వేల గొంతుల బహిరంగా సభను విజయవంతం చేద్దాం





**- పరిగి నియోజకవర్గ ఎంఆర్పిఎస్ నాయకులు**

**పరిగి, జనవరి 19 (ప్రజాజ్యోతి):**మందకృష్ణ మాదిగ ఆద్వర్యంలో ఏబిసిడి వర్గీకరణ అమలు చేయాలని కోరుతూ ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరిగే 'లక్ష డప్పులు, వేల గొంతుల బహిరంగా సభను విజయవంతం చేయలని పరిగి నియోజకవర్గ ఎంఆర్పిఎస్ నాయకులు కోరారు. ఈ సందర్భంగా ఆదివారం పరిగి పట్టణము లోని యస్ గార్డెన్ లో విధి విధానాలను చర్చించడానికి సమావేశం ఏర్పాటు చేశారు. పరిగి నియోజకవర్గంలోని ఏడు మండలాల్లోని, ఉపాధ్యాయ సంఘాలు, ఉద్యోగా సంఘాలు, మాదిగ మేదావులు, మాదిగ ప్రజా ప్రతినిధులు అంబేద్కర్ విద్యార్థి సంఘ నాయకులు, అన్ని రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, ఎంఆర్పిఎస్ కార్యకర్తలు అందరూ పాల్గొని మీ అమూల్యమైన సలహాలు, సూచనలు ఇవ్వాలని వీలు కల్పించుకొని హాజరు కావాలని పరిగి నియోజకవర్గ ఎంఆర్పిఎస్ నాయకులు కోరారు.

## కేసారం గ్రామాలలో పారిశుద్ధం పారిశుభ్రత పాటించాలి

**వాటర్ షెడ్ చైర్మన్ లాయక్ అలీ**





**మోమిన్ పెట్ జనవరి 19 (ప్రజా జ్యోతి) :** గ్రామాలలో పారిశుధ్యం పరిశుభ్రత పాటించాలని వాట ర్ షెడ్ చైర్మన్ లాయక్ అలీ పేర్కొన్నారు ఆదివారం మోమిన్ పెట్ మండల పరిధిలోని కేసారం గ్రామంలో నాబార్డ్ ఆధ్వర్యం లో పారిశుధ్యం పరిశు భ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో పారిశుధ్యం పరిశు భ్రత పాటించాలని సూచించారు రాష్ట్రం దేశం జిల్లా మండలం గ్రామాలలో ప్రజలు పారిశుద్ధం పరిశుభ్రత పాటించే విధంగా ఉండాలని ఆయన అన్నారు గ్రామం శుభ్రంగా ఉన్నప్పుడే ప్రజలకు ఆరోగ్యంగా ఉంటారని ఆయన అన్నారు గ్రామాలలో ప్రజలు ఎక్కడబడితే అక్కడ కాదు వంట చేసే వ్యర్థ పదార్థాలు కాలువలలో రోడ్ల పైన వేయకూడదని అన్నారు అలా వేస్తే గ్రామాలలో దోమలు ఈగలు ఎక్కువగా తయారయ్యి అనారోగ్యానికి గ్రామాల ప్రజలు గురి అవుతారని అన్నారు ఇంట్లో వాకిట్లో రోడ్లపైన చెప్తే కాగితాలను వేయకుండా చూసుకునే బాధ్యత గ్రామ ప్రజలపై ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో వాటర్ షెడ్ నెంబర్ నర్సింలు గ్రామస్తులు చంద్రయ్య అనిల్ రాజు శ్రీనివాసు వాటర్ షర్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## అర్హులందరికీ రేషన్ కార్డు

**- గ్రామ సభల్లోనూ దరఖాస్తు తీసుకుంటాం**

**- రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ**

**- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**వికారాబాద్ ప్రతినిధి, జనవరి19(ప్రజా జ్యోతి):** అర్హత ఉన్న వారందరికీ రేషన్ కార్డు అందజేస్తామని, రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సూచించిన మేరకు రేషన్ కార్డు జారీకి సంబంధించి అర్హత ఉన్న చివరి వ్యక్తి వరకు కార్డులు అందజేస్తామని కలెక్టర్ అన్నారు. గ్రామ సభల్లో, వార్డుల్లో, ప్రజాపాలన సేవా కేంద్రాల్లో దరఖాస్తులు సమర్పించిన వాటిని పరిశీలించి అర్హులకు రేషన్ కార్డులు జారీ చేస్తామని ఆయన పేర్కొన్నారు. ప్రజాపాలన ఫారములతో పాటు ఇచ్చిన దరఖాస్తులను కూడా పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు. కుటుంబంలో విభజన అయినవారు కొత్త కార్డు కావాలని తీసుకున్న దరఖాస్తును కూడా పరిశీలిస్తామన్నారు. గతంలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను కూడా పరిశీలిస్తామని అన్నారు. ఇదివరకు ఎప్పుడూ దరఖాస్తు సమర్పించకపోయినా గ్రామాలు, వార్డుల్లోకి వచ్చే అధికారులకు ప్రజలు తమ దరఖాస్తులు ఇవ్వాలని ఆయన సూచించారు. ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకుని ప్రజాపాలన ఆన్ లైన్ లో రాని వారు కూడా గ్రామ సభల్లో, ప్రజా పాలన సేవ కేంద్రాల్లో ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు.



## జన్వాడ గ్రామ కురువ సంఘం-1 అధ్యక్షులుగా బొంగు మల్లేష్



శంకర్ పల్లి జనవరి 19( ప్రజా జ్యోతి)

శంకర్పల్లి మండల పరిధిలోని జనవాడ గ్రామంలో కురువ సంఘం-1ఎన్నిక నూతన కమిటీ కురవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించగా గ్రామంలో ఉన్న కురువ సభ్యులు కలసి బొంగు మల్లేష్ యాదవ్ ని అధ్యక్షునిగా నియమించారు, వైస్ ప్రెసిడెంట్ బి సాయికుమార్, కాట్నే శివకుమార్,కార్యదర్శి బోజిన మహేందర్, క్యాషియర్ జి శ్రీకాంత్, నిర్వాహకుడు బి రవీందర్, సలహాదారులు కె ఐయిలయ్య, బి యాదయ్య, ఈ రామచంద్ర,కే మల్లేష్, బి యాదయ్య, కురువ సంఘ పెద్దలు ప్రతిపాదించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మల్లేష్ మాట్లాడుతూ తనపై పెట్టిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని లోటు రాకుండా క్రమశిక్షణగా నడుచుకుంటామని సంఘం అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. జొన్నవాడ గ్రామ కురువ సంఘ%శీ% సభ్యులకు పెద్దలకు పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు.

## చిత్తారమ్మ దేవి అమ్మవారి దయతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి





**కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి**

కుత్బుల్లాపూర్ జనవరి 19(ప్రజా జ్యోతి )

125 - గాజుల రామారం డివిజన్ చిత్తారమ్మ దేవాలయంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న దేవాలయ స్వర్ణోత్సవ వేడుకల కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కుత్బుల్లాపూర్ నియోజక్కవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి చిత్తారమ్మ దేవి అమ్మవారి దయతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో , సుఖ సంతోషాలతో , అష్టైశ్వర్యాలతో జీవించాలన్నార అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కూన అంతయ్య గౌడ్, కోలన్ శ్రీనివాస్ రెడ్డి ,డీసీసీ ఉపాధ్యక్షులు శ్రవణ్ కుమార్ , సిద్దనోల సంజీవరెడ్డి ,పాలకృష్ణ ,రాజేందర్ రెడ్డి ,బల్ రెడ్డి అవిజె హన్మంతు ,శ్రీధర్ వర్మ , శ్రీకాంత్,వేణు గౌడ్ నరేందర్ రెడ్డి , డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డ్ లిస్టులో పేరు లేనివారు గ్రామపంచాయతీలో దరఖాస్తు చేసుకోండి

- ఐదు నుండి పది రోజుల్లోపే రేషన్ కార్డు అందజేస్తాం
- రేషన్ కార్డుల దరఖాస్తులు నిరంతర ప్రక్రియ
- ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు



**సుల్తానాబాద్ జనవరి 19 (ప్రజా జ్యోతి) :** రేషన్ కార్డు లిస్టులో పేరు లేని వారు గ్రామపంచాయతీలో దరఖాస్తు చేసుకోండి ఐదు నుండి పది రోజు లోపు రేషన్ కార్డు అందజేస్తాం రేషన్ కార్డు నిరంతర ప్రక్రియని ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు ఆదివారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని యశోద నరహరి ఫంక్షన్ హాల్ లో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి పాత్రికే సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజల ఆలోచన మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు పరచడంలో చిత్తశుద్ధితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు వెళుతుంటే ప్రతిపక్ష టిఆర్ఎస్, బిజెపి,లు ప్రభుత్వంపై అక్కసు వెళ్లగక్కుతున్నాయని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. గత 10 సంవత్సరాల కాలంలో బీ.ఆర్.ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఏ ఒక్క హామీని అమలు పరచలేదని కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నపుడు అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో అడిగిన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డును అందించారని బి.ఆర్.ఎస్ పాలనలో ఏ ఒక్కరికి రేషన్ కార్డు అందించిన పాపాన పోలేదని పేర్కొన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో కొత్త కార్డులు అర్హులైన వారందరికీ అందించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని సంక్షేమ పథకాలను అమలు పరుస్తుంటే హరీష్ రావు కేటీఆర్ తెల్లారి లేచింది మొదలు ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నాలు చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీరికి తోడు బిజెపి అని అన్నారు. కుటుంబ ఆర్థిక స్థితి గతుల పైన అధికారులు స్వయంగా గ్రామాల్లోకి వచ్చి ఇల్లు ఇల్లు తిరుగుతూ బీసీ ఎస్సీ ఎస్టీ లపై సమగ్ర సర్వే చేస్తున్నారని రాష్ట్రంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రేషన్ కార్డులో పేరు నమోదులు, తీసివేతలు చేపడుతున్నారని తెలిపారు. 18 లక్షల 515 మంది గతంలో రేషన్ కార్డుకు దరఖాస్తు చేసుకున్నవారు ఉన్నారని 12,07,558 మంది రేషన్ కార్డుల పెండింగ్లో ఉన్నాయని పేర్కొన్నారు. 10 ఎకరాల లోపు ఉన్న వారికి ఏడున్నర ఎకరాల పుష్కి మూడున్నర ఎకరాల తరి ఉన్న రైతులకు రేషన్ కార్డులు ప్రభుత్వం అందిస్తుందని దాదాపు పేదలందరికీ రేషన్ కార్డులు అందుతాయి అన్నారు. 12 సంవత్సరాల కాలంగా పెళ్లి అయిన నూతన దంపతులకు రేషన్ కార్డులు అందించిన పాపాన పోలేదని ప్రస్తుతం తాము ఆ దంపతులకు రేషన్ కార్డులను అందిస్తున్నామని పేర్కొన్నారు. జనవరి 26 నుండి రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజలకు అందించేందుకు కృషి చేస్తుందన్నారు. గగ్గోలు పెడుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు రాస్తారోకోలు ధర్నాలు చేస్తుందో తెలియడం లేదని, ఇందిరమ్మ ఇండ్లు రైతులకు భరోసా, రైతు కూలీలకు నెలకు వెయ్యి రూపాయలు చొప్పున ఏడాదికి రూ.12 వేలు ఇచ్చేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చినందుకు గగ్గోలు పెడుతుందా అర్థం కావడంలేదని అన్నారు. 10 సంవత్సరాల కాలంలో ఒక్క ఇల్లు ఇచ్చిన దాఖలాలు లేవని ఎద్దేవా చేశారు. ప్రస్తుతం ఇందిరమ్మ ఇల్లు స్థలం ఉన్న ప్రతి ఒక్క నిరుపేదకు అందిస్తామని అనంతరం ప్రభుత్వమే స్వయంగా ఇంటి స్థలం అందించి ఇల్లు నిర్మాణం చేసి ఇస్తుందని తెలిపారు. 29 రాష్ట్రాలలో రైతు కూలీలకు నెలకు ?1000 ఇచ్చిన దాఖలాలు ఏ రాష్ట్రంలో లేవని దేశవ్యాప్తంగా అది ఒక తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్నారని పేర్కొన్నారు. రేషన్ కార్డు రాలేదని ఏ ఒక్కరు ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని గ్రామ సభలలో రేషన్ కార్డులకు దరఖాస్తులు చేసుకుంటే అతి త్వరలో రేషన్ కార్డు అందించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఒక్క ప్రభుత్వ ఉద్యోగులకు తప్ప ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు వస్తుందని తమ ప్రభుత్వ ప్రజాప్రతినిధుల బాధ్యత అని హామీ ఇచ్చారు. ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్న మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకున్న ప్రతి అర్హుడికి కార్డు అందించడమే లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు మినుపాల ప్రకాష్ రావు, ఈర్ల స్వరూప, కేడీసీసీ జిల్లా డైరెక్టర్ శ్రీగిరి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సారయ్య గౌడ్, సాయిరి మహేందర్, ధన నాయక్ దామోదర్ రావు,వేగోళం అబ్బయ్య గౌడ్,చిలుక సతీష్,చీకట్ల మొ ండయ్య, కల్లేపల్లి జానీ,పన్నాల రాములు, అమీర్ శెట్టి రాజలింగం, బిరుదు కృష్ణ, ముత్యాల రవీందర్,తిరుపతి, మేకల పోచం, దున్నపోతుల రాజయ్య చింతల రాజు ,ప్రే మ్ చందర్ రావు, రఫీక్, నల్లవెల్లి ప్రభాకర్, గుండా ముం ళి, గాదాసు రవీందర్, కుమార్ కిషోర్, ఈర్ల శేఖర్, లక్ష్మణ్, శోభ ల తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మొదటి ప్రాధాన్యతగా ఓటు వేసి నన్ను గెలిపించండి





### ఉద్యోగుల,నిరుద్యోగుల సమస్యలు తెలిసిన వ్యక్తిని
### పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డా.ప్రసన్న హరికిృష్ణ అసిస్టెంట్ ప్రొఫెసర్ (రిజైన్డ్)

**కరీంనగర్ బ్యూరో, జనవరి 19, (ప్రజాజ్యోతి) :** నగరంలోని మెదక్,నిజా మా బాద్ ,అదిలాబాద్,కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డా. ప్రసన్న హరిక్రిష్ణ అసిస్టెంట్ ప్రొఫెసర్ (రిజైన్డ్) ఆదివారం పద్మనగర్ లో ఉన్న మార్క్ ఫెడ్ గ్రౌండ్ మార్నింగ్ వాకర్స్ తో కలసి ముఖాముఖి నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రసన్న హరికృష్ణ మాట్లాడుతూ ఉద్యోగుల, నిరుద్యోగుల సమస్యలు తెలిసిన వ్యక్తి గా తెలంగాణ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ను విడుదల చేయడం లో కృషి చేశానని తెలిపారు.ఉద్యోగుల, నిరుద్యోగుల ఆకాంక్షలను నెరవేర్చడానికి తన 19 ఏళ్ల సర్వీస్ ను వదులుకొని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ గా మీ ముందుకు వస్తున్నానని అన్నారు.శాసన మండలి లో నిరుద్యోగుల గొంతుక నవుతానని,మార్చ్ లో జరగబోయే శాసన మండలి ఎన్నికల్లో మీలో ఒకడిగా,మీ వాడిగా,మీ కుటుంబ సభ్యుడిగా నన్ను ఆశీర్వదించి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎలక్షన్స్ లో నాకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి, మీకు తెలిసిన మిత్రులతో వేయించి నన్ను గెలిపిం చి,ఆశీర్వదించవలసిందిగా కోరుతున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్క్ ఫెడ్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ బాధ్యులు,ప్రసన్న హరిక్రిష్ణ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపుకు నిరంతరం కష్టపడతాం

### బిజెపి మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్





**సుల్తానాబాద్ జనవరి 19 (ప్రజా జ్యోతి) :** స్థానిక సంస్థ ఎన్నికల్లో గ్రామ గ్రామాలు తిరుగుతూ బిజెపి గెలుపుకు కృషి చేస్తామని బిజెపి మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ అన్నారు ఆదివారం ప్రధాని నరేంద్ర మోడీ ఏర్పాటుచేసిన మనకి బాత్ కార్యక్రమంలో సుల్తానాబాద్ పట్టణంలోని ఎస్సార్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు, అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ సంస్థాగత పర్వం 2024 లో భాగంగా పెద్ద సంఖ్యలో సభ్యత్వం చేయడం జరిగిందని అన్నారు.. అలాగే పెద్ద మొత్తంలో క్రియాశీలక సభ్యత్వం జరిగిందన్నారు, సభ్యత నమోదు కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ నాయకులకు కార్యకర్తలకు కార్యకర్తలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు... సుల్తానాబాద్ మండల పార్టీ అధ్యక్షునిగా నాకు అవకాశం ఇచ్చిన పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటి ఎంపీపీ జడ్పీటీసీ స్థానాలను కైవసం చేసుకుంటామని అందరిని కలుపుకుని పార్టీని ముందుకు తీసుకు వెళ్తామని తెలిపారు... ఈ సందర్భంగా మండల అధ్యక్షుడుగా నూతనంగా ఎన్నికైన కందుల శ్రీనివాసు ను నాయకులు కార్యకర్తలు ఘనంగా సన్మానించారు... ఈ సమావేశంలో బీజేపీ నాయకులు మల్క భాగ్యలక్ష్మి, కొల్లూరి సంతోష్, ఇగురం రామస్వామి, పెరక రమేష్,మెండే శంకరయ్య, నర్సింగజు రమేష్,కొమ్మిడ్డి కుమార్ రెడ్డి,వడ్లకొండ మహేష్ గౌడ్, శేఖర్ మాస్టర్, జెట్టి శ్రీనివాస్, రామ్ రెడ్డి, పొన్నం మనికాంత్ ,కుమార్, బాలకృష్ణ, దాసరి వెంకటేష్, రాజు,పొలం వేణు వెంకటేష్, మనోహర్, ముత్యాల రాజు, దశరతం, తదితరులు పాల్గొన్నారు...

# గురుకులాల్లో అంతర్గత సమస్యలపై దృష్టి పెట్టండి...

### గురుకులాల విద్యార్థుల హక్కుల పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మొగురం రమేష్



**కరీంనగర్ బ్యూరో, జనవరి 19, (ప్రజాజ్యోతి) :** రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్లు,స్పెషల్ ఆఫీసర్లు గురుకులాల్లో ఉన్న అంతర్గత సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ గురుకులాల విద్యార్థుల హక్కుల పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మొగురం రమేష్ అన్నారు.ఇటీవల ప్రభుత్వం గురుకులాలకు స్పెషల్ ఆఫీసర్లను కేటాయించింది. అయితే స్పెషల్ ఆఫీసర్లు ఆయా గురుకులాల్లో ఉన్న సమస్యలపై దృష్టి పెట్టి వాటిని జిల్లా కలెక్ట ర్లు దృష్టికి తీసుకుపోవాలని ప్రభుత్వం సూచించింది. అయినప్పటికీ స్పెషల్ ఆఫీసర్లు ఇంకా గురుకులాల అంతర్గత సమస్యలపై కలెక్టర్లకు, ప్రభుత్వానికి చెప్పడంలో వెనుకంజలోనే ఉన్నారని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎంతో గొప్పగా పిల్లలకు మెను పెంచి గొప్ప మానవత్వాన్ని చాటుకున్నదని అన్నారు.అలాగే అంతర్గతంగా ఉన్న చిన్న, చిన్న సమస్యలను స్పీడ్ గా పరిష్కరించడంలో అధికారులు విఫలం అవుతున్నారని ఆయన పేర్కొన్నారు.ఇప్పటికైనా గురుకులాల్లో అంతర్గతంగా ఉన్న సమస్యలను వెంటనే జిల్లా కలెక్టర్లు, ఎమ్మెల్యేలు పరిష్కరించాలని ఆయన కోరారు.ప్రభుత్వం వేల కోట్లు కేటాయించి గురుకులాల్లో ఎస్సీ ఎస్టీ బీసీ, మైనారిటీ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఎంతగానో కృషి చేస్తున్నప్పటికీ అంతర్గతంగా ఉన్న చిన్న, చిన్న సమస్యల మూలంగా విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు.ప్రభుత్వం మంచి ఫలితాల కోసం ఎస్సీ ఎస్టీ బీసీ, మైనారిటీ గురుకుల తో పాటు , ప్రభుత్వం పాఠశాలలపై ప్రత్యేక దృష్టిని పెట్టాలని మొగురం రమేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

# గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుకు కృషి

### మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించండి
### రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం అమలు కృషి
### ఆదిలాబాద్ పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి




**కరీంనగర్ బ్యూరో, జనవరి 19, (ప్రజాజ్యోతి) :** రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనని ఎమ్మెల్సీగా గెలిపిస్తే ఆదిలాబాద్ జిల్లాలో గిరిజన యూనివర్సిటీకి కృషి చేస్తానని కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి అన్నారు..ఆదివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో పట్టభద్రుల ఆత్మీయ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగుల సమస్యలపై మండలిలో తనవంతుగా పోరాటం చేస్తానన్నారు.శాసనమండలిలో నిరుద్యోగులు, ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడానికి, పట్టభద్రుల సమస్యలు తెలిసిన వారికి మొదటి ప్రాధాన్యత కల్పించాలన్నారు. విద్యావంతులు,మేధావులకు వేదికగా శాసనమండలిని మార్చాలనే లక్ష్యం తో ముందుకు సాగుతున్నానని గతంలో గెలిచినవారు పట్టించుకోలేదని, నిరుద్యోగులకు న్యాయం జరగడం లేదన్నారు. తెలంగాణలోని నిరుద్యోగు లు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, నైపుణ్యాభివృద్ధిలో రాణించేలా కృషి చేస్తా అన్నారు.రాష్ట్రంలో ఉద్యోగులకు పెండింగ్ లో ఉన్న డీఏల ను విడుదల చేసే విధంగా ప్రభుత్వంతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని అన్నారు.తనను సంపూర్ణ మద్దతు ఇచ్చి భారీ మెజారిటీ తో ఎమ్మెల్సీ గా గెలిపిస్తే ఎమ్మెల్సీ పదవికి ఇవన్నీ తీస్తానని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న నిరుద్యోగ సమస్యను నిర్మూలించి పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.రాష్ట్రంలో డిగ్రీ, పీజీ ప్రైవేటు కళాశాలల ఫీజు రీయింబర్స్ మెంటు, విద్యార్థుల స్కాలర్ షిప్ బకాయిలు విడుదల కాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని అన్నారు.రాష్ట్రంలో ఎన్నో ఏండ్లుగా పెండింగ్ లో ఉన్న ఐదు డీఏలను చెల్లించేలా ప్రభుత్వంతో మాట్లాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తానని అన్నారు.317 %+.ా% తో రాష్ట్రంలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు తన దృష్టికి వచ్చినట్టు వెల్లడించారు.ఆ సమస్య ను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.అదేవిధంగా రాష్ట్రంలో సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలుకు కృషి చేస్తానన్నారు.నగదు రహిత హెల్త్ స్కీంను అమలు చేసి ఉద్యోగులు పడే ఇబ్బందులు పునరావృతం కాకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు.పోటీ పరీక్షలకు సమాయత్తమవుతున్న నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు అల్ఫోర్స్ పక్షాన ఉచిత యాప్ రూపొందించామని. దీని ద్వారా 3వేల గంటల నిడివి గల నాణ్యమైన బోధన ఉద్యోగార్థులకు అందిస్తామన్నారు.దీనిని నిరుద్యో గులు ఉపయోగించుకుని రాబోవు ఉద్యోగ పరీక్షలలో విజయం సాధించాలన్నారు.రాష్ట్రంలో గత ఆరు నెలల కాలంగా ఉద్యోగ నియామకాలు వేగంగా జరుగుతున్నయని ఎలాంటి హడావిడి లేకుండా ఉద్యోగాలు చకచకా భర్తీ అవుతున్నాయని,దీని కోసం నిరుద్యోగులను సన్నద్ధం చేయాడానికి తమ సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక యాప్ ద్వారా ఉచితంగా కోచింగ్ అందిస్తున్నామని, నిరుద్యోగులు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.రాబోవు పట్టభద్రుల ఎన్ని కల బరిలో ఉన్న తనకు అన్ని వర్గాల నుండి మంచి స్పందన లభిస్తుందని తెలిపారు.దీని కోసం కరీంనగర్,ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాలో వేలాదిమంది పట్టభద్రులను కలిశానన్నారు.మరోవైపు ప్రయివేట్ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు స్కాలర్షిప్,ఫీజురీయింబర్స్ మెంటు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.తాను గెలిచాక పై సమస్యలన్నింటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని చెప్పారు.

# మాల మహానాడు నాయకులపై కేసు నమోదు చేయండి

### ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గుండ థామస్



**సుల్తానాబాద్ జనవరి 19 (ప్రజా జ్యోతి)** ఎమ్మార్పీఎస్ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాల మహానాడు నాయకులపై చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గుండ థామస్ స్థానిక నాయకులతో కలిసి సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు ఈ సందర్భంగా గుండ థామస్ మాట్లాడుతూ . ఈనెల 17న గోదావరి ఖనిలో మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తి రాష్ట్ర అధ్యక్షుడు జూపాక సుధీర్, చేసిన వాఖ్యలు యావత్తు మాదిగ జాతిని అవమానించడం జరిగిందని వారిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని అలాగే వారు చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపడతామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో క్యాదాసి చంద్రమౌళి ఎనగందుల నాంపల్లి కనకం శంకర్ అట్లూరి గంగారం తో పాటు తదితరులు పాల్గొన్నారు

# కోలాహలాంగా ప్రారంభమైన పోలీసు క్రీడా పోటీలు





## క్రీడలు ఐక్యతను చాటి చెబుతాయి :పోలీస్ కమిషనర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

క్రీడలు ఐక్యతను చాటి చెబుతాయని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. పోలీస్ వార్షిక స్పోర్ట్స్ మీట్ -2025 ఖమ్మంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ మైదానంలో పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలుత పోలీసు క్రీడాకారుల నుంచి ఆయన గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం శాంతి కపోతాలు ఎగురవేసి క్రీడా పతాకాన్ని ఆవిష్కరించారు. కమిషనరేట్ పరిధిలోని ఖమ్మం టౌన్ ,ఖమ్మం రూరల్ ,వైరా ,కల్లూరు సబ్ డివిజన్ల సివిల్ పోలీసులు, ట్రాఫిక్, ఆర్మ్ డ్ రిజర్వ్ ఫోర్స్, స్పెషల్ వింగ్స్ స్టాఫ్ మొత్తం 300 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. పురుషులకు, మహిళలకు వేర్వేరుగా పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ మూడు రోజుల పాటు జరగనున్నాయి. పురుషులకు 100, 200, 400, 800, 1500



మీటర్ల పరుగు పందెంతో పాటు కబడ్డీ, షాట్పుట్, డిస్కస్త్రో, జావెలిన్, హైజంప్, లాంగ్జంప్, వాలీబాల్, టగ్ ఆఫ్ వార్, 4%400 రిలే, 4%100 రిలే విభాగాల్లో పోటీలు నిర్వహించారు. తొలిరోజు వాలీబాల్ పురుషుల విభాగంలో ఖమ్మం టౌన్ వర్సెస్ కల్లూరు టీమ్ ప్రారంభ మ్యాచ్ ను పోలీస్ కమిషనర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ శారీరకవ్యాయమం, క్రీడలు ప్రతి ఒక్కరికీ అవసరమని, పోలీస్ శాఖలో మానసికంగా శారీరక సామర్థ్యాన్ని కలిగి వుంటేనే సమాజ సేవలో రాణిస్తారని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో నిత్యం బిజీగా ఉండే పోలీసు సిబ్బందికి ఇలాంటి క్రీడా పోటీలు నూతన ఉత్సాహాన్నిస్తాయన్నారు. క్రీడల్లో గెలుపు,ఓటములు సహజమని ప్రతి ఒక్కరూ క్రీడా స్పూర్తితో ముందుకు వెళ్లాలన్నారు. పోలీస్ శాఖ కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని జోనల్, రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి పోలీస్ క్రీడలలో విజయం సాధించాలని అకాంక్షించారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ నరేష్ కుమార్, అడిషనల్ డీసీపీ లా%%ఆర్డర్ ప్రసాద్ రావు, ఏఆర్ అడిషనల్ డీసీపీ విజయ బాబు, ట్రైనీ ఐపిఎస్ రుత్విక్ సాయి, ఏసీపీలు సాంబరాజు, నర్సయ్య, సుశీల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అంటేనే రైతుల ప్రభుత్వం మట్టా.



## ఎత్తిపోతల పథకంతో 3700 ఎకరాలకు పంట నీరు.

సత్తుపల్లి జనవరి19 ప్రజా జ్యోతి.

వేంసూర్ మండల పరిధి లోని ఎర్రసాని బంజర్ లో గల గుడూరు ఎత్తిపోతల పథకాన్ని రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ట్రయల్ రన్ ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఎత్తిపోతల పథకం ద్వారా సుమారు 3700 ఎకరాలకు, రైతులకు సాగునీరు అందుతుందని, ఆ ప్రాంతమంతా పచ్చగా, సస్యశ్యామలంగా తయారవుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతుల ప్రభుత్వం అని,రైతు అభివృద్ధే కాంగ్రెస్ ధ్యేయమని అన్నారు. రైతు అభివృద్ధి పదంలో ఉంటేనే దేశం,రాష్ట్రం అంతా బాగుంటుందని,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఏ లోటు రానివ్వకుండా రుణమాఫీ,రైతు బోనస్, వంటి కార్యక్రమాలు ముందుగా అమలు చేసిందన్నారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పుచ్చకాయలు సోమిరెడ్డి,మండల కాంగ్రెస్ నాయకులు,రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చలో టేకులపల్లి




## డ్రైవర్ల జిల్లా మహాసభకు తరలి రండి- టియుసిఐ

టేకులపల్లి,జనవరి 19,ప్రజాజ్యోతి :

చలో టేకులపల్లి డ్రైవర్ల జిల్లా మహాసభను జయప్రదం చేయాలని కేఓసిలో బాడీ లారీ యార్డులో ఆటో మోటార్ వద్ద యూనియన్, టియుసిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాయం వెంకన్న, టేకులపల్లి ఏరియా కార్యదర్శి జరపుల సుందర్ ఆధ్వర్యంలో జనరల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆటో మోటార్,జీబు,క్యాబ్, టాటా మ్యాజిక్ డ్రైవర్ల కనీస వేతనాలు చట్ట బద్ధహక్కుల కోసం ఈ జిల్లా ప్రధమ మహాసభ టేకులపల్లి సేవాలాల్ గుడివాడలో నిర్వహించే కార్యక్రమానికి డ్రైవర్లు అధిక సంఖ్యలో పాల్గొని ఈ మహాసభను జయప్రదం చేయాలి వారు కోరారు. భవిష్యత్తు పోరాట కర్తవ్యాలని రూపొందించుకుంటకు ఈనెల 20న టేకులపల్లిలో జరుగు మహాసభకు కదలి రావాలని డ్రైవర్లకు వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాగభూషణం, ఆన్.అనిల్ ,శ్రీను, రాములు, నరేష్ ,వెంకటేష్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు .

# భవిష్యత్తు అంతా కాంగ్రెస్ పార్టీదే

## -కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు



టేకులపల్లి, జనవరి 19,ప్రజాజ్యోతి :

భవిష్యత్తు అంతా కాంగ్రెస్ పార్టీదేనని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. ఆదివారం ఉమ్మడి సులా నగర్ పంచాయతీలో 70 కుటుంబాలు బిఆర్ఎస్ ను వీడి ఎమ్మెల్యే కోరం కనకయ్య సమక్షంలో కాంగ్రెస్ లో చేరగా వారికి పార్టీ కండువా అసాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాటాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులకు అపారమైన రాజకీయ అనుభవం ఉందని, రాష్ట్రాన్ని అభివృద్ధిలోకి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. తెలంగాణలోని రైతులు, బడుగు, బలహీన వర్గాల వారందరికీ ఉపయోగపడే అభివృద్ధి, సంక్షేమ పథకాలను తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే ప్రజా పాలన అని కాంగ్రెస్ ప్రభుత్వం అంటే అభివృద్ధి, మన దేశ సాధనకైనా కాంగ్రెస్ పార్టీ పోరాడి దేశాన్ని కైవసం చేసుకున్నారు. సోనియా గాంధీ వల్లనే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యిందని అన్నారు. కానీ కొంత మంది తమ వల్లనే రాష్ట్రం వచ్చిందని గొప్పలు చెప్పుకోవడం ఏమిటని వారు ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన పథకాలు పేదలకు, రైతులకు ఉపయోగపడ పడుతున్నాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ రూ. లక్షల కోట్ల అప్పులు చేయడం జరిగిందని వారు ఆరోపించారు. ఆ అప్పుల వల్ల రాష్ట్రంలో పాలన ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ ఎలాంటి పథకాన్ని మాత్రం నిలిపివేయకుండా పాలన కొనసాగుతుందని తెలిపారు. కాంగ్రెస్ అంటే గిట్టని బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరుపై బురదజల్లే పనిగా పెట్టుకున్నారన్నారు. ఎవరెన్ని చేసినా కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధిలో ముందు అడుగుగా ఏకధాటిగా క్యాబినెట్ పనిచేస్తుందని తెలిపారు. త్వరలోనే ఇందిరమ్మ ఇళ్ళను అర్హులైన పేదలకు అందిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కోరం సురేందర్, మండల అధ్యక్షులు భూక్య దేవా నాయక్, నాయకులు ఈది గణేష్, రెడ్యానాయక్, పోశాలు, లక్కినేని శ్యామ్, శివ, శివలాల్, ఉదయ్, ఉండేటి ప్రసాద్, బద్రు, నర్సయ్య, రవి, సర్దార్, లకావత్ శివలాల్, కోరం హనుమంతు, మధు, వీరభద్రం, చేరిన సొసైటీ డైరెక్టర్ కుమ్మరి లావణ్య, బానోత్ వెంకటేష్, బానోత్ సుక్కో, దాస్యం శ్రీలత, మాజీ వార్డ్ మెంబర్ భాను తీరు, అజ్మీర జాను, లకావత్ లింబ్యా కిమ్యా, వీరభద్రం, లక్ష్మ, సకరు, మంగీలాల్, రామ్ కుమార్, దేవేందర్, ధరం సోత్ చత్రు తదితరులు పాల్గొన్నారు.

# మహిళ ఎదుగుదల ఓర్వలేవ

## తాత మధు పై మండిపడిన దొబ్బల సౌజన్య

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి



మహిళల ఎదుగుదలను తాత మధుసూదన్ ఓర్చుకోలేకపోతున్నారని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య విమర్శించారు. ఆదివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. మల్లు నందిని విక్రమార్క పై తాత మధుసూదన్ విమర్శలు చేయడం మహిళల ఎదుగుదల పట్ల ఆయనకున్న వక్రబుద్ధి బయటపడిందని స్పష్టం చేశారు. అమ్మ ఫౌండేషన్ ద్వారా నిత్యం ప్రజల్లో ఉంటూ ఎన్నో సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని అలా అంటే ఆమెపై విమర్శలు చేయడం సిగ్గు చేటని ఎద్దేవా చేశారు. కళ్యాణ లక్ష్మి చెక్కులు, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు సామాన్య కార్యకర్తలకు కూడా పంచుతున్నారని మల్లు నందిని విక్రమార్క పంపిణీ చేయడంలో తప్పేముందని ప్రశ్నించారు.ప్రజా సమస్యలపై నోరు విప్పని తాత మహిళను నిందించడానికి నోరు విప్పడం సిగ్గు చేటన్నారు. డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఖ్యాతిని దెబ్బ తీయాలనే దురుద్దేశంతో బిఆర్ఏస్ నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. మీ ప్రభుత్వ హయాంలో కేటీఆర్ కుమారుడు హిమాన్షుకి ఏసిపి ర్యాంక్ స్థాయి అధికారిని నియమించి భద్రత కల్పించింది. అప్పుడు మీకు కళ్ళు కనపడలేదా ఘాటుగా విమర్శించింది.. పది ఏండ్లు అధికారంలో ఉండి రాష్ట్ర అభివృద్ధిని కుంటు పడేసి నేడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధి బాటలో పరుగులుపెడుతుంటే అది చూసి ఓర్వలేక లేని పోని ఆరోపణలు చేయడమే పనిగా పెట్టుకొని విమర్శిస్తున్నారని దుయ్యాబట్టారు.భట్టి విక్రమార్క నాలుగు సార్లు ఏకధాటిగా ఎమ్మెల్యేగా గెలుపొందారని స్థానిక ప్రజలకు భట్టి విక్రమార్క అంటే ఏంటో అక్కడ ఉన్న స్థానిక బి ఆర్ ఎస్ నేతలు అంటే ఏంటో తెలుసని తాత మధు పనిగట్టుకొని వెళ్లి చెప్పాల్సిన పని లేదని అన్నారు. ప్రజలు మీ పై విరక్తి చెందే ఇంట్లో కూర్చోబెట్టారని ఇకనైనా మాట్లాడే ముందు మనం ఎక్కడ ఉన్నాం అని ఆత్మ పరిశీలన చేసుకొని మాట్లాడాలని హితవు పలికారు. నందిని విక్రమార్క ఏ కార్యక్రమం చేసిన తన స్వచ్చంధ సేవ సంస్థ ద్వారా మాత్రమే చేస్తారనేది గుర్తు పెట్టుకోవాలని అన్నారు.ఖమ్మం జిల్లా మహిళా సెక్రటరీ ఏలూరి రజిని, బలుసు లక్ష్మి ,బిక్కసాని స్వరూప, గుంటి భవానీ,చంద్రకళ, గొడుగు రమాదేవి, భార్గవి అనూష, చంద్రిక తదితరులు పాల్గొన్నారు.

# మధిర ఆర్టీసీ బస్టాండ్ ఆధునీకరణకు 10 కోట్ల రూపాయలు మంజూరు




## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలతో నిధులు మంజూరు

మధిర ఆర్ సి ప్రజా జ్యోతి

మధిర బస్టాండ్ ఆధునీకరణ కోసం తెలంగాణ ఆర్టీసీ బోర్డు 10 కోట్ల రూపాయలు నిధులు మంజూరుకి ఆమోదం తెలిపింది. శనివారం హైదరాబాదులో జరిగిన ఆర్టీసీ బోర్డు సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. మధిర సుందరీకరణ కార్యక్రమంలో భాగంగా మధిర బస్టాండ్ ఆధునీకరణకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు మధిర బస్టాండ్ ఆధునీకరణకు10 కోట్ల రూపాయల నిధులను ఆర్టీసీ బోర్డు మంజూరు చేశారు. నియోజకవర్గ ముఖ్య కేంద్రమైన మధిర పట్టణంలో 1984 ఏప్రిల్ 25న మధిర బస్టాండ్ నిర్మాణానికి ఆనాటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు శంకుస్థాపన చేశారు. నిర్మాణం పూర్తి చేసుకున్న బస్టాండ్ 1990 అక్టోబర్ 26న ఆనాటి రవాణా శాఖ మంత్రి మొక్కపాటి వెంకటేశ్వరావు ప్రారంభోత్సవం చేశారు. తెలంగాణ ఏపీ సరిహద్దులో ఉన్న మధిర నియోజకవర్గం వ్యవసాయ, వ్యాపార, వాణిజ్యపరంగా అభివృద్ధి చెందుతుంది. ఇరు రాష్ట్రాల ప్రజలు మధిర నియోజకవర్గం నుండి రాకపోకలు కొనసాగిస్తున్నారు. కేవలం ఆరు ప్లాట్ ఫామ్ లతో నాలుగు దశాబ్దాల క్రితం నిర్మించిన మధిర బస్టాండ్ ను డిప్యూటీ సీఎం ఆధునీకరణ చేయాలని ఆలోచనతో 10 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయించారు. ఈ పది కోట్లతో ప్రస్తుతం ఉన్న బస్టాండ్ ను తొలగించి దాని స్థానంలో రెండున్నర ఎకరాల్లో మధిర బస్టాండ్ గ్రౌండ్ ఫ్లోర్ తో పాటు మొదటి అంతస్తు నిర్మాణం చేయనున్నారు. అంతేకాకుండా బస్టాండ్ ఆవరణలో సిమెంట్ రోడ్లు, ప్రహరీ గోడ, ఆర్ఓ ప్లాంట్ నిర్మాణం చేయనున్నారు. ఈ విషయంపై ఆంధ్రప్రభ ఆర్టీసీ ఖమ్మం ఇంజనీరింగ్ విభాగం ఈఈని వివరణ కోరగా మధిర ఆర్టీసీ ప్రాంగణం నిర్మాణానికి 10 కోట్ల రూపాయలు నిధులు కేటాయిస్తూ బోర్డు సమావేశం తెలిపిందని తెలిపారు. మధిర బస్టాండ్కు నిధులు మంజూరు చేసినందుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కు మధిర ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

# మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

శ్రీనగర్ కాలనీలోని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఆదివారం జరిగింది. పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం మండలానికి చెందిన 84మంది లబ్ధిదారులకు రూ. 30లక్షల 78వేలు విలువ చేసే చెక్కులను అందించారు. క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ, మండల అధ్యక్షుడు బెల్లం శ్రీనివాస్, మాజీ ఎంపీపీలు కొప్పుల అశోక్, మంగీలాల్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, డైరెక్టర్ నగేష్ గౌడ్, రామసహాయం అరవింద్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, రాం రెడ్డి, విక్రమ్ రెడ్డి, ఇస్లావత్ రవి, ఉప్పునూతల నాగేశ్వరరావు, చీమ్లా, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సభల ద్వారా లబ్ధిదారులు ఎంపిక



## విలేకరుల సమావేశంలో తహసిల్దార్ వెల్లడి

మధిర ఆర్సి ప్రజా జ్యోతి

రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26వ తేదీ నుండి నాలుగు ప్రతిష్టాత్మకమైన పథకాలను ప్రవేశపెడుతుందని తహసిల్దార్ రాంబాబు తెలిపారు ఆ దివారం తహసిల్దార్ కార్యాలయంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు కమిషనర్ సంపత్ కుమార్ తో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. లబ్ధిదారుల ఎంపిక కోసం ఈ నెల 21 నుండి 23 వరకు మున్సిపాలిటీలో వార్డుల వారీగా, మండలంలో గ్రామాల వారీగా గ్రామ సభలో నిర్వహించి లబ్ధిదారులను ఎంపీక చేయడం జరుగుతుందన్నారు.రేషన్ కార్డులు పంపిణీ రేషన్ కార్డులు పంపిణీ అనే కార్యక్రమం నిరంతరం ప్రక్రియ అన్నారు. కుల గణనలో రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారిని సర్వే చేసి మండలంలో 1190 మందికి, మున్సిపాలిటీలో 756 మందికి రేషన్ కార్డులు అందించడం జరుగుతుంది అన్నారు.రైతు భరోసా ఈ పథకం ద్వారా పంట చేసిన రైతులకు రెండు విడతల్లో సంవత్సరానికి 12, వేలు అందించడం జరుగుతుంది అన్నారు. మండలంలో మొత్తం 40 వేల ఎనిమిది వందల నలభై ఎనిమిది ఎకరాల పంట ఉన్నట్లు ఆయన తెలిపారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసఈ పథకం కింద గ్రామాల్లో ఉపాధి హామీ పథకం కార్డు ఉండీ, 2023 - 24 సంవత్సరంలో నెలలో కనీసం 20 రోజులు పని చేసిన కూలీలకు సంవత్సరంలో 6 వేల చొప్పున రెండు సార్లు రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ గృహాలు ఇందిరమ్మ గృహాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వద్దకు అధికారులు వెళ్లి సర్వే చేయడం జరిగింది అన్నారు.



# చిరంజీవి తర్వాత వెంకటేష్..

సీనియర్ హీరోలలో చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జున, వెంకటేష్ ఇండస్ట్రీకి నాలుగు మూల స్తంభాలుగా చెబుతారు. అయితే ఈ నలుగురిలో చిరు మాత్రమే ఓ అరుదైన రికార్డును అందుకోగా, తాజాగా ఆ జాబితాలోకి వెంకటేష్ ఎంట్రీ ఇచ్చాడు. బాలకృష్ణ, నాగార్జున ఇంకా ఆ రికార్డును అందుకోకపోవడం గమనార్హం. వాస్తవానికి తన యాక్టింగ్ తో క్లాస్ తో కన్నీళ్లు, మాస్ తో విజిల్స్ వేయించే వెంకీ మామ ఈ రికార్డు అందుకోవడంలో ఎలాంటి అనుమానం లేదు. ఇంతకీ ఆ రికార్డు ఏంటంటే.. టాలీవుడ్ నుండి సీనియర్ హీరోలలో రూ. 200 కోట్ల బాక్సాఫీస్ క్లబ్ లోకి అడుగుపెట్టింది కేవలం చిరంజీవి మాత్రమే. ఆయన సైరా నరసింహారెడ్డి మూవీ ప్రపంచ వ్యాప్తంగా 244 కోట్లు, వాల్తేర్ వీరయ్య 232 కోట్లతో రెండు సార్లు ఈ అరుదైన రికార్డును అందుకున్నాయి. ఆ తర్వాత ఇంకా ఏ సీనియర్ హీరో ఈ ఫీట్ ని అందుకోలేకపోయారు. మాస్ పల్స్ బాగా తెలిసిన బాలకృష్ణ కూడా ఈ రికార్డును సాధించలేకపోయాడు. ఆయన వీర సింహారెడ్డి రూ. 132 కోట్లు, అఖండ రూ. 132 కోట్లతో హయ్యెస్ట్ గ్రాసర్స్ గా నిలిచాయి. నాగార్జున ఈ రికార్డులకు చాలా దూరంలో ఉన్నాడు. కానీ ఈ సంక్రాంతి విన్నర్ వెంకీ మామ 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో సరికొత్త రికార్డు నెలకొల్పాడు. సినిమా టైమింగ్‌లు బాలయ్య రికార్డులను చెరిపేస్తూ.. వెంకటేష్ రూ. 200 కోట్ల క్లబ్ లోకి అడుగు పెట్టనున్నాడు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా ఐదు రోజుల్లోనే రూ. 161 కోట్లు కొల్లగొట్టింది. మరో వారం రోజుల్లో ఈ సినిమా రూ. 200 కోట్లు క్రాస్ చేయడం కేక్ వాక్ అంటున్నారు ట్రేడ్ పండితులు. దీంతో చిరు తర్వాత రూ. 200 కోట్ల క్లబ్ లోకి ఎంటర్ కానున్న రెండో సీనియర్ హీరోగా వెంకటేష్ రికార్డ్ సాదించనున్నాడు.



# స్కూల్ టీచర్‌పై నాకు క్రష్ ఉండేది

**- మీనాక్షి చౌదరి**

నటి మీనాక్షి చౌదరి ఈ మధ్య వరుసగా హిట్లు అందుకుంటుంది. గతేడాది విజయ్ గోట్, లక్కీ భాస్కర్‌తో హిట్లు అందుకున్న ఈ భామ తాజాగా సంక్రాంతికి వస్తున్నాం అనే సినిమాతో సూపర్ హిట్ అందుకుంది. విక్టరీ వెంకటేష్ కథానాయకుడిగా వచ్చిన ఈ సినిమాను అనిల్ రావిపూడి దర్శకత్వం వహించారు. దిల్ రాజు ఈ సినిమాను నిర్మించాడు. జనవరి 14న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతుంది. ఈ సందర్భంగా మూవీ సక్సెస్‌కి సంబంధించి ఇంటర్వ్యూ నిర్వహించింది చిత్రయూనిట్. అయితే ఈ ఇంటర్వ్యూలో మీనాక్షి చౌదరి మాట్లాడుతూ.. తనకు స్కూల్ టైంలో ఒక టీచర్ మీదా క్రష్ ఉండేదని చెప్పుకోచ్చింది. మనందరికీ స్కూల్ లేదా కాలేజీ టైంలో క్రష్ ఉంటుందని.. ఇది అబ్బాయిలకే కాదు అమ్మాయిలకు కూడా ఇలా ఉంటుంది. నాకు కూడా నా స్కూల్ టైంలో ఒక టీచర్ మీదా క్రష్ ఉండేదని అతడంటే చాలా ఇష్టమని మీనాక్షి తెలిపింది. కాగా ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.

## ధోని, కోహ్లీ చేయలేదు..

# 17 ఏళ్ల తర్వాత రోహిత్ సై

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ మళ్లీ బ్యాట్ పట్టుకున్నాడు. కాళ్లకు ప్యాడ్స్ కట్టుకున్నాడు. హెల్మెట్ నెత్తిన పెట్టుకొని అందులోని నుంచి బౌలర్లను ఉరిమి చూస్తున్నాడు. చేతికి గ్లౌజ్ వేసుకొని బ్యాట్‌ను ఝుళిపిస్తున్నాడు. డిఫెన్స్‌ను మెరుగుపర్చుకుంటూనే.. తనదైన స్ట్రోక్‌ప్లేతో ఆకట్టుకుంటు న్నాడు. బౌలింగ్‌కు దిగిన ప్రతి బౌలర్‌ను బాదిపారేస్తున్నాడు. ముంబై జట్టు ప్రాక్టీస్ సెషన్స్‌లో ఇదే హైలైట్‌గా మారింది. ఆ టీమ్ తరఫున బరిలోకి దిగేందుకు రెడీ అవుతున్నాడు హిట్‌మ్యాన్. 17 ఏళ్లలో దిగ్గజ సారథి మహేంద్ర సింగ్ ధోని, కింగ్ విరాట్ కోహ్లీ చేయని పని రోహిత్ చేస్తున్నాడు. అదేంటో ఇప్పుడు చూద్దాం..

**అడుగు దూరంలో..!**

రంజీ క్రికెట్ ఆడేందుకు సిద్ధమవుతున్నాడు రోహిత్ శర్మ. ముంబై జట్టు ట్రెయినింగ్ సెషన్‌లో జాయిన్ అయిన హిట్‌మ్యాన్ తీవ్రంగా చెమటోడ్చుతున్నాడు. అసలే ఫామ్ కోల్పోయి ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ సిరీస్‌ల్లో దారుణ ప్రదర్శనలతో తీవ్ర విమర్శలపాలయ్యాడు. దీనికి తోడు



రిటైర్మెంట్, కొత్త కెప్టెన్ అంటూ టీమిండియా గురించి, అలాగే రోహిత్ కెరీర్‌పై అనేక రూమర్స్ పుట్టుకొస్తున్నాయి. వీటన్నింటికీ ఒక్క పెర్ఫార్మెన్స్‌తో సాలిడ్ ఆన్సర్ ఇవ్వాలని అతడు డిసైడ్ అయ్యాడు. రంజీల్లో అదరగొట్టి తన బ్యాట్ పవర్ తగ్గలేదని ప్రూవ్ చేసే పనిలో పడ్డాడు. ఇదే క్రమంలో అరుదైన ఘనతకు అడుగు దూరంలో నిలిచాడు. 17 ఏళ్ల తర్వాత రంజీ మ్యాచ్ ఆడనున్న టీమిండియా కెప్టెన్‌గా రోహిత్ నిలవనున్నాడు.

**బీసీసీఐ నిబంధన!**

జమ్మూ కశ్మీర్‌తో మ్యాచ్‌కు రెడీ అవుతున్నాడు రోహిత్. ఈ మ్యాచ్‌తో దశాబ్దంన్నర తర్వాత రంజీ క్రికెట్ ఆడిన భారత సారథిగా అతడు నిలవనున్నాడు. లెజెండ్ ధోని, మాజీ కెప్టెన్ కోహ్లీ గత 17 ఏళ్లలో రంజీల్లో ఆడలేదు. మూడు ఫార్మాట్లలో ఆడుతూ బిజీగా ఉండటం, ఐపీఎల్‌లోనూ ఆడాల్సి రావడం, మధ్యలో రెస్ట్ తీసుకోవడం.. తదితర కారణాల వల్ల వాళ్లిద్దరూ దేశవాళీలకు దూరమయ్యారు. అయితే బ్యాటర్ల ఫెయిల్యూర్, టీమ్ వైఫల్యాలను దృష్టిలో పెట్టుకొని అందుబాటులో ఉన్న ప్రతి ప్లేయర్ డొమెస్టిక్ క్రికెట్ ఆడాల్సిందేనంటూ ఇటీవల కఠినమైన నిబంధన తీసుకొచ్చింది బీసీసీఐ. దీంతో హిట్‌మ్యాన్ రంజీ బరిలో దిగేందుకు సన్నద్ధమవుతున్నాడు.

## చాంపియన్స్ ట్రోఫీలో రోహిత్ ఫామ్‌లోకి వస్తడు.. దంచికొడుతడు : సురేశ్ రైనా

ఇటీవల పేలవమైన ఫామ్‌తో ఇబ్బందులుపడుతున్న టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ త్వరలో జరిగే చాంపియన్స్ ట్రోఫీ లో భారీగా పరుగులు సాధించి మళ్లీ ఫామ్‌లోకి వస్తాడని మాజీ క్రికెటర్ సురేశ్ రైనా ఆశాభావం వ్యక్తం చేశాడు. 2019 ప్రపంచకప్ తరహాలోనే బ్యాట్‌తో విశ్వరూపం చూపిస్తాడని పేర్కొన్నాడు. రైనా ఓ స్పోర్ట్స్ చానెల్‌తో మాట్లాడుతూ.. దుబాయి పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని సూర్యకుమార్ తీసుకోవాల్సిందని అభిప్రాయపడ్డాడు. చాంపియన్స్ ట్రోఫీ కోసం 15 మంది సభ్యులతో భారత జట్టును శనివారం బీసీసీఐ ప్రకటించిన విషయం తెలిసిందే. ఇందులో సూర్య కుమార్ యాదవ్, ఫాస్ట్ బౌలర్‌కు మహ్మద్ సిరాజ్‌కు చోటు దక్కలేదు. ఈ క్రమంలో రైనా మాట్లాడుతూ సూర్య కుమార్ 360 డిగ్రీస్ ప్లేయర్ అని.. మ్యాచ్ ఏ దశలోనైనా ఓవర్‌కు తొమ్మిది పరుగులు చేయగలడని చెప్పాడు. బ్యాట్‌తో విభిన్నంగా ప్రత్యర్థి జట్టుపై ఆధిపత్యం ప్రదర్శించగలడని.. సూర్యకుమార్ ఉంటే ఎక్స్ ఫ్యాక్టర్‌గా ఉండేవాడని తెలిపాడు. ఇప్పుడు ఆ బాధ్యత అంతా ఫామ్‌లో



లేని టాప్-3 బ్యాట్స్‌మెన్‌పైనే ఉంటుందని చెప్పాడు. ఇక హైదరాబాదీ బౌలర్ మహ్మద్ సిరాజ్‌ను జట్టులోకి తీసుకోవాలని మాజీ క్రికెటర్ సూచించాడు. జస్ప్రీత్ బుమ్రా ఫిట్‌నెస్‌పై ఇంకా సందేహాస్పదంగా ఉందని.. షమీ తిరిగి వచ్చినా సిరాజ్‌ను ఎంపిక చేస్తే బాగుండేదని చెప్పారు. ఇప్పటికీ సిరాజ్ జట్టులో చోటు సంపాదించగలడని నమ్ముతున్నానని చెప్పాడు. బుమ్రా ఫిట్ కాకపోతే సిరాజ్ జట్టులోకి వచ్చేందుకు అవకాశం ఉందని భావిస్తున్నట్లు తెలిపాడు. హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్ ఇద్దరూ డెత్ ఓవర్లలో బౌలింగ్ చేయగలరని పేర్కొన్నాడు. బుమ్రా లేకపోతే సిరాజ్ బెస్ట్ చాయిస్‌గా తెలిపాడు. శుభ్‌మన్ గిల్‌ను వైస్ కెప్టెన్‌గా నియమించడంపై రైనా స్పందించాడు. ఈ నిర్ణయాన్ని విజనరీ స్టెప్‌గా అభివర్ణించాడు. భారత క్రికెట్‌లో సూపర్‌స్టార్ అని.. వన్డేల్లో అద్భుతంగా రాణించాడని ప్రశంసించాడు. యువ ఆటగాడిని ఎలా తీర్చిదిద్దాలో.. గిల్ జట్టుకు ఏం చేయగలడో రోహిత్‌కు తెలుసునని చెప్పాడు. రోహిత్ నేతృత్వంలోని జట్టుకు చాంపియన్స్‌గా నిలిచే సామర్థ్యం ఉందని రైనా తెలిపాడు. దుబాయిలోని పిచ్ కొంచెం నెమ్మదిగా ఉంటుందని.. కానీ, మా జట్టుకు ఏ పరిస్థితిలోనైనా గెలవగల సామర్థ్యం ఉందని స్పష్టం చేశాడు.

## స్పోర్ట్స్

## చాంపియన్స్ ట్రోఫీలో ఆడేది 2023 ప్రపంచకప్ జట్టే..!

**మారింది నలుగురు ప్లేయర్స్ మాత్రమే సుమీ..!**




ఏడాది ఫిబ్రవరిలో జరుగనున్న చాంపియన్స్ ట్రోఫీకి భారత జట్టును బీసీసీఐ ప్రకటించింది. చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్, కెప్టెన్ రోహిత్ శర్మ శనివారం ముంబయిలో 15 మంది సభ్యుల జట్టును ప్రకటించారు. అయితే, ఇందులో పెద్దగా మార్పులేమీ కనిపించలేదు. దాదాపు 2023లో జరిగిన వన్డే వరల్డ్ కప్‌లో పాల్గొన్న జట్టు సభ్యులే ఉన్నారు. కొత్తగా నలుగురి ఆటగాళ్లను తప్పించి.. వారి స్థానంలో మరో నలుగురికి స్థానం కల్పించింది. ఈ నలుగురిలో ఇద్దరు కొత్తగా ఐసీసీ వన్డే టోర్నీలో ఆడనున్నారు. ఛాంపియన్స్ ట్రోఫీ 2025కి ఎంపికైన జట్టులో వన్డే ప్రపంచ కప్ జట్టులో ఉన్న కెప్టెన్ రోహిత్ శర్మ, వైస్ కెప్టెన్ శుభ్‌మాన్ గిల్, విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్, కేఎల్ రాహుల్, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ షమీ, రవీంద్ర జడేజా ఉన్నారు. కొత్తగా వాషింగ్టన్ సుందర్, అర్ష్‌దీప్ సింగ్, యశస్వి జైస్వాల్, రిషబ్ పంత్ చేరారు. ఈ నలుగురికి ఇదే తొలి చాంపియన్స్ ట్రోఫీ కావడం విశేషం. అయితే, అర్ష్‌దీప్, పంత్ ఇంతకు ముందు ఐసీసీ టోర్నీల్లో ఆడిన అనుభవం ఉంది. కానీ, యశస్వి జైస్వాల్, వాషింగ్టన్ సుందర్‌కు ఇదే మొదటి ఐసీసీ టోర్నీ. 2023 వన్డే ప్రపంచ కప్ జట్టులో, ఇషాన్ కిషన్, సూర్యకుమార్ యాదవ్, శార్దూల్ ఠాకూర్, మహ్మద్ సిరాజ్ స్థానాల్లో ఈ నలుగురికి చోటు దక్కింది. హార్దిక్ గాయం కారణంగా దూరం కాగా.. శార్దూల్ ఠాకూర్‌కు అవకాశం వచ్చింది.

**వరుసగా మూడోసారి..**

కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజా వరుసగా మూడో చాంపియన్స్ ట్రోఫీ ఆడుతున్నారు. 2013లో టీమిండియా చాంపియన్స్ ట్రోఫీని నెగ్గింది. ఆ జట్టులోనే ఈ ముగ్గురు సైతం ఉన్నారు. టీమిండియా 2017లోనూ చాంపియన్స్ ట్రోఫీలో ఫైనల్‌కు చేరిన జట్టులోనూ ముగ్గురు ఉన్నారు. తాజాగా ఈ ఏడాది జరుగనున్న ఐసీసీ ఈవెంట్‌లోనూ ఆడనున్నారు. వీరితో పాటు ప్రస్తుత జట్టులో చాంపియన్స్ ట్రోఫీ ఆడిన అనుభవం ఉన్న ఏకైక ఆటగాడు హార్దిక్ పాండ్యా మాత్రమే. హార్దిక్ 2017 ఛాంపియన్స్ ట్రోఫీలో భారత జట్టులో ఉన్నాడు. మిగతా 11 మంది ఆటగాళ్లు తొలిసారిగా చాంపియన్స్ ట్రోఫీ ఆడబోతున్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967